# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

11.12.2025 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 162 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789




# ఉస్మానియా వర్సిటీకి మహార్దశ

వెయ్యికోట్లు విడుదలకు సీఎం అంగీకారం

వెంటనే విడుదలకు విద్యాశాఖ ఉత్తర్వులు

బీఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం పెద్ద ఉదాహరణ

- ఉద్యమంలో ఉస్మానియాదే కీలకం
- ధైర్యంతో కాదు.. గుండెనిండా ప్రేమతో ఇక్కడికి వచ్చా
- చదువు విలువ తెలిసినోడిని
- సీఎం రేవంత్ భావోద్వేగ ప్రసంగం

**హైదరాబాద్, డిసెంబర్ 10:** ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చానని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలకు ఉస్మానియానే కేంద్రమని అన్నారు. ఎన్నో ఉద్యమాలకు ఇది వేదికగా నిలిచిందన్నారు. ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి. నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది. సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు. ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఉద్యమాన్ని ఉస్మానియా నుంచే విద్యార్థులు ప్రారంభించారు.

మిగతా 2 లో

# నేడే తొలివిడత

## పంచాయితీ పోరుకు సర్వసిద్ధం

- 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు
- రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు
- ఓటేయనున్న 56,19,430 మంది ఓటర్లు
- ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్
- మధ్యాహ్నమే ఓట్ల లెక్కింపు.. ఫలితం
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడి



**హైదరాబాద్, డిసెంబర్ 10:** తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే జోరుగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు నేటి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీ ఎన్నికల్లో పోటీ పెరిగింది. తెలంగాణలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనున్నాయి. హైదరాబాద్‌లో ఎస్ఈసీ రాణి కుముదిని విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ తొలి దశలో 56,19,430 మంది ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు.

మిగతా 2 పేజీలో



# మత్తు ఇంజెక్షన్ల కలకలం

చాంద్రాయణగుట్టలో మత్తు ఇంజెక్షన్ల కేసు సంచలన ఘటన

అధిక డోస్‌తో ఇద్దరు ఆటోడ్రైవర్ల మృతి

డాక్టర్ జైపాల్‌రెడ్డి, మరో వైద్యుడు అరెస్ట్

రోగుల ఇంజెక్షన్లు బహిరంగ మార్కెట్‌లో..

03



# అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటి

- సమిష్టి కృషికి ఇదో పెద్ద నిదర్శనం
- స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు వేల కోట్లు
- గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్‌లో ఉన్న అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మీరు యువకులు, శక్తివంతులు.. సాధారణంగా మీరు మీ కలలను సాకారం చేసుకోవాలనుకుంటారని పేర్కొన్నారు. స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రూ.వేల కోట్లు కేటాయిస్తున్నామన్నారు.


02



# తొలివిడత పంచాయితీకి భారీ బందోబస్తు

- ప్రశాంతంగా ఓటింగ్‌లో పాల్గొనాలి
- రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి

02



# ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తుపై సుప్రీంకోర్టు అసంతృప్తి!

02



# కేంద్ర సమచార, కేంద్ర విజిలెన్స్ కమిషన్ నియామకం

ప్రభుత్వ ప్రతిపాదనలను విభేదించిన రాహుల్

04

అన్‌క్లెయిమ్డ్ ఆస్తు విషయంలో ఆర్‌బీఐ ఇటీవలే మార్గదర్శకాలను జారీ చేసింది. మరిచిపోయిన, క్లెయిమ్ చేయని నగదును దక్కించుకునేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు అందు కో ఓసం 'మీ డబ్బు.. మీ హక్కు' మూమెంట్‌లో పాల్గొనా లని ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 'లింక్డిన్' ఖాతాలో ఓ పోస్టు పెట్టారు.



02

# 'మీ డబ్బు.. మీ హక్కు'

అన్‌క్లెయిమ్డ్ మనీ సొంతం చేసుకోండి

ప్రధాని మోడీ మరోమారు పిలుపు

# ఇంటికి పిలిచి, బ్యాట్‌తో కొట్టి..

సంగారెడ్డి జిల్లాలో దారుణం

కూతురు ప్రేమపై విషం చిమ్మిన తల్లిదండ్రులు

యువకుడిని పిలిపించి దారుణంగా హత్య



02



# కోటి కోట్లు సాధ్యమా?

- మహిళలను ఎలా కోటీశ్వరులను చేస్తారు?
- ఇప్పటికీ రైతులకు రుణమాఫీ కాలేదు
- రెండేళ్లలో 7వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు
- పెంచిస్తామని చెప్పిన పింఛన్లను దిక్కేలేదు
- కాంగ్రెస్ పాలనలో ప్రజలు మోసపోయారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

03

కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలంటే ఎన్ని కోట్లు కావాలి.. కోటీ కోట్లు సాధ్యమవుతుందా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రాజన్న సిరిసిల్లలో బుధవారం గతంలో ఇచ్చిన మాట ప్రకారం జిల్లావ్యాప్తంగా 5వేల మంది ఆటో కార్మికులకు రూ.5 లక్షల ప్రమాద బీమా బాండ్లను అందజేశారు.

# ఆర్టీసీకి 65 ఎలక్ట్రిక్ బస్సులు

- కాలుష్య నివారణ లక్ష్యంగా కృషి
- మంత్రి పొన్నం ప్రభాకర్

03



# గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ దోపిడీ ప్లాన్

03

- రైజింగ్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్
- మాజీ మంత్రి హరీష్ రావు
- భూములు అమ్ముకునేందుకు అంటూ వ్యాఖ్యలు





# ఫ్రస్టేషన్‌లో మాధవరం

- ఆరోపణలకు సమాధానమిస్తా..
- మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

03

మాధవరం కృష్ణారావు వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం ఆయన ఫ్రస్టేషన్‌ను బయట పెడుతోందని కవిత అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం పట్టించుకోవటం లేదని.. పాలక పక్షం అసలే పట్టించుకుంట లేదని.. అందుకే జాగృతి జనం గళమై పనిచేస్తోందన్నారు.



# ఇంటికి పిలిచి, బ్యాట్‌తో కొట్టి..

## సంగారెడ్డి జిల్లా బీరంగూడలో దారుణం

## కూతురు ప్రేమపై విషం చిమ్మిన తల్లిదండ్రులు

## యువకుడిని పిలిపించి దారుణంగా హత్య

**సంగారెడ్డి, డిసెంబర్ 10:** సంగారెడ్డి జిల్లా బీరంగూడలో దారుణం జరిగింది. కూతురును ప్రేమించాడని తెలిసి.. పెళ్లి గురించి మాట్లాడదామని అతడిని ఇంటికి పిలిపించి అమ్మాయి తల్లిదండ్రులు అతనిడిని దారుణంగా హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఇంజనీరింగ్ స్టూడెంట్ జ్యోతి శ్రావణ్ సాయిని హత్య చేసిన ఘటన అమీన్‌పూర్ పరిధిలోని లక్ష్మీనగర్‌లో వెలుగులోకి వచ్చింది. జ్యోతి శ్రావణ్ సాయి(20), బీరంగూడ ఇసుకబావికి చెందిన శ్రీజ (19) గత కొన్నేళ్లుగా ప్రేమలో ఉండడంతో అమ్మాయి తల్లిదండ్రులు తమ కూతురిని ప్రేమించొద్దని పలుమార్లు సాయిని హెచ్చరించారు. అయినప్పటికీ శ్రావణ్ సాయి, శ్రీజ తమ ప్రేమను కొనసాగించారు. ఈ విషయం శ్రీజ తల్లిదండ్రులకు తెలిసింది. సాయిపై పగ పెంచుకున్న శ్రీజ కుటుంబం ఇద్దరికీ మ్యారేజీ చేస్తామని, మాట్లాడుకుందామని అతనిని ఇంటికి పిలిపించారు. ఇంటికి పిలిచి ఒక్కసారిగా సాయిపై దాడి చేశారు. విచక్షణా రహితంగా అతనిని కొట్టడంతో శ్రావణ్ సాయికి తీవ్ర గాయాలయ్యాయి. అక్కడి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఇంట్లోకి లాక్కెళ్లి మరీ దాడి చేశారు. దెబ్బలకు తాళలేక విలవిలలాడిపోయిన శ్రావణ్ సాయి ప్రాణాలు కోల్పోయాడు. జ్యోతి శ్రావణ్ సాయి మైసమ్మ గూడలోబి సెయింట్ పీటర్ కాలేజీలో బీటెక్ సీఎస్ఈ సెకండియర్ చదువుతున్నాడు. కుత్బుల్లాపూర్‌లో రూం తీసుకుని జ్యోతి శ్రావణ్ సాయి ఉంటున్నాడు. అతని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్ చెరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అమీన్ పూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వీరిద్దరూ పదో తరగతి వరకూ కలిసి చదువుకోవడంతో సాన్నిహిత్యం ఏర్పడి.. ప్రేమకు దారితీసినట్టు తెలుస్తోంది. ఈ విషయం తెలిసి ఇరువురినీ పలుమార్లు హెచ్చరించారు శ్రీజ తల్లిదండ్రులు. అయినా వినిపించుకోకపోవడంతో ఆగ్రహించిన యువతి తల్లిదండ్రులు.. హతమార్చారు. ఈ ఘటనపై అమీన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు నేటికి వాయిదా



**న్యూఢిల్లీ, డిసెంబర్ 10:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ సుప్రీంకోర్టులో గురువారానికి వాయిదా పడింది. ఈ సందర్భంగా, కేసు దర్యాప్తునకు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాది ధర్మాసనానికి ఒక ముఖ్య విషయాన్ని తెలియజేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు దర్యాప్తు సంస్థతో ఏమాత్రం సహకరించడం లేదని, దర్యాప్తు సంస్థతో ఆయన ఆటలాడుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, కీలకమైన రుజువులను నిర్వీర్యం చేసే ప్రయత్నంలో భాగంగా ప్రభాకర్ రావు తన ఐక్లౌడ్‌లోని డేటాను డిలీట్ చేశారని కూడా న్యాయస్థానానికి వెల్లడించారు. అయితే, ప్రభాకర్ రావు తరఫు సీనియర్ న్యాయవాది ఆ రోజు అందుబాటులో లేకపోవడంతో, ధర్మాసనం ఈ కేసు తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. ఈ కీలక కేసులో విచారణ రేపు కూడా కొనసాగనుంది.

# తొలివిడతకు భారీ బందోబస్తు

## డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, డిసెంబర్ 10:** తెలంగాణలో గురువారం జరిగే మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు జిల్లాల పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లుచేసిందన్నారు. మొత్తం 3,800కు పైగా పంచాయతీల్లో ఎన్నికలు జరగనుండగా.. 3వేల పంచాయతీల్లో పోలింగ్‌ను నేరుగా వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించనున్నట్టు చెప్పారు. బందోబస్తులో సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వు, ఇతర స్పెషల్ పోలీస్ సిబ్బంది కూడా పాల్గొంటారని తెలిపారు.సాధారణ పోలింగ్ కేంద్రాలతో పాటు సమస్యాత్మక కేంద్రాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని, కౌంటింగ్ పూర్తయ్యే వరకు సిబ్బంది పూర్తి స్థాయి విధుల్లో ఉంటారన్నారు. ఇప్పటి వరకు రూ. 8.20 కోట్ల విలువ చేసే మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువుల స్వాధీనం చేసుకున్నట్టు డీజీపీ తెలిపారు. 54 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఉన్న చెక్‌పోస్టులు 24 గంటలూ పనిచేస్తున్నాయ న్నారు. ప్రజలంతా తనిఖీలకు సహకరించి.. ప్రశాంతంగా ఓటింగ్‌లో పాల్గొనాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు.

# ఆదిలాబాద్ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**ఆదిలాబాద్, డిసెంబర్ 10:** ఆదిలాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. జైనథ్ మండలం తరోడ సమీపంలో బుధవారం తెల్లవారుజామున కారు బోల్తా పడింది. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా.. మరొకరికి గాయాలయ్యాయి. మృతులను ఆదిలాబాద్‌లోని జైజవాన్ నగర్, లక్ష్మీనగర్ వాసులుగా గుర్తించారు. మహారాష్ట్రకు మేస్త్రీ పనికి వెళ్లి తిరిగి కారులో వస్తుండగా ప్రమాదం జరిగింది. మృతదేహాలను జిల్లా కేంద్రంలోని రిమ్స్ మార్చురీకి తరలించారు.

# అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటి

- గూగుల్‌ది.. నేడు ప్రపంచస్థాయిలో అగ్రస్థానం
- సమిష్టి కృషికి ఇదో పెద్ద నిదర్శనం
- స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు వేల కోట్లు
- గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్




**హైదరాబాద్, డిసెంబర్ 10:** హైదరాబాద్‌లో ఉన్న అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మీరు యువకులు, శక్తివంతులు.. సాధారణంగా మీరు మీ కలలను సాకారం చేసుకోవాలనుకుంటారని పేర్కొన్నారు. బుధవారం టీ హబ్‌లో గూగుల్ స్టార్టప్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రూ.వేల కోట్లు కేటాయిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. మూడు దశాబ్దాల క్రితం స్టార్టప్‌గా ప్రస్థానం ప్రారంభించిన గూగుల్.. నేడు ప్రపంచస్థాయిలో నిలిచిందని చెప్పారు. ఆ సంస్థను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. టీహబ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం ప్రారంభించారు. హైదరాబాద్‌ను స్టార్టప్‌లకు కేంద్రంగా చేయనున్నట్లు రేవంత్ తెలిపారు. స్టార్టప్‌లు యూనికార్న్ స్థాయికి ఎదిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకుని కృషి చేయాలని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సీఎం సూచించారు. ఉన్నత ఆశయాలతో 1998లో ఇద్దరు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ మిత్రులు ఇద్దరు కలిసి కాలిఫోర్నియాలో ఒక గ్యారేజీలో ఓ స్టార్టప్‌ను ప్రారంభించారని తెలిపారు. అదే నేటి ప్రఖ్యాత గూగుల్ కంపెనీగా అవతరించిందని గుర్తుచేశారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధిని ఆకాంక్షించి ప్రపంచానికి తెలంగాణ బ్రాండ్‌ను పరిచయం చేయాలని గత రెండు రోజులు, మనం తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించామని వివరించారు. జాతీయ అంతర్జాతీయ కార్పొరేట్ల సమక్షంలో తెలంగాణ భవిష్యత్ కోసం మన విజన్‌ను ఆవిష్కరించామని పేర్కొన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గత 20 ఏళ్ల క్రితం ప్రారంభించిన అనేక స్టార్టప్స్ నేడు బిలియన్ల డాలర్ల కంపెనీలుగా ఎదిగాయని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి.'గూగుల్, ఆపిల్, అమెజాన్, టెస్లా, ఫేస్‌బుక్ ఇలాంటి గొప్ప ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. గత 25 సంవత్సరాల్లో సాఫ్ట్‌వేర్ సర్వీసెస్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్‌లో చాలా స్టార్టప్స్ పెద్ద కంపెనీలుగా ఎదిగాయి. తెలంగాణ రైజింగ్ విజన్ స్టార్టప్స్ కోసం మీ ప్రణాళికలు ఏంటని అడిగితే... స్టార్టప్స్‌ని ఫుట్‌బాల్ ఆటతో పోలుస్తాం. నేను ఆ ఆట ఆడతాను. ఫుట్‌బాల్‌లో సమష్టి కృషి అవసరం. పట్టుదలతో సాధన చేయాలి. ఇది టీమ్ వర్క్. కానీ చివరకు గెలుపు చాలా ముఖ్యం. స్టార్టప్స్ కూడా అదే విధంగా ఉండాలి. ఈ రోజు నుంచి హైదరాబాద్ ప్రోడక్ట్ బేస్డ్ స్టార్టప్స్, ఇన్నోవేటీవ్ స్టార్టప్స్, ఐపీ ఇంటెన్సివ్ స్టార్టప్స్ వీటి పైనే దృష్టి పెట్టాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు.'హైదరాబాద్ కేవలం స్టార్టప్స్ హబ్‌గా ఎదగడమే కాదు. ఆ కంపెనీలు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్లు కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం. కనీసం 1 బిలియన్ డాలర్ల విలువ కలిగిన కంపెనీలుగా ఎదగాలి. 2034 నాటికి వాటిల్లో కనీసం 10 సూపర్ యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలి. అందుకోసం రాష్ట్రంలో ఒక మంచి ఎకోసిస్టమ్‌ను సృష్టించాలనుకుంటున్నాం. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ మీకు అవసరమైన సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాయి. స్టార్టప్‌ల కోసం మా ప్రభుత్వం రూ. 1000 కోట్లతో స్టార్టప్స్ ఫండ్ ఏర్పాటు చేస్తుంది. ఆ ఫండ్స్‌ను వినియోగించుకోండి. తద్వారా స్టార్టప్‌లు గూగుల్ స్థాయిలో లేదా 1 బిలియన్ డాలర్ల కంపెనీగా ఎదగాలని కోరుకుంటున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో తొలిసారిగా హైదరాబాద్‌లో గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ఏర్పాటుచేయడం సంతోషంగా ఉందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇప్పటికే ఎన్నో జీసీసీలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయని.. స్టార్టప్‌లు సైతం ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని ముందుకువెళ్లాలని సూచించారు.

# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ



మొదటి పేజీ తరువాయి

గతంలో ఈ వేదిక నుంచే స్వరాష్ట్ర ఆకాంక్షను విద్యార్థులు బలంగా వినిపించారు. పోరాడి సాధించిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయా.. లేదా.. అని ఇక్కడే తెలుసుకోవాలని అనుకున్నానని అన్నారు. బుధవారం ఉస్మానియా వర్సిటీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓయూకు రూ. 1000 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. ఈ నిధులను విద్యార్థులకు అంకితం చేశారు. అలాగే, ఓయూ అభివృద్ధికి రూ. 45 లక్షల చెక్కు పూర్వ విద్యార్థులు అందజేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా ఉస్మానియా యూనివర్సిటీ వినిపించిందని తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించడానికి ఓయూకు వచ్చానని వివరించారు. గతంలో ముఖ్యమంత్రులను అడ్డుకున్న చరిత్ర ఉందని ప్రస్తావించారు. మీరు ఎందుకు ఓయూకు వెళ్లే ధైర్యం చేస్తున్నారని కొంతమంది తనతో అన్నారని గుర్తుచేశారు. మీరిచ్చే సూచనలు, మేధావులు ఇచ్చే సలహాలతో ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. విద్యార్థులకు తమ ప్రభుత్వం అండగా ఉండాలనే ఓ ఆలోచనతో ఇక్కడకు వచ్చానని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ధైర్యంతో కాదని.. విద్యార్థుల గుండెల నిండా ఉన్న అభిమానంతో ఆర్ట్స్ కాలేజీ వద్దకు వచ్చానని వ్యాఖ్యానించారు. తమ ప్రసంగాలు చదువుకొని కాదని.. తన మనసులో ఉన్నది చెప్పాలని ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. పురాతన యూనివర్సిటీలో ఉస్మానియా ఒకటని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీకి గొప్ప చరిత్ర ఉందని అభివర్ణించారు. ఇక్కడకు రావాలంటే ధైర్యం కాదని.. అభిమానం కావాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చదువు లేకున్నా ఆధిపత్యాన్ని సహించరని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఒక చైతన్యం, పౌరుషం ఉంది. ఎందరో ఓయూ విద్యార్థులు రాష్ట్రం కోసం ఆయుధాలతో అడవిబాట పట్టారు. గద్దర్, జార్జిరెడ్డి, పీవీ నరసింహారావు వంటి ఎంతోమంది ప్రముఖులను ఈ యూనివర్సిటీ ఇచ్చింది. బడికి వెళ్లని ఓ పేదింటి బిడ్డ అందెశ్రీ.. జయజయహే తెలంగాణ నినాదాన్ని అందించారు. సమాజానికి ఏ సమస్య వచ్చినా ఈ యూనివర్సిటీ విద్యార్థులు కదం తొక్కారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఎవరి ఆస్తిలో వాటా అడగలేదు.. కేవలం స్వేచ్ఛ, సమాన అవకాశాలు మాత్రమే అడిగారు. మీరు ఎదిగేందుకు ఈ ప్రభుత్వం స్వేచ్ఛను ఇస్తుంది. ప్రపంచానికే మీరు దిక్సూచిగా మారాలి. ఎవరి గురించీ రాజకీయ వ్యాఖ్యలు చేయాలనుకోవడం లేదు. కొందరు రెండేళ్లుగా మాట్లాడుతున్నారు. నేను గుంటూరులో చదువుకోలేదు.. గూడుపుఠాణీలు చేయలేను. గుంటూరులో చదువుకున్న వాళ్లు బెంజ్ కారులో వెళ్లి పేదరికం గురించి తెలుసుకుంటారు. గుంటూరు, పుణె, అమెరికాలో చదువుకున్నాం అని ఉపన్యాసాలు ఇవ్వడం ద్వారా ఏం చెప్పాలని అనుకుంటున్నారు? నాకు భాష సరిగా రాకపోవచ్చు.. కానీ పేదవాడిని అర్థం చేసుకునే భాష వచ్చు. పేదవాడి బిడ్డ చదువుకుంటే ఎలాంటి ప్రయోజనం ఉంటుందో నాకు తెలుసు. పేదలు, నిస్సహాయులకు అండగా ఉండేలా చర్యలు చేపడుతున్నాం. నేను ఫాంహౌస్‌లు కట్టించుకోలేదు.. సాధారణంగానే ఉన్నా. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మీ సోదరుడిగా ఈ ఆర్ట్స్ కాలేజీ ముందు నిలుచున్నా. చరిత్రలో సజీవంగా నిలబడే కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నా. జయజయహే తెలంగాణ గీతం, తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకున్నాం. వర్గీకరణ ద్వారా దళితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. జనగణనలో కులగణన చేపట్టి వందేళ్ల సమస్యను పరిష్కరించాం. విద్యాలయాల్లో కుల వివక్ష ఉండకూడదనే యంగ్ ఇండియా స్కూల్స్‌లో అందరూ కలిసి చదువుకునేలా చర్యలు చేపట్టాం. డబ్బు ఉన్నవాళ్లు ఎక్కడికి వెళ్లి అయినా చదువుకోగలరు. పేదింటి విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీ నాణ్యమైన విద్యను అందించాలి. మంజూరు చేసిన రాష్ట్రానికి ఓయూ గుండెకాయ లాంటిది. సమస్యల మీద కొట్లాడతానంటే నేను వద్దు అనను. రాజకీయ పార్టీల మోచేతినీళ్లు తాగాలని.. వాళ్ల జెండాలు మోయాలని అనుకోవద్దు. మీ స్వతంత్రతను నిలబెట్టుకోండని రేవంత్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వెయ్యికోట్ల నిధుల విడుదల జీవోను విద్యార్థులకు అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# నేడే తొలివిడత

- పంచాయితీ పోరుకు సర్వసిద్ధం
- తొలి విడతలో 189 మండలాలు
- 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు
- రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు
- తొలి విడతలో ఓటేయనున్న 56,19,430 మంది ఓటర్లు
- గ్రామాల్లో భారీగా బందోబస్తు
- ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్
- మధ్యాహ్నమే ఓట్ల లెక్కింపు.. ఫలితం
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**హైదరాబాద్, డిసెంబర్ 10:** తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే జోరుగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు నేటి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీ ఎన్నికల్లో పోటీ పెరిగింది. తెలంగాణలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనున్నాయి. హైదరాబాద్‌లో ఎస్ఈసీ రాణి కుముదిని విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ తొలి దశలో 56,19,430 మంది ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. గురువారం జరగనున్న తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగేలా విస్తృత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తొలి విడతలో మొత్తం 189 మండలాలు, 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు ఎన్నికల పక్రియలో భాగంగా ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, తొలి విడతలో 56,19,430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. వీరిలో 27,41,070 మంది పురుషులు, 28,78,159 మంది మహిళలు, 201 మంది ఇతరులు ఉన్నారు. తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు తనిఖీల్లో రూ. 8.2 కోట్లు సీజ్ చేశామని వివరించారు. 50వేల మంది సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారని, 60 ప్లటూన్స్ బృందాలు బయటి నుంచి వచ్చాయని ఎస్ఈసీ తెలిపారు.ఎన్నికల నిర్వహణ కోసం సుమారు లక్ష మంది ఎన్నికల సిబ్బందిని నియమించామని కమిషనర్ తెలిపారు. ఇందులో 3,591 మంది రిటర్నింగ్ అధికారులు, 93,905 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు. అలాగే ఎన్నికల పక్రియను పర్యవేక్షించేందుకు 2,489 మైక్రో అబ్జర్వర్లను నియమించారు. పారదర్శకత కోసం 3,461 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 45,086 బ్యాలెట్ బాక్సులు వినియోగించనున్నారు. ఓటర్ సౌలభ్యం దృష్ట్యా 99 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయ్యిందని కమిషనర్ వెల్లడించారు. ఎన్నికల ప్రచారం కూడా మంగళవారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, భయభ్రాంతులు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతంలో ఓటు కీలకమని పేర్కొంటూ, గ్రామాల భవిష్యత్తు నిర్ణయంలో ఓటు శక్తిని గుర్తించాలని ఆమె అన్నారు. అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్లతో ఈ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల విధుల్లో లక్ష మందికి పైగా సిబ్బంది పాల్గొనున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు 18 రకాల ఐడి కార్డులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఏ రకమైన ఐడి కార్డును పోలింగ్ బూత్ అధికారులకు చూపించిన ఓటు వేయవచ్చునన్నారు. ఇక మంగవారం నుంచి ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వైన్ షాపులన్నీ మూసి వేసినట్లు చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు మేజిస్ట్రియల్ పవర్స్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్ఈసీ వివరించారు. బందోబస్తు, శాంతిభద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ జరుగుతుందన్నారు.



# ఆర్టీసీకి 65 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు




- కాలుష్య నివారణ లక్ష్యంగా కృషి
- బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్, డిసెంబర్ 10:** తెలంగాణ రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను గణనీయంగా పెంచుతూ, ఆర్టీసీని కాలుష్య రహిత ప్రజా రవాణా వ్యవస్థగా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాణిగంజ్ ఆర్టీసీ డిపోలో 65 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన సందర్భంగా మంత్రి ఈ వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్టీసీలో 810 ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు పెడుతున్నాయి. ఇందులో జంట నగరాల పరిధిలో 300కు పైగా బస్సులు తిరుగుతున్నాయి.జనవరి చివరి నాటికి మరో 175 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. అత్యాధునిక 'పీఎం ఈ-డ్రైవ్' పథకం కింద అతి త్వరలో ఏకంగా 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రక్రియ దశలవారీగా ఒకటి లేదా రెండు సంవత్సరాలలో పూర్తవుతుందని మంత్రి తెలిపారు. ఆర్టీసీ రవాణా వ్యవస్థను ఈవీ బస్సుల ద్వారా ముందుకు తీసుకువెళ్లి, హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఆర్టీసీ సేవలను విస్తరించడంలో భాగంగా త్వరలో 373 కొత్త ప్రాంతాలకు బస్ కనెక్టివిటీని అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇంటర్ సిటీ ట్రాన్స్‌పోర్టేషన్ కింద వరంగల్, ఖమ్మం, నల్గొండ వంటి చుట్టుపక్కల జిల్లాల నుండి హైదరాబాద్‌కు ఈవీ బస్సులను ప్రారంభం చేసినట్లు ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ బస్సుల విస్తరణ జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, మహాలక్ష్మి పథకం అమలు ద్వారా ఆర్టీసీ వ్యవస్థ లాభాల బాట పట్టిందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీసీ కార్మికులకు భరోసా ఇస్తూ, వారి సమస్యలన్నీ అతి త్వరలో పరిష్కారమవు తాయని హామీ ఇచ్చారు. ప్రజా పాలన ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మహాలక్ష్మి పథకం ప్రారంభించి రెండేళ్లు పూర్తి చేసుకున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ప్రారంభించినట్లు తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్, శ్రామిక్, ఇతర సిబ్బంది ఎంతో శ్రమిస్తున్నారని.. వారందరికీ అభినందనలు చెప్పారు. ఇప్పటికీ 251 కోట్ల మంది మహిళలు.. రూ.8,500 కోట్ల విలువైన ప్రయాణాలు చేశారన్నారు. హాస్పిటల్స్, దేవాలయాలు, ఉద్యోగులు, బంధువుల ఇంటికి, స్కూళ్లకు రాకపోకలు సాగించారన్నారు. దేవాదాయ శాఖ ఆదాయం మహాలక్ష్మి పథకం ద్వారా పెరిగిందన్నారు. రెండేళ్లలో ప్రస్తుతమున్న 40శాతం బస్సులను కొనుగోలు చేయడం జరిగిందని.. ఆర్టీసీలో కొత్త రక్తం వస్తుందన్నారు. కొత్తగా డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్స్ వస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆర్టీసీ బస్సులకు మహిళలను యజమానుల చేసిందన్నారు. ఢిల్లీ లో నివాస యోగ్యం లేకుండా కాలుష్యం ఉన్న పరిస్థితి ఉందని.. ఇక్కడ అలాంటి పరిస్థితి రాకుండా రవాణా శాఖ ఈవీ పాలసీ, స్క్రాప్ పాలసీ తీసుకొచ్చిందన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల భద్రత దృష్టిలో పెట్టుకుంటున్నారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న అనేక అంశాలు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రయాణికులకు సౌకర్యంగా ఈవీ బస్సులు సమ్మక్క సారలమ్మ జాతర, శ్రీశైలం, యాదాద్రికి రాకపోకలు సాగిస్తాయన్నారు. ప్రత్యేక బస్సులు బస్సులు, నూతన బస్ డిపోల ఏర్పాటు, బస్ స్టేషన్లను అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. 1932లో ప్రారంభించిన ఆల్బియన్ బస్సు, మధ్యలో వచ్చిన ఎర్రబస్సు, ప్రస్తుతం నడుస్తున్న ఎలక్ట్రిక్ బస్సు అక్కడ ఎగ్జిబిషన్ పెట్టినట్లు చెప్పారు. ఎయిర్‌పోర్ట్‌లో ఇబ్బందులు వచ్చినా దగ్గరలో ఉన్న ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడిపినట్లు చెప్పారు. ప్రజారవాణాలో మరిన్ని నిర్ణయాలు తీసుకుంటామని.. ఈవీ బస్సుల ప్రారంభోత్సవంతో నగరంలో మరింత మెరుగ్గా బస్సులు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఈవీ పాలసీని తీసుకువచ్చామని.. నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈవీ, సీఎన్‌జీ, ఎల్‌పీజీ ఆటోలకు అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. బస్సుల ప్రారంభోత్సవం సందర్భంగా నగర ప్రజలకు మంత్రి పొన్నం శుభాకాంక్షలు తెలిపారు.

# కోటి కోట్లు సాధ్యమా?

- మహిళలను ఎలా కోటీశ్వరులను చేస్తారు?
- ఇప్పటికీ పూర్తిస్థాయి రుణమాఫీ కాలేదు
- 7వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు
- పెంచిస్తామని చెప్పిన పింఛన్లను దిక్కేలేదు
- కాంగ్రెస్ పాలనలో ప్రజలు మోసపోయారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా 5వేల మంది ఆటో కార్మికులకు ప్రమాద బీమా బాండ్ల అందజేత



**సిరిసిల్ల:** కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలంటే ఎన్ని కోట్లు కావాలి.. కోటీ కోట్లు సాధ్యమవుతుందా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రాజన్న సిరిసిల్లలో బుధవారం గతంలో ఇచ్చిన మాట ప్రకారం జిల్లావ్యాప్తంగా 5వేల మంది ఆటో కార్మికులకు రూ.5లక్షల ప్రమాద బీమా బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో చెప్పిన విధంగా ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు నెలకు రూ.1000 చొప్పున రెండేళ్లకు రూ.24వేల బాకీ పడిందన్నారు. మహిళలందరికీ సీఎం రేవంత్ రెడ్డి రూ.1560 కోట్లు బాకీ పడ్డాడన్నారు. ఆటో కార్మికులతో తమ అనుబంధం ఈనాటిది కాదని, ఉద్యమ సమయం నుంచి ఇప్పటివరకు వారి మద్దతు మరువలేమన్నారు. మానిఫెస్టోలో పెట్టకుండానే కేసీఆర్ ప్రమాద బీమా అమలు చేయలు చేశారని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో 13 లక్షలకు పైగా అన్ని రంగాల కార్మికులకు ప్రమాద బీమా చేసినట్లు చెప్పారు. అలాగే ప్రపంచంలో రైతులకు రైతు బీమాతో ధీమా ఇచ్చిన నాయకుడు కేసీఆర్ అని, జిల్లాలో నేతన్నలు, గౌడన్నలకు బీమా పెట్టారని.. బీఆర్ఎస్ మూడోసారి గెలిస్తే రాష్ట్రంలో అందరికీ కేసీఆర్ ధీమా పథం వచ్చేదని చెప్పారు. 4.30 లక్షల మంది బీడీ కార్మికులకు పెన్షన్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. ఈ రెండేళ్లలో మార్పు అర్థమైందని, ప్రజలందరూ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారన్నారు.

### ఓనర్ టు డ్రైవర్

జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా తాను ఆటోలో ప్రయాణించినట్లు చెప్పారు. 'రెండు ఆటోల ఓనర్ మస్రత్ అలీ ఆటోలో గతంలో రాహుల్ గాంధీ ప్రయాణించాడు. ఇప్పుడు రెండు ఆటోలు అమ్ముకున్న కిరాయి ఆటోలు నడుపుకుంటున్నాడు. డ్రైవర్ టు ఓనర్ ఆనాడు.. ఈనాడు ఓనర్ టు డ్రైవర్' అయ్యాడని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు మోసపోయారని, బోగస్ హామీలిచ్చి గద్దెనెక్కారని విమర్శించారు. రుణమాఫీకి రూ.50 వేలకోట్లు అవసరమని, ఇప్పటికీ రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ కాలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారని, రెండేళ్లలో 7 వేల ఉద్యోగాలు ఇవ్వలేదని మండిపడ్డారు. పెంచి ఇస్తామని చెప్పిన పెన్షన్లు ఎగ్గొట్టారని ఎద్దేవా చేశారు.

### ఆటో సంక్షేమ బోర్డు పెట్టాల్సిందే

రాష్ట్రంలో ఆటో కార్మికుల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలేనని కేటీఆర్ అన్నారు. 13.30 లక్షల మంది ఆటో కార్మికులకు బీమా కార్యక్రమం చేస్తే దాన్ని కూడా రేవంత్ రెడ్డి ఊడగొట్టిండన్నారు. పాసింజర్ ఆటోలే కాకుండా ట్రాక్టర్, ట్రాలీ ఆటో కార్మికులకు సంఖ్య కూడా సంక్రాంతి వరకు తీసుకుని వారికి కూడా బీమా సౌకర్యం కల్పిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం ఆటో సంక్షేమ బోర్డు పెట్టకపోతే ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో కోపరేటివ్ సొసైటీగా ఏర్పడితే మేలు జరుగుతుందన్నారు. మరోవైపు మహిళలకు ఫ్రీ బస్సు అంటూనే ప్రభుత్వం రేట్లు పెంచిందని.. ఇలా అయితే ఎలా ఫ్రీ బస్ పథకం అవుతుందో చెప్పాలని ప్రశ్నించారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# వర్సిటీల్లో 'ఇంక్యూబేషన్' సెంటర్లు

### 'గూగుల్ ఫర్ స్టార్టప్స్ హబ్' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, డిసెంబర్ 10 :** కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల్లో 'ఇంక్యూబేషన్' సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. తెలంగాణను 'గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్'గా మార్చాలనే లక్ష్య సాధనలో తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, లైఫ్ సైన్సెస్ హబ్ 'వన్ హబ్'కు ధీటుగా ఈ కేంద్రాలను తీర్చి దిద్దుతామన్నారు. బుధవారం టీ హబ్ లో 'గూగుల్ ఫర్ స్టార్టప్స్ హబ్'ను సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... మేం స్టార్టప్ లను కేవలం చిన్న కంపెనీలుగా మాత్రమే చూడటం లేదని, సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు వినూత్న పరిష్కారాలు అందిస్తూ... కొత్త ఉద్యోగాలను సృష్టించే 'ఎకనామిక్ ఇంజిన్స్'గా చూస్తున్నామన్నారు. 2024 లో ఇక్కడి స్టార్టప్‌లు 571 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించాయన్నారు. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 160 శాతం అధికమని వివరించారు. ముఖ్యంగా హెల్త్ టెక్ రంగంలో 2,139 శాతం వృద్ధి నమోదయ్యిందన్నారు. మహిళా నేతృత్వంలోని స్టార్టప్‌లలో హైదరాబాద్ దేశంలోనే ఆరో స్థానంలో ఉందన్నారు. 531 వుమెన్ లెడ్ స్టార్టప్ లు 417 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించాయన్నారు. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదని, తమ ప్రభుత్వ పనితీరుకు, ప్రగతిశీల విధానాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. తమ ప్రభుత్వం టెక్నాలజీని కేవలం టూల్ గా మాత్రమే చూడటం లేదని, ఒక సమానత్వ సాధనంగా చూస్తోందన్నారు. టెక్నాలజీ ఫలాలను రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ అందేలా చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. స్టార్టప్ లు, కొత్త ఆలోచనలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు రూ.వేయి కోట్లతో 'ఫండ్ ఆఫ్ ఫండ్'ను అందుబాటులోకి తెస్తామన్నారు. కొత్త ఆలోచనలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని యువ ఆవిష్కర్తలకు హామీ ఇచ్చారు.

# మహాలక్ష్మీ పథకానికి రెండేండ్లు

### ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి శుభాకాంక్షలు

**హైదరాబాద్, డిసెంబర్ 10:** మహా లక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభమై రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బస్ భవన్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 97 డిపోల్లో ఉన్న ఆర్టీసీ అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహాలక్ష్మీ పథకం విజయవంతానికి నిరంతరం శ్రమిస్తున్న డ్రైవర్లు , కండక్టర్లు , శ్రామిక్ ఇతర సిబ్బందిని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రవాణా శాఖ మంత్రి గా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎండీ, ఈడిలు సత్కరించారు. ఆర్టీసీని మరింత విస్తృత పర్చాలని క్షేత్ర స్థాయిలో రాజధాని నుండి గ్రామాల వరకు ఆర్టీసీ కొత్త రూట్లను అన్వేషించి ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సులు నడిపించేలా కార్యాచరణ తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం ఇప్పటికే హైదరాబాద్ నగరంలో గత 3 నెలలుగా సర్వే చేసి 373 కొత్త రూట్లలో ఈరోజు నుండి ప్రజా రవాణా అయిన ఆర్టీసీ బస్సులు నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు. 2047 విజన్ లో ముఖ్యమంత్రి గారి ఆలోచనలకు అనుగుణంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లో రవాణా శాఖ కీలక పాత్ర పోషించాలని తెలిపారు. దేశంలో అత్యున్నత సంస్థగా ఆర్టీసీ ఎదగాలని ఆశించారు. సమీక్షా సమావేశంలో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ,ఈడీలు మునిశేఖర్, వెంకన్న, రాజశేఖర్,ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు..



# ఫ్రస్టేషన్‌లో ఎమ్మెల్యే మాధవరం

### అన్ని ఆరోపణలకు ఆధారాలతో సమాధానమిస్తా..

### మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్, డిసెంబరు 10:** కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం ఆయన ఫస్ట్రేషన్‌ను బయట పెడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆయన చేసిన అన్ని ఆరోపణలకు ఆధారాలతో సహా వివరణ ఇస్తానన్నారు. కూకట్‌పల్లిలో 15 ఏళ్లుగా ఉన్న సమస్యలనే తాను చెప్పానని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడిన మాటాలకు ఫీలయ్యేది లేదని... ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా ఐదు రోజుల పాటు హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తామని తెలిపారు. నేడు కంటోన్మెంట్‌లోని బోయినపల్లి గవర్నమెంట్ స్కూల్‌ను సందర్శించినట్లు చెప్పారు. మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా ఈ స్కూల్‌ను బాగు చేశారని.. కానీ కాంపౌండ్ వాల్, సీసీ కెమెరాలు లేవన్నారు. వాటిని తాము ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ స్కూళ్లోనే అంగన్ వాడీని కూడా కలిపారని... కానీ అంగన్‌వాడీలో హెల్పర్లు లేరన్నారు. జనం బాటలో భాగంగా విద్య, వైద్యం మీద ఫోకస్ పెట్టామని వెల్లడించారు. స్కూల్స్, హాస్పిటల్స్‌లో మౌలిక వసతులు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నామన్నారు. ఇండ్లు, ఇళ్ల పట్టాలను లేని వారి సమస్యలు కూడా తెలుసుకుంటున్నామన్నారు. తమ వరకు చేయగలిగేది ఒక సంస్థగా చేస్తామని స్పష్టం చేశారు. టాప్ టెన్ విద్యార్థులకు జాగృతి తరఫున స్కాలర్ షిప్‌లు ఇస్తామని ప్రకటించారు.ఏ జిల్లాకు వెళ్లినా ప్రజల నుంచి ఆదరణ, సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటోందన్నారు. ప్రజల సమస్యలను వీలైనంతగా పరిష్కరిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో తనను నిజామాబాద్‌కే పరిమితం చేశారని.. అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఏం జరుగుతుందో చూడలేదన్నారు. తెలంగాణ వచ్చాక ఏం జరిగింది... ఏం జరగలేదన్నది జనం బాట కార్యక్రమం ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. తాము చేయగలిగేవి చేస్తామని... మిగిలిన సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. మంచిని మంచి, చెడును చెడు అనే అంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ప్రతిపక్షం పట్టించుకోవటం లేదని... పాలక పక్షం అసలే పట్టించుకుంట లేదని.. అందుకే జాగృతి జనం గళమై పనిచేస్తోందని కవిత పేర్కొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ దోపిడీ ప్లాన్

### రైజింగ్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్ • మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, డిసెంబర్ 10:** కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. ఇది గ్లోబల్ సమ్మిట్ కాదని.. భూములు అమ్మకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ సమ్మిట్ అంటూ వ్యాఖ్యలు చేశారు. అందాల పోటీల్లాగే, ఏఐ సమ్మిట్ లాగే.. గ్లోబల్ సమ్మిట్ కూడా అట్టర్ ఫ్లాప్ షో అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. పెట్టుబడుల కట్టు కథలు చెప్పి, కోట్లు ఖర్చు చేసి గ్లోబల్ సమ్మిట్‌ను అట్టర్ ఫ్లాప్ చేశారంటూ ఫైర్ అయ్యారు. గ్లోబల్ సమ్మిట్ పేరిట రియల్ ఎస్టేట్ స్కాంకు తెరతీశారంటూ మాజీ మంత్రి సంచలన ట్వీట్ చేశారు. 'విజన్ డాక్యుమెంట్‌లో విజన్ లేదు, దాన్ని చేరుకునే మిషన్ లేదు, విజన్ డాక్యుమెంట్ కాదు.. 'విజన్ లెస్' డాక్యుమెంట్. క్యూర్, ప్యూర్, రేర్ అంటూ అంటున్న రేవంత్ రెడ్డి.. తెలంగాణను కొల్లగొడుతున్న చోర్. గ్లోబల్ సమ్మిట్‌లో ఎంవోయూల వెనుక చీకటి ఒప్పందాలు, అంకెల గారడీ తప్ప ప్రజలకు పనికొచ్చే పనులు ఏవీ లేవు. రెండేళ్లుగా కోట్లు ఖర్చు చేసి తిరిగిన దేశాలు, నిర్వహించిన సమ్మిట్స్ ద్వారా మొత్తం ఎన్ని కోట్ల పెట్టుబడులు వచ్చాయి? అందులో ఎన్ని కంపెనీలు గ్రౌండ్ అయ్యాయి? ఎంత మంది తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయి.. దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి గురించి గ్లోబల్ సమ్మిట్ వేదికగా టోనీ ÷–లబెయిర్, సుబ్బారావు ఇచ్చిన కితాబు రేవంత్ రెడ్డికి చెంపపెట్టు. రేవంత్ రెడ్డి నిర్వహించింది గ్లోబల్ సమ్మిట్ లాగా లేదు, భూములు అమ్మకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ సమ్మిట్' అంటూ హరీష్ రావు ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

# మత్తు ఇంజెక్షన్ల కలకలం

### చాంద్రాయణగుట్టలో మత్తు ఇంజెక్షన్ల కేసు సంచలన ఘటన

### అధిక డోస్‌తో ఇద్దరు ఆటోడ్రైవర్ల మృతి ■ ఇద్దరు వైద్యుల అరెస్ట్

**హైదరాబాద్, డిసెంబర్ 10:** హైదరాబాద్ నగర పరిధిలోని చాంద్రాయణగుట్ట పరిధిలో మత్తు ఇంజెక్షన్ల వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. మత్తుకోసం అనస్తీషియా తీసుకుని ఇద్దరు డ్రైవర్లు మృతిచెందడంతో పోలీసులు విచారణ చేపట్టి ఇద్దరు డాక్టర్లను అరెస్ట్ చేశారు. రోగులకు ఇవ్వాల్సిన డోసు కంటే ఎక్కువ మోతాదులో మత్తు ఇచ్చినందువల్లే వారు మృతిచెందినట్టు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఇద్దరు ఆటోడ్రైవర్లు ఆటోలనే కుప్పకూలి మరణించడంతో.. ఈ వ్యవహారంపై పోలీసులు లోతుగా విశ్లేషించి కీలక విషయాలను వెలుగులోకి తెచ్చారు. ఇంజెక్షన్లు ఎక్కడి నుంచి వస్తున్నాయనే అంశంపై పలు ఆధారాలు సేకరించారు. రోగులకు చికిత్స చేసేందుకు వాడాల్సిన మత్తు ఇంజెక్షన్లను ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ జైపాల్ రెడ్డి బహిరంగ మార్కెట్లో అక్రమంగా అమ్ముతున్నాడు. అతడి వద్ద నుంచి ఈ ప్రమాదకర ఇంజెక్షన్లు బయటకు వెళ్లినట్టు పోలీసులు నిర్ధారించారు. ఈ వ్యవహారంలో మరో ఆసుపత్రికి చెందిన ఇంకో వైద్యుడి పాత్ర కూడా ఉన్నట్టు దర్యాప్తులో తేలింది. ఇరువురూ కలిసి అక్రమంగా అనస్తీషియా ఇంజెక్షన్లు విక్రయిస్తున్నట్టు గుర్తించిన పోలీసులు.. ఇద్దరినీ అరెస్ట్ చేశారు. ఆసుపత్రుల్లో నిల్వ ఉన్న ఔషధాలను దారిమళ్లించి.. మత్తుకు అలవాటుపడిన వారికి అమ్ముతూ వ్యాపారం సాగిస్తున్నారని తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో శస్త్రచికిత్సల సమయంలో మాత్రమే వినియోగించాల్సిన ఇంజెక్షన్లను ఇలా బహిరంగంగా అమ్మడంతోనే ఈ దుర్ఘటన జరిగిందని భావిస్తున్నారు పోలీసులు.



**సంపాదకీయం**

# రాహుల్ కన్నా ప్రియాంక బెటర్!

లోక్‌సభలో రెండు రోజుల పాటు రెండు అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. నెహ్రూ ద్రోహం గురించి మోడీ మాట్లాడిన సందర్భంలో ఆమె గట్టిగానే ఎదుర్కొన్నారు. ఇవాళ జరుగుతున్న అభివృద్ధికి అంతా నెహ్రూ వేసిన పునాది అని గట్టిగా చెప్పగలిగారు. అలాగే వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ కలుగుతున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగల రని భావించవచ్చు. ఎందుకంటే రాహుల్ కేవలం ఓట్ చోరీ అని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. బీహార్‌లో ఇదే నినాదంతో పోయి బొక్కబోర్లా పడ్డారు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పుపట్టడమే పెద్ద తప్పు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించండ లేదు. ఓట్ల తొలగింపు ద్వారా అర్హులైన ఓటర్లను గుర్తించ కేసు వేయించివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. సుప్రీం కూడా ఇదే కోరింది. కానీ రాహుల్ అది చేయలేదు. తాజాగా పార్లమెంటులోమంగళవారం సర్ ప్రక్రియపై రాహుల్ మాటలు పేలవంగా ఉన్నాయి. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం లేదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధంగానూ లేదు. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఓటుచోరీ అనేది అతిపెద్ద దేశద్రోహమని, ఎన్నికల సంఘంతో కలిసి భాజపా దానికి పాల్పడుతోందని రాహుల్‌గాంధీ మరోసారి ఆరోపించారు. ఎన్నికల సంస్కరణలపై మంగళవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చలో ఆయన తన పాత మాటలనే రికార్డుగా వినిపించారు. దేశ మూలాలనే దెబ్బతీసేలా ఓటుచోరీ జరుగుతోందని, సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజలల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. ఎన్నికలకు నెల ముందు మెషీన్ రీడబుల్ నమూనాలో అన్ని పార్టీలకూ ఓటర్ల జాబితాలు ఇవ్వండని అడగడంలో తప్పు లేదు. కానీ నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. దీనికి ఓట్ చోరీ కారణమని అనుకోవాలా అన్నది రాహుల్ చెప్పాలి. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. నిజానికి బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును పరిశీలిస్తే విపక్షం పట్ల ప్రజల విముఖత ప్రతిబింబించింది. లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించి నా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పుడు బెంగాల్ సహా అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ మొదలయ్యింది. బెంగాల్లో మమతా బెనర్జీ కూడా మొత్తం పక్రియనే వ్యతిరేకిస్తోంది. ఇది ఎంతవరకు సబబో ఆలోచించాలి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది వపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు.

# 'మీ డబ్బు.. మీ హక్కు'

- అన్‌క్లెయిమ్డ్ మనీ సొంతం చేసుకోండి
- ప్రధాని మోడీ మరోమారు పిలుపు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 10:** అన్‌క్లెయిమ్డ్ ఆస్తు విషయంలో ఆర్‌బీఐ ఇటీవలే మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో ప్రజల్లో కొంత చైతన్యం వచ్చింది. ఇప్పుడు ప్రధాని మోడీ కూడా తనవంతుగా ప్రచారం మొదలు పెట్టారు. ఇది ప్రజలకు మేలు చేస్తుందన్న భావనలో ఆయన ప్రకటన చేశారు. క్లెయిమ్ చేయని ఆస్తుల గురించి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 'లింక్డిన్' ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. మరిచిపోయిన, క్లెయిమ్ చేయని నగదును దక్కించుకునేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు అందుకో ఓసం 'మీ డబ్బు.. మీ హక్కు' మూమెంట్‌లో పాల్గొనాలని సూచించారు. భారతీయ బ్యాంకుల్లో రూ.78 వేల కోట్లు, ఇన్సూరెన్స్ కంపెనీల్లో రూ.14వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో రూ.3వేల కోట్లు, డివిడెండ్లు రూ.9వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని చెప్పారు. ఇటువంటి ఆస్తుల గురించి తెలుసుకునేందుకు సంబంధిత వెబ్‌సైట్లను ఆయన పంచుకున్నారు. ప్రతి పౌరుడు తనకు చెందిన సొమ్మును తిరిగి పొందేందుకే ఈ మూమెంట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. మర్చిపోయిన ఆస్తులను కొత్త అవకాశంగా మార్చుకోండి. ఈ మూమెంట్‌లో భాగంకండి. ఈ ఆస్తుల వివరాలు ప్రజలను ఆశ్చర్యపరు–స్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ.. ఇవన్నీ ఎన్నో కుటుంబాలు కష్టపడి కూడబెట్టిన పొదుపు, పెట్టుబడులను సూచిస్తున్నాయని ప్రధాని తన పోస్టులో రాసుకొచ్చారు. ఇప్పటికే రూ.2వేల కోట్ల విలువైన ఆర్థిక ఆస్తులను ఈ ఏడాది అక్టోబరు, నవంబరుల్లో అర్హులైన హక్కుదార్లకు అందించామని చెప్పారు. అనేక కారణాల వల్ల క్లెయిమ్ చేసుకోకుండా ఉన్న బ్యాంకు డిపాజిట్లు, బీమా, డివిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, పింఛన్ లాంటి ఆర్థిక ఆస్తులను సంబంధిత హక్కుదారులకు, చట్టబద్ధ వారసులకు అందించాలన్న లక్ష్యంతో 'యువర్ మనీ, యువర్ రైట్' కార్యక్రమాన్ని అక్టోబరు 4న దేశవ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులోభాగంగా ప్రజాప్రతినిధులు, జిల్లా పాలనా అధికారులు, ఆర్థిక సేవల అధికారులతో అక్టోబరు నుంచి డిసెంబరు 5 వరకు 477 జిల్లాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పా ఓటుచేసి.. ప్రజలకు అవగాహన కల్పించినట్లు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ ఇప్పటికే వెల్లడించారు. ఆర్థిక సంస్థల్లో ఉండిపోయిన తమ ఆర్థిక ఆస్తులను పొందేందుకు అనుసరించాల్సిన విధివిధానాలను తెలిపి, సందేహాలను పరిష్కరించడంతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించే విషయాలను ప్రధాన ప్రాంతీయభాషల్లోనే అందించామని వెల్లడించారు. తక్కువ సమయం నిడివితో వీడియో ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించామని మంత్రి తెలిపారు. ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్‌ఆర్‌డీఏ, ఐఈపీఎఫ్‌ఏ లాంటి ఆర్థిక రంగ నియంత్రణ సంస్థలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయని వివరించారు. ప్రజలు తమ అన్‌క్లెయిమ్డ్ ఆర్థిక ఆస్తులను కనుగొనడంలో ఆర్‌బీఐ 'ఉద్గమ్', ఐఆర్‌డీఏఐ 'బీమా భరోసా', సెబీ 'మిత్రా' సమర్థంగా ఉపయోగపడుతున్నాయని మంత్రి తెలిపారు.

# కేంద్ర సమచార, కేంద్ర విజిలెన్స్ కమిషన్ నియామకం

**ప్రభుత్వ ప్రతిపాదనలను విభేదించిన రాహుల్**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 10:** కేంద్ర సమచార కమిషన్, కేంద్ర విజిలెన్స్ కమిషన్ వంటి పారదర్శక సంస్థలకు కీలక నియామకాలు ఖరారు చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని ప్యానల్ బుధవారం నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశం ముగిసింది. ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో పాటు లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కూడా పాల్గొన్నారు. సుమారు 88 నిమిషాల పాటు సమావేశం జరిగింది. రాహుల్ గాంధీ పీఎంఓ కార్యాలయానికి ఒంటిగంట సమయానికి చేరుకున్నారు. 1.07 నిమిషాలకు సమావేశం ప్రారంభమైంది. సమావేశానంతరం అత్యున్నత పదవులకు మోదీ ప్రతిపాదించిన పేర్లతో విభేదిస్తున్నట్టు రాహుల్ పేర్కొంటూ



లిఖితపూర్వకంగా తన అసమ్మతి నోట్‌ను అందజేశారు. కాగా, ప్రస్తుతం సీఐసీలో ప్రధాన సమాచార కమిషనర్‌తో పాటు 8 కమిషనర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 30,838 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దీనికి ముందు సీఐసీగా ఉన్న హీరాలాల్ సామరియా 65 ఏళ్లు పూర్తికావడంతో గత సెప్టెంబర్ 13న పదవీ విరమణ చేశారు. 2023 నవంబర్ 6న ఆయన సీఐసీగా నియమితులయ్యారు. కాగా, మే 21న సీఐసీ పోస్టుకోసం అడ్వర్‌టైజ్‌మెంట్ ఇవ్వడంతో 83 అప్లికేషన్లు వచ్చినట్టు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెర్సనల్ అండ్ ట్రైనింగ్ అధికారులు తెలిపారు. సీఐసీలోని సమాచార కమిషనర్ ఖాళీలకు 161 అప్లికేషన్లు అందినట్టు ప్రభుత్వం తెలిపింది. నిబంధనల ప్రకారం, సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 12(3) కింద చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ నియామకాలకు పేర్లను ప్రధాని సారథ్యంలోని కమిటీ ఎంపిక చేసి తమ సిఫార్సులను రాష్ట్రపతికి పంపుతుంది. రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత నియామక ఉత్తర్వులు జారీ అవుతాయి.

# మోడీ సగం పనిదినాలు విదేశాల్లోనే..

**బీజేపీ విమర్శలపై ప్రియాంక ఎద్దేవా**







**న్యూఢిల్లీ, డిసెంబర్ 10:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిసెంబర్ 15 నుంచి 20 వరకు జర్మనీలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగుతుండగా.. రాహుల్ విదేశీ పర్యటనపై బిజెపి నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. రాహుల్ ఈజ్ ఎల్‌ఓపి అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ పేరుతో కామెంట్లు చేస్తున్నారు. ఈ వ్యాఖ్యలపై ప్రియాంక గాంధీ స్పందించారు. దేశ ప్రధాని మోడీ సగం పనిదినాలు దేశం బయటే గడుపుతున్నారని బిజెపి నేతలకు కౌంటర్ ఇచ్చారు. డిసెంబర్ 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాహుల్ గాంధీ జర్మనీలో భారతీయులతో భేటీకానున్నారు. ఈ పర్యటనలో ఆయన జర్మనీ మంత్రుల్ని కూడా కలవనున్నారు. రాహుల్ ఈజ్ ఎల్‌వోపీ అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ అని బీజేపీ పేర్కొన్నది. విదేశీ నాయకుడు తన నచ్చిన అంశాన్ని చేస్తున్నారని, విదేశీ టూరుకు వెళ్తున్నారని, శీతాకాల పార్లమెంట్ సమావేశాలు డిసెంబర్ 19వ తేదీ వరకు ఉన్నాయని, కానీ రాహుల్ గాంధీ మాత్రం డిసెంబర్ 15 నుంచి 20 వరకు జర్మనీకి వెళ్తున్నట్లు బిజెపి ప్రతినిధి షెహజాద్ పూనావాలా తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల సమయంలోనూ రాహుల్ విదేశాల్లో ఉన్నారని, జంగిల్ సఫారీ చేసినట్లు ఆరోపించారు.÷ాహుల్ గాంధీ పర్యటనపై అనేక విమర్శలు వస్తున్న సమయంలో.. ప్రియాంకా గాంధీ స్పందించారు. దేశం బయటే తన సగం దినాలను ప్రధాని మోదీ గడిపేస్తున్నారని, మరి ప్రతిపక్ష నేతపై ఎందుకు ప్రశ్నలు వేస్తున్నారని ప్రియాంకా కౌంటర్ ఇచ్చారు. జర్మనీ టూరులో రాహుల్ గాంధీతో, కాంగ్రెస్ సీనియర్ నేత శ్యామ్ పిట్రోడా కూడా వెళ్తున్నారని బల్విందర్ సింగ్ తెలిపారు.



# ఎన్డీయే ఎంపీలకు నేడు మోడీ విందు

**ఉభయ సభల్లో వ్యూహంపై చర్చించే అవకాశం**

**న్యూఢిల్లీ,డిసెంబర్10(ఆర్‌ఎన్‌ఎ):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్డీయే భాగస్వామ్య పార్టీల ఎంపీలకు తన నివాసంలో ప్రత్యేక విందు ఇవ్వనున్నారు. గురువారం సాయంత్రం 6.30 గంటలకు ఈ విందు సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున ఉభయసభల్లో పరస్పర సహకారం, భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయాన్ని పటిష్టం చేయడంలో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. ఎన్డీయే విస్తృత ఎజెండా, ప్రస్తుత సమావేశాల్లో ప్రభుత్వ ఎజెండాపై ప్రధాని ఈ సమావేశంలో ఎంపీలతో ప్రస్తావిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రాల్లో ప్రస్తుతం జరుగుతున్న ఎస్‌ఐఆర్ పక్రియ అంశం కూడా విందు సమావేశంలో ప్రస్తావనకు రావచ్చని తెలుస్తోంది. సీనియర్ మంత్రులు, ఎ÷–లోర్ లీడర్లు, భాగస్వామ్య పార్టీల ఎంపీలు ఈ విందులో పాల్గొంటారు. పశ్చిమబెంగాల్, తమిళనాడు, అసోంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాల కోసం అనుసరించాల్సి వ్యూహంపై కూడా ఎన్డీయే భాగస్వాములతో చర్చించే అవకాశం ఉందని అంటున్నారు. శ్చిమబెంగాల్‌లో ఇప్పటికే పార్టీ సంస్థాగత కార్యక్రమాలను బీజేపీ ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా డిసెంబర్ 20న పశ్చిమబెంగాల్‌లో ప్రధాని పర్యటిస్తారని, నడియా జిల్లాలో పబ్లిక్ ప్రోగ్రాంలో పాల్గొంటారని తెలుస్తోంది. ఈ సందర్భంగా బీజేపీ బెంగాల్ నాయకత్వంతో వ్యూహాత్మక సమావేశాలను కూడా మోదీ నిర్వహించనున్నారు. సంస్థాగత సన్నద్ధతను సమీక్షించనున్నారు. వచ్చే ఏడాది జనవరిలో పశ్చిమబెంగాల్‌లో నాలుగు నుంచి ఆరు పరివర్తన్ యాత్రలు నిర్వహించేందుకు కూడా బీజేపీ సన్నాహాలు చేస్తోంది. మోదీ స్వయంగా ఒక యాత్రలో పాల్గొంటారు.

# జనావాసాల్లో చిరుత దాడి

**దాడిలో ఏడుగురికి గాయాలు**

**ముంబై, డిసెంబర్ 10:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నగరంలో బుధవారం చిరుత సంచారం కలకలానికి దారి తీసింది. శివ్‌నగర్ ప్రాంతంలో జనావాసాల్లోకి చిరుత దూసుకురావడంతో స్థానికులు కంగారు పడిపోయారు. వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ ఘటనలో సుమారు ఏడుగురు గాయపడ్డారు. అయితే, ఎవరికీ ప్రాణాపాయం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు ఉదయం 7.30 గంటలకు చిరుత సంచారం గురించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందిందని హానరరీ వైల్డ్‌లైఫ్ వార్డెన్ అధికారి మీడియాకు తెలిపారు. దీంతో, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఆదేశాల మేరకు రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్.. ట్రాన్సిట్ ట్రీట్‌మెంట్ సెంటర్ బృందాన్ని ఘటనా స్థలానికి పంపించారు. ఉదయం 9.30 గంటల సమయంలో రంగంలోకి దిగిన సిబ్బంది చిరుతకు మత్తు మందు ఇచ్చి బంధించారు. గంటసేపట్లో ఈ ఆపరేషన్ పూర్తయ్యింది. అటవీ శాఖ సిబ్బంది చిరుతను ట్రాన్సిట్ ట్రీట్‌మెంట్ కేంద్రానికి తరలించారు. అది మగ చిరుత అని, సుమారు మూడేళ్ల వయసు ఉంటుందని తెలిపారు. ఇక ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. జనావాసాల మధ్యకు వచ్చిన చిరుత భవంతుల మధ్య దూకుతూ ఇబ్బంది పడింది. ఓ భవనంపై నుంచి మరోచోటుకు దూకే ప్రయత్నంలో పట్టుకోల్పోయి గోడను పట్టుకుని వేళ్లాడింది. కాసేపు శ్రమించి చివరకు భవనంపైకి చేరుకుంది. చుట్టుపక్కల వారందరూ మేడలపైకి ఎక్కి ఈ సన్నివేశాలను ఆశ్చర్యపోతూ చూశారు. చిరుతను బంధించామని, స్థానికులకు అపాయం తప్పిపోయిందని మహారాష్ట్ర అటవీ శాఖ మంత్రి గణేశ్ నాయక్ తెలిపారు.



ఆ ప్రాంతంలో చిరుత మళ్లీ కనబడితే ఫారెస్టు డిపార్ట్‌మెంట్ అధికారులు స్థానికులను అప్రమత్తం చేస్తారని అన్నారు. చిరుత దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని తాను సందర్శించానని, వారికి ఎలాంటి అపాయం లేదని తెలిపారు



## ఏకగ్రీవ సర్పంచ్, ఉప సర్పంచ్‌కు విప్ సన్మానం

**నేటి సాక్షి, వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట మండలం జై సేవాలాల్ ఊరు తండాలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్, ఉప సర్పంచ్ ఏకగ్రీవమయ్యారు. బుధవారం నూతనంగా ఏకగ్రీవమైన సర్పంచ్ ఇస్లావత్ మంజుల–రవి, ఉప సర్పంచ్ అజ్మీరా దేవా లాల్ నాయక్‌ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏకగ్రీవానికి కృషిచేసిన తండావాసులను అభినందించారు. తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, గ్రామాల్లో చేయి తిరిగే వారిని సర్పంచులుగా ఎన్నుకుంటే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు.

## ఈవీఎంల గోడౌన్ తనిఖీ

**ఈవీఎంలను పరిశీలించిన సీఈఓ, ఇన్‌చార్జి కలెక్టర్, ఎస్పీ**




**నేటి సాక్షి, సిరిసిల్ల:** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ వద్ద ఉన్న ఎలెక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల గోడౌన్ ను ఎన్నికల సంఘం ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. సాధారణ తనిఖీలో భాగంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ వద్ద ఉన్న ఈవీఎంల గోడౌన్ తనిఖీ చేసేందుకు ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి సీఈఓ సుదర్శన్ రెడ్డి చేరుకోగా, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేశ్ బీగితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్ పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఈఓ.. ఇన్‌చార్జి కలెక్టర్‌తో పలు అంశాలపై చర్చించారు. అక్కడి నుంచి సీఈఓ నేరుగా సర్దాపూర్ లోని ఈవీఎం గోడౌన్, ఈవీఎంలను ఇన్‌చార్జి కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మహేశ్ కుమార్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రత : ఎస్పీ



**నేటి సాక్షి, సిరిసిల్ల:** గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ మహేశ్ బీగితే తెలిపారు. మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు జరిగే మండలాల్లో బందోబస్త్ కు వచ్చిన పోలీస్ సిబ్బందికి ఆయా పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలింగ్, ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో రూట్ మొబైల్ పోలీస్ అధికారులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలింగ్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం అందించాలన్నారు. ఎస్పీ వెంట పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



# సీఎం దృష్టికి ఓయూ బస్తీల సమస్యలు

- తార్నాక అభివృద్ధికి రూ.25 కోట్ల బడ్జెట్ కేటాయించండి
- ముఖ్యమంత్రితో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



**నేటి సాక్షి, హైదరాబాద్:** ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు శోభన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని యూనివర్సిటీలో ఘనంగా స్వాగతించి వేదికపైకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తార్నాక డివిజన్ ప్రజల తరఫున పలు కీలక సమస్యలపై ముఖ్యమంత్రికి సమగ్రంగా వివరించి, వాటి పరిష్కారానికి సంబంధించి విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో గత 70ఏళ్లుగా సుమారు తొమ్మిది బస్తీల్లో వేలాది కుటుంబాలు నివసిస్తూ వస్తున్నాయని తెలిపారు. సుమారు 90 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ బస్తీలు, మౌలిక సదుపాయాల లేమి, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం, యూనివర్సిటీ యాజమాన్యం అవసరమైన సౌకర్యాలను నిలిపివేయడం వంటి కారణాలతో తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఆయా బస్తీల ప్రజలకు శాశ్వత పునరావాసం కల్పించే దిశగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోనే 20 ఎకరాల భూమిని కేటాయించి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సీఎంను కోరారు. ఈ ప్రతిపాదన అమలుతో యూనివర్సిటీ యాజమాన్యానికి సుమారు 70 ఎకరాల భూమి స్వేచ్ఛగా లభిస్తుందని, ఇది పరస్పర ప్రయోజనకరమని తెలిపారు. అదేవిధంగా, గత ఎంపీ ఎన్నికల సందర్భంగా మణికేశ్వర్ నగర్‌లో 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆ హామీ మేరకు ఆస్పత్రి నిర్మాణ ప్రతిపాదనను తక్షణమే మంజూరు చేయాలని కోరారు. తార్నాక డివిజన్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, పార్కులు తదితర మౌలిక వసతుల అభివృద్ధి కోసం రూ.25 కోట్ల ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతులపై స్పందించిన ముఖ్యమంత్రి, వెంటనే వీటిపై వైస్ ఛాన్సలర్‌తో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఎస్ఈసీ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

- ఇన్‌చార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్
- కోనరావుపేట, చందుర్తి, వేములవాడ రూరల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో తనిఖీ

**నేటి సాక్షి, వేములవాడ:** ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇన్‌చార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా కోనరావుపేట, చందుర్తి, వేములవాడ రూరల్ మండలాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ఈసీ ఆదేశాల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరిచూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్, ఏఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, డీవీహెచ్ఓ రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.





## ఎంపీడీఓ కార్యాలయం తనిఖీ

**నేటి సాక్షి, వీర్నపల్లి:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. వీర్నపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నవీన్, భారతి, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అసౌకర్యం కలగొద్దు

- ఏర్పాట్లన్నీ వేగవంతం చేయాలి
- సమ్మక్క జాతర ఏర్పాట్లను పరిశీలించిన విప్




**నేటి సాక్షి, వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో రాబోయే సమ్మక్క%–%సారక్క జాతర దృష్ట్యా భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. బుధవారం దేవస్థానం అధికారులతో కలిసి భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఉచిత దర్శనం, కోడె క్యూలైన్, రూ.100, ₹300 క్యూలైన్, కల్యాణ కట్ట, వీఐపీ రోడ్డు క్యూలైన్లు పరిశీలించారు. అక్కడ అవసరమైన వసతులను సమీక్షించారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న తాగునీటి సదుపాయం, దిశా నిర్దేశం కోసం సైన్ బోర్డులు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, మూత్రశాలలు, స్నానాల గదులు (షవర్స్), లైటింగ్ సదుపాయాలు, ఫ్యాన్లు, సీసీ కెమెరాల వ్యవస్థ, భద్రతా రంగు లైన్ మార్కింగులు, స్వామివారి – అమ్మవారి గోడలపై డిజైన్స్, శానిటైజేషన్ ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులకు సంబంధిత పనులను త్వరితగతిన పూర్తిచేసి, జాతర రోజుల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయి సన్నాహాలు చేయాలని ఆదేశించారు.



# విటమిన్ ఇ మనకు ఎందుకు అవసరం..?

## రోజుకు ఎంత కావాలి..? వేటిని తినాలి..?




విటమిన్లు అనగానే చాలా మంది ఎ, బి, సి, డి విటమిన్లను గుర్తుకు తెచ్చుకుంటారు. కానీ ఇవే కాదు, ఇంకా అనేక విటమిన్లు మనకు కావల్సి ఉంటాయి. వాటిల్లో విటమిన్ ఇ కూడా ఒకటి. ఎ, డి విటమినల్లాగే విటమిన్ ఇ కూడా కొవ్వుల్లో కరుగుతుంది. కనుక విటమిన్ ఇ మన శరీరానికి లభించాలంటే శరీరంలో తగినంత కొవ్వు ఉండాలి. లేదా కొవ్వు పదార్థాలతో కలిపి దీన్ని తీసుకోవాల్సి ఉంటుంది. దీని వల్ల విటమిన్ ఇ ని శరీరం సులభంగా శోషించుకుంటుంది. ఇక విటమిన్ ఇ వాస్తవానికి విటమినే అయినప్పటికీ ఇది యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. కనుక మనకు ఇది రెండు విధాలుగా లాభాలను అందిస్తుంది. ఓ వైపు విటమిన్ ఇ గా పనిచేస్తూనే మరోవైపు యాంటీ ఆక్సిడెంట్ ప్రయోజనాలను అందిస్తుంది. ఇక విటమిన్ ఇ వల్ల మన శరీరం అనేక జీవక్రియలను సక్రమంగా నిర్వహిస్తుంది. అలాగే ఇది లోపిస్తే పలు లక్షణాలు, సంకేతాలను మన శరీరం తెలియజేస్తుంది.

**అనేక అవసరాలకు..**

విటమిన్ ఇ మనకు చాలా స్వల్ప మోతాదులో అవసరం అవుతుంది. కానీ ఇది అనేక రకాల పనులను నిర్వర్తిస్తుంది. విటమిన్ ఇ వల్ల వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా వృద్ధాప్యంలో వచ్చే మతిమరుపు లేదా అల్జీమర్స్ రాకుండా ఉండాలంటే విటమిన్ ఇ ఉండే ఆహారాలను రోజూ తినాలి. విటమిన్ ఇ వల్ల మూత్ర పిండాల పనితీరు మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్త నాళాల్లో కొవ్వు గడ్డ కట్టకుండా ఉంటుంది. దీంతో హార్ట్ ఎటాక్‌లు రాకుండా నివారించవచ్చు. అలాగే మెదడు పనితీరుకు, మెదడు యాక్టివ్‌గా ఉండేందుకు, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరిగేందుకు, చర్మాన్ని సంరక్షించేందుకు, పురుషుల్లో ఉండే నపుంసకత్వ సమస్యను తగ్గించేందుకు, శిరోజాలను ఆరోగ్యంగా ఉంచేందుకు కూడా విటమిన్ ఇ మనకు సహాయం చేస్తుంది.

**విటమిన్ ఇ లోపిస్తే..**

విటమిన్ ఇ లోపిస్తే మెదడు పనితీరు మందగిస్తుంది. మతిమరుపు పెరుగుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి తగ్గుతాయి. యాక్టివ్‌గా ఉండలేరు. చురుకుదనం పోతుంది. ఆలోచనా శక్తి సన్నగిల్లుతుంది. చర్మం పొడిగా మారుతుంది. ఇన్‌ఫెక్షన్లు, దురదలు వస్తాయి. శిరోజాలు చిట్లిపోయి అందవిహీనంగా మారుతాయి. నాడీ మండల వ్యవస్థ పనితీరు తగ్గిపోతుంది. నాడులు లేదా కండరాల నొప్పులు తరచూ వస్తుంటాయి. కొందరికి నీరసంగా ఉండి బలహీనంగా మారుతారు. చిన్న పని చేసినా అలసిపోతారు. కొందరికి గుండె కండరాలపై భారం పడి హార్ట్ ఎటాక్ వచ్చే చాన్స్ ఉంటుంది. కండరాలు క్షీణిస్తాయి. చిన్నారులు అయితే చదువుల్లో వెనుకబడతారు. కొందరికి కంటి చూపు మందగిస్తుంది. రాత్రి పూట రేచీకటి వచ్చే అవకాశాలు ఉంటాయి.

**ఎంత అవసరం, ఏమేం తినాలి..?**

విటమిన్ ఇ వయస్సును బట్టి రోజుకు అవసరం అయ్యే పరిమాణం మారుతుంది. అప్పుడే పుట్టిన శిశువుల నుంచి 6 నెలల వయస్సు ఉన్నవారికి రోజుకు 3 మిల్లీగ్రాముల విటమిన్ ఇ అవసరం అవుతుంది. అలాగే 6 నుంచి 12 నెలల వయస్సు ఉంటే. 4 మిల్లీగ్రాములు, 1 నుంచి 3 ఏళ్ల లోపు వారికి 6 మిల్లీగ్రాములు, 4 నుంచి 10 ఏళ్ల వయస్సు వారికి 7 మిల్లీగ్రాములు, ఆ పైన వయస్సు ఉండే వారికి రోజుకు 10 మిల్లీగ్రాముల మేర విటమిన్ ఇ అవసరం అవుతుంది. ఇక విటమిన్ ఇ లోపం ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మందులను వాడుకోవచ్చు. అలాగే పలు ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలు, గుమ్మడి విత్తనాలు, బాదంపప్పు, జీడిపప్పు, పిస్తా, వాల్ నట్స్, పల్లీలు, సోయాబీన్స్, పాలకూర, బ్రోకలీ వంటి ఆహారాలను తింటుంటే విటమిన్ ఇ అధికంగా లభిస్తుంది. దీంతో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

### ఏ సీజన్‌లో అయినా సరే రోజూ తీసుకోవాల్సిన

# ఔషధం.. సగ్గు బియ్యం

## దీంతో కలిగే లాభాలు ఇవే..!



సాబుదానా లేదా సగ్గుబియ్యం గురించి అందరికీ తెలిసిందే. సాధారణంగా దీన్ని చాలా మంది తీపి వంటకాల తయారీలో ఉపయోగిస్తారు. దీంతో పాయసం లేదా పరమాన్నం వంటివి చేస్తారు. అయితే సగ్గు బియ్యం వాస్తవానికి ఒక ప్రాసెస్ చేయబడిన ఆహారం. అయినప్పటికీ ఇది ఆరోగ్యకరమైనదే అని చెప్పవచ్చు. దీన్ని కర్ర పెండలం చెట్టుకు చెందిన దుంపల నుంచి తయారు చేస్తారు. అందువల్ల ఇది పూర్తిగా ఆరోగ్యకరమైనదే. ఆయుర్వేదంలోనూ సగ్గుబియ్యానికి ఎంతో ప్రాధాన్యత కల్పించారు. దీంతో పలు ఔషధాలను కూడా తయారు చేస్తారు. సగ్గు బియ్యాన్ని తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. దీన్ని పాయసం లేదా జావగా తయారు చేసి తీసుకుంటారు. ఇది మనకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. పలు వ్యాధులను నయం చేసేందుకు సహాయం చేస్తుంది.

**పొట్టలో అసౌకర్యం, శరీరంలో వేడి..**

సగ్గుబియ్యంలో పిండి పదార్థాలు అధికంగా ఉంటాయి. కనుక దీంతో జావ తయారు చేసి తాగితే శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. నీరసం, అలసట తగ్గిపోతాయి. బద్దకం తగ్గుతుంది. సగ్గుబియ్యాన్ని ఉదయం తీసుకుంటే రోజంతా శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. సగ్గు బియ్యం మన శరీరానికి చలువ చేస్తుంది. కనుక దీన్ని ఎక్కువగా వేసవిలో తీసుకుంటారు. అయితే కొందరికి ఎల్లప్పుడూ వేడి శరీరం ఉంటుంది. లేదా కొందరికి కారం, మసాలా ఉండే ఆహారాలను తింటే పడదు. అలాంటి సందర్భాల్లో సగ్గు బియ్యాన్ని తీసుకుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. ఇది పొట్టలో ఉండే అసౌకర్యాన్ని, విరేచనాలను, శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. సగ్గుబియ్యాన్ని పాలు లేదా నీటిలో ఉడికించి అందులో కాస్త చక్కెర కలిపి తింటుండాలి. దీని వల్ల పొట్టలో ఉండే అసౌకర్యం, శరీరంలోని వేడి తగ్గిపోతాయి.

**జీర్ణ సమస్యలకు..**

సగ్గుబియ్యాన్ని తినడం వల్ల జీర్ణ సమస్యలు అన్నింటినీ తగ్గించుకోవచ్చు. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్, అసిడిటీ నుంచి ఉపశహమనం లభిస్తుంది. మలబద్దకం తగ్గుతుంది. విరేచనాల నుంచి బయట పడవచ్చు. సగ్గు బియ్యం తేలిగ్గా జీర్ణమవుతాయి. కనుక వృద్ధులు, పిల్లలు కూడా సులభంగా తినవచ్చు. సగ్గు బియ్యాన్ని రోజూ ఒక కప్పు మోతాదులో తింటుంటే జీర్ణ వ్యవస్థలో ఉండే అల్సర్లు తగ్గిపోతాయి. ముఖ్యంగా జీర్ణాశయం, పేగుల్లో ఉండే పుండ్లు మానుతాయి. పేగుల వాపుల నుంచి కూడా బయట పడవచ్చు. సగ్గు బియ్యంలో పిండి పదార్థాలతోపాటు ప్రోటీన్లు, విటమిన్ సి, క్యాల్షియం అధికంగా ఉంటాయి. అందువల్ల శరీరానికి పోషకాలు, శక్తి రెండూ లభిస్తాయి.

**ఎముకల ఆరోగ్యానికి..**

సగ్గు బియ్యంలో ఉండే క్యాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు వీటిని రోజూ తింటుంటే ఉపయోగం ఉంటుంది. ఎల్లప్పుడూ నీరసంగా, అలసటగా, బద్దకంగా ఉండేవారు కూడా సగ్గుబియ్యాన్ని తింటుండాలి. దీని వల్ల శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా పనిచేస్తారు. జ్వరం వచ్చిన వారికి ఆహారం తినాలనిపించదు. అలాంటి వారు సగ్గు బియ్యాన్ని జావగా తయారు చేసుకుని తాగుతుంటే ఎంతో శక్తి లభిస్తుంది. నీరసం తగ్గిపోతుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. సగ్గు బియ్యాన్ని తింటుంటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. రోజూ తింటుంటే బీపీ నియంత్రణలో ఉంటుంది. ఇక సగ్గు బియ్యం గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ 80 వరకు ఉంటుంది. అందువల్ల దీన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అమాంతం పెరుగుతాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు సగ్గుబియ్యాన్ని తినకూడదు. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ దీన్ని తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# టూత్‌బ్రష్‌ల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన విషయాలివే..!



అందమైన దంతాల వరుస కావాలన్నా.. దంతాలు మిల మిలలాడుతూ మెరవాలన్నా.. ఎవరైనా ఏం చేయాలి? దంతాలను సరిగ్గా తోమాలి. శుభ్రం చేసుకోవాలి. అంతే..! కానీ ప్రపంచ వ్యాప్తంగా దాదాపు అధిక శాతం మంది దంతాలను సరిగ్గా తోమడం లేదట. నిత్యం రెండు సార్లు దంతధావనం చేయాలని డెంటిస్టులు చెబుతున్నా, కనీసం ఒక్కసారి తోమినప్పుడు కూడా దంతాలను ఎవరూ సరిగ్గా శుభ్రం చేసుకోవడం లేదట. దీని వల్ల అనేక దంత సమస్యల బారిన పడాల్సి వస్తుందని వారు అంటున్నారు. ఈ క్రమంలో దంత సంరక్షణ కోసం ఉపయోగించే టూత్‌బ్రష్ పట్ల కూడా కొన్ని విషయాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

**సాఫ్ట్ బ్రిజిల్స్ ఉంటేనే..**

సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి. ఎందుకంటే హార్డ్ బ్రిజిల్స్ దంతాలకు, చిగుళ్లకు హాని కలిగిస్తాయి. కాబట్టి సాఫ్ట్, అల్ట్రా సాఫ్ట్ అని రాసి ఉన్న టూత్‌బ్రష్‌లను మాత్రమే వాడాలి. కనీసం 3, 4 నెలలకోసారి అయినా టూత్ బ్రష్‌లను మార్చాలి. లేదంటే వాటిలో బాక్టీరియా పెరిగిపోయి అవి నేరుగా మన జీర్ణాశయంలోకి వెళ్లి ఇతర అనారోగ్య సమస్యలను కలిగిస్తాయి. అయితే ఫ్లూ జ్వరం, దగ్గు, జలుబు వంటివి వచ్చినప్పుడు కూడా టూత్‌బ్రష్‌లను మార్చాలి. ఎందుకంటే అవి తగ్గాక కూడా బాక్టీరియా ఆ బ్రష్‌లలో అలాగే ఉంటుంది. దీంతో మళ్లీ మనకు ఆ అనారోగ్యాలు కలిగేందుకు అవకాశం ఉంటుంది. చాలా మందికి టూత్‌బ్రష్‌లను బాత్‌రూంలలో పెట్టడం అలవాటు. అయితే ఆ అలవాటును ఇప్పుడైనా మానండి. ఎందుకంటే బాత్‌రూంలలో ఉండే హానికరమైన బాక్టీరియా మన టూత్‌బ్రష్‌ల పైకి సులభంగా చేరుతుంది. దీని వల్ల కూడా మన ఆరోగ్యం చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది. కాబట్టి వాష్‌రూంలలో టూత్‌బ్రష్‌లను ఉంచకూడదు.

**ఇతరుల టూత్ బ్రష్‌లతో కలిపి..**

ఒకే బాక్స్‌లో అన్ని టూత్‌బ్రష్‌లను కూడా ఉంచకూడదు. లేదంటే ఇతరుల బ్రష్‌లలో ఉండే బాక్టీరియా మన బ్రష్‌లపై కూడా చేరేందుకు అవకాశం ఉంటుంది. మన నోట్లో ఎల్లప్పుడూ 200 నుంచి 500 రకాల బాక్టీరియా నివాసం ఉంటుందట. దీన్ని నివారించాలంటే రోజుకి కనీసం 2 సార్లు, ప్రతి సారి 2 నిమిషాల పాటు దంతాలను తోముకోవాలట. అలా తోముకోకపోతే బాక్టీరియా మొత్తం అలాగే ఉండి నోటి దుర్వాసన, దంత క్షయం వంటి సమస్యలు వస్తాయి. టూత్‌బ్రష్‌పై ఎలాంటి క్యాప్ ఉంచకూడదు. దీని వల్ల బ్రిజిల్స్‌పై బాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది మన దంతాలకు సమస్యలను కలగజేస్తుంది. ఇక ఓ సంస్థ చేపట్టిన సర్వే ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజల్లో అధిక శాతం మంది నిత్యం 45 నుంచి 70 సెకండ్లలోపే దంతాలను తోమడం ముగించేస్తారని తేలింది. కానీ తప్పనిసరిగా 2 నిమిషాల పాటు దంతాలను తోమాల్సిందేనని దంత వైద్యులు చెబుతున్నారు.

**ఆ రంగుల్లో ఉండే వాటినే..**

ఇక పురుషుల కంటే మహిళలే ఎక్కువ సేపు దంతాలను శుభ్రం చేసుకుంటారని కూడా సర్వేలు చెబుతున్నాయి. అలాగే 1959లో అమెరికాలో మొదటిసారిగా ఎలక్ట్రిక్ టూత్‌బ్రష్‌ను తయారు చేశారు. 1850వ సంవత్సరం వరకు టూత్‌పౌడర్‌నే ఎక్కువగా ఉపయోగించేవారు. టూత్‌పేస్ట్‌లు అప్పుడు లేవు. కాగా కోల్గేట్ సంస్థ 1873లో తొలిసారిగా టూత్‌పేస్ట్‌ను తయారు చేసింది. అప్పుడు ఆ సంస్థ దాన్ని జార్‌లలో అందించేది. అనంతరం 1890లో ఇప్పుడున్న మాదిరిగా అప్పుడు ట్యూబ్‌లు వచ్చాయి. అప్పటి నుంచి ట్యూబ్‌లలోనే టూత్‌పేస్ట్‌ను అందిస్తున్నారు. ఇక 1945 వరకు టూత్‌పేస్ట్‌లలో సబ్బు ప్రధాన పదార్థంగా ఉండేది. సోడియం లారైల్ సల్ఫేట్ అనే రసాయనాన్ని అప్పుడు సబ్బుకు బదులుగా టూత్‌పేస్ట్‌లలో వాడడం మొదలుపెట్టారు. 1956లో ఫ్లోరైడ్‌తో కూడిన మొదటి టూత్‌పేస్ట్‌ను తయారు చేశారు. ఇక బ్లూ, రెడ్ రంగుల్లో ఉండే టూత్‌బ్రష్‌లను ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారని సర్వేలు చెబుతున్నాయి.

# టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధం

## నేడు న్యూ ఛండీగడ్ వేదికగా రెండో టీ20

సౌతాఫ్రికాతో ఐదు టీ20ల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. న్యూ ఛండీగడ్ వేదికగా గురువారం రాత్రి 7.30 గంటలకు ప్రారంభమయ్యే రెండో టీ20లో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. కటక్ వేదికగా జరిగిన తొలి టీ20లో టీమిండియా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటి 101 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. రెండో టీ20లోనూ అదే జోరును కొనసాగించాలని టీమిండియా భావిస్తోంది. మరోవైపు చెత్త బ్యాటింగ్‌తో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న సౌతాఫ్రికా.. రెండో టీ20లోనైనా గట్టి పోటీనివ్వాలనే పట్టుదలతో ఉంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తొలి టీ20 విజయంతో టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు జరిగే అవకాశం లేదు. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ బ్యాట్ ఝులిపించాల్సి ఉంది. గాయం నుంచి కోలుకొని బరిలోకి దిగిన శుభ్‌మన్ గిల్ తీవ్రంగా నిరాశపర్చాడు. వన్డే, టెస్ట్‌ల్లో సత్తా చాటుతున్న గిల్.. టీ20ల్లో మాత్రం ఆశించిన రీతిలో రాణించలేకపోతున్నాడు. తొలి మ్యాచ్‌లో 4 పరుగులే చేసి వెనుదిరిగాడు.రెండో టీ20లోనైనా అతను సత్తా చాటాలి. లేదంటే అతనిపై విమర్శలు ఎక్కువవుతాయి. ఫస్ట్ డౌన్‌లో ఆడిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా తీవ్రంగా నిరాశపర్చాడు. ఈ ఏడాది సూర్య ఒక్క మ్యాచ్‌లో కూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. గత 15 ఇన్నింగ్స్‌ల్లో ఒక్క హాఫ్ సెంచరీ లేదు. కనీసం రెండో టీ20లోనైనా సూర్య సత్తా చాటాలి. తిలక్ వర్మ, అక్షర్ పటేల్, శివమ్ దూబేలు కూడా బ్యాట్ ఝులిపించాల్సి ఉంది. తొలి టీ20లో హార్దిక్ పాండ్యా మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చాడు. అతను అదే జోరు కొనసాగించాల్సి ఉంది. చివర్లో తనదైన శైలిలో ఫినిష్ ఇచ్చేందుకు జితేష్ సిద్ధంగా ఉన్నాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తికి తిరుగులేదు.జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లు కూడా సత్తా చాటుతున్నారు. ఈ క్రమంలోనే తుది జట్టులో మార్పులు జరిగే అవకాశం కనిపించడం లేదు. దాంతో హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, సంజూ శాంసన్, కుల్దీప్ యాదవ్‌లకు మరోసారి నిరాశే ఎదురవ్వనుంది.



**భారత్ తుది జట్టు(అంచనా)**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ/సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్/అర్ష్‌దీప్ సింగ్

**భారత టీ20 టీమ్**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ,సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్.



# రెండో స్థానానికి విరాట్ కోహ్లీ

## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ విడుదల

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా రిలీజ్ చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రెండో స్థానానికి దూసుకెళ్లాడు. రీసెంట్‌గా సౌతాఫ్రికా సిరీస్‌లో సత్తా చాటడంతో విరాట్ రెండు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం అతడు 773 రేటింగ్స్‌తో రెండో స్థానంలో ఉన్నాడు. భారత స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ అగ్రస్థానం నిలబెట్టుకున్నాడు. అతడు 781 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్ - 2 స్థానాల్లో టీమ్‌ఇండియా బ్యాటర్లే ఉండడం విశేషం.టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చేసిన భారత సీనియర్ బ్యాటర్లు కోహిత్, విరాట్ వన్డేల్లోనే కొనసాగుతున్నారు. 2027 వరల్డ్‌కప్‌లో ఆడడమే లక్ష్యంగా పెట్టుకున్న ఈ ఇద్దరు స్టార్లు ప్రస్తుతం అత్యుత్తమ ఫామ్ కనబరుస్తున్నారు. టీమ్‌ఇండియా ఆడిన గత రెండు సిరీస్‌ల్లో ఈ ఇద్దరే టాప్ స్కోరర్లుగా నిలిచారు. అక్టోబర్‌లో ఆసీస్ సిరీస్‌లో రోహిత్ శర్మ, ఇటీవల ముగిసిన సౌతాఫ్రికా సిరీస్‌లో విరాట్ కోహ్లీ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' లుగా నిలిచారు. దీంతో లేటెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్ 2 స్థానాల్లో కొనసాగుతున్నారు.అక్టోబర్ నెలలో ఆసీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ ఆకట్టుకున్నాడు. దాదాపు ఏడు నెలల తర్వాత ఈ సిరీస్‌తోనే ఇంటర్నేషనల్ క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చాడు. తొలి మ్యాచ్‌లో విఫలమైనా, తర్వాత రెండు వన్డేల్లోనూ హిట్‌మ్యాన్ తనదైన ఆటలో అలరించాడు. అడిలైడ్‌లో 73 పరుగులతో ఆకట్టుకున్న రోహిత్, సిడ్నీ వన్డేలో (121పరుగులు ) సెంచరీతో అదరగొట్టాడు. మొత్తం సిరీస్‌లో 202 పరుగులు బాదాడు.ఇటీవల ముగిసిన సౌతాఫ్రికా సిరీస్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడు. మూడు మ్యాచ్‌ల్లోనూ రాణించాడు. ఇందులో 2 సెంచరీలు, 1 హాఫ్ సెంచరీ ఉండడం విశేషం. 151 యావరేజ్‌తో విరాట్ 302 పరుగులు చేశాడు. దీంతో అతడికి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ దక్కింది. వన్డే కెరీర్‌లో విరాట్‌కు ఇది 12వ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్. ఈ క్రమంలో శ్రీలంక మాజీ క్రికెటర్ సనత్ జయసూర్య (11)ను అధిగమించాడు. ఈ లిస్ట్‌లో సచిన్ తెందూల్కర్ (15) తర్వాతి స్థానంలో కొనసాగుతున్నాడు.ఇక బౌలింగ్ విభాగంలో స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మూడు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. 655 రేటింగ్ పాయింట్లతో కుల్దీప్ వన్డే బౌలింగ్ ర్యాకింగ్స్‌లో ప్రస్తుతం మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. 710 రేటింగ్స్‌తో అఫ్గానిస్థాన్ బౌలర్ రషీద్ ఖాన్ టాప్‌లో ఉండగా, ఇంగ్లాండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ (670 రేటింగ్స్) రెండో ప్లేస్?లో ఉన్నారు. ఆల్‌రౌండర్ల జాబితాలో అఫ్గాన్ క్రికెటర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ (334 రేటింగ్స్) టాప్‌లో ఉన్నాడు.



# మహికా శర్మ వల్లే నేను రాణించాను

## టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా

తన ప్రియురాలు మహికా శర్మ వల్లే సౌతాఫ్రికాతో తొలి టీ20లో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చానని టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తెలిపాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా మంగళవారం కటక్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 101 పరుగుల భారీ తేడాతో సౌతాఫ్రికాను చిత్తు చేసింది. 176 పరుగుల లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా 74 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా(28 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 59 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు. బౌలింగ్‌లోనూ ఒక వికెట్ తీసి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. టాపార్డర్, మిడిలార్డర్ విఫలమైన వేళ అద్భుత బ్యాటింగ్‌తో జట్టుకు భారీ స్కోర్ అందించాడు. ఈ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్నాడు. ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న హార్దిక్ పాండ్యా.. సానుకూల దృక్పథమే తనను తిరిగి మైదానంలో అడుగు పెట్టేలా చేసిందని తెలిపాడు. 'గాయం తర్వాత నేను మరింత దృఢంగా తిరిగి వచ్చాను. గాయాలు మనల్ని మానసికంగా పరీక్షిస్తాయి. బలంగా నిలబడటం వల్లే నాలో మరింత ఆత్మవిశ్వాసం పెరిగింది. నా మీద నాకు చాలా నమ్మకం ఉంది. నిజానికి మనల్ని మనం కచ్చితంగా నమ్మాలి. మనమీద మనకే విశ్వాసం లేనప్పుడు ఇతరులు మనల్ని ఎలా నమ్ముతారు. మైదానంలో దిగిన ప్రతీ క్షణాన్ని, ఆటను ఆస్వాదించాలనుకున్నా. జనాలను ఆకట్టుకునేలా ఆడాలనుకోవడమే నాకు అసలైన ప్రేరణ. అలాగే నేను రాణించడానికి నా ప్రియురాలు కూడా ఓ కారణం. ఆమె నా జీవితంలోకి వచ్చిన తర్వాత చాలా మంచి జరిగింది.'అని హార్దిక్ పాండ్యా తన ప్రియురాలు మహికా శర్మ గురించి చెప్పుకొచ్చాడు.ముంబైలో కొందరు ఫొటోగ్రాఫర్లు మహికా శర్మను అసభ్యంగా ఫొటోలు తీయడంపై హార్దిక్ పాండ్యా ఆగ్రహం వ్యక్తం చేశాడు. మహిళలకు కనీస గౌరవం ఇవ్వాలని , ప్రతీ ఒక్కరికీ హద్దులుంటాయని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నాడు. మహికా శర్మ లోదుస్తులు కనిపించేలా ఫొటోలు, వీడియోలు తీయగా.. అవి నెట్టింట వైరల్‌గా మారాయి.



# గౌతమ్ గంభీర్‌పై షాహిద్ అఫ్రిది ఫైర్!

భారత క్రికెట్ జట్టులో వెటరన్ ఆటగాళ్ల కొనసాగింపుపై చర్చ జరుగుతున్న సమయంలో పాక్ ఆల్‌రౌండర్ షాహిద్ అఫ్రిది సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా సిరీస్‌లలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల అద్భుత ప్రదర్శన తర్వాత షాహిద్ అఫ్రిది వారిని 2027 ప్రపంచ కప్ వరకు జట్టులో కొనసాగించాలని గట్టిగా వాదించారు. ఈ నేపథ్యంలో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. భారత వన్డే ప్రణాళికలకు ఈ ఇద్దరూ చాలా కీలకమని అభిప్రాయపడ్డారు.టీమిండియా ఈ ఇద్దరు దిగ్గజాలను తెలివిగా ఉపయోగించుకోవాలని అఫ్రిది సూచించారు. బలహీన జట్లతో ఆడేటప్పుడు వారికి విశ్రాంతి ఇచ్చి కీలక సిరీస్‌లలో వారిని ఆడించాలని చెప్పారు. "విరాట్, రోహిత్ భారత బ్యాటింగ్ లైనప్‌కు వెన్నెముక అనే వాస్తవాన్ని అంగీకరించాలి. ఇటీవల వన్డే సిరీస్‌లలో వారు ఆడిన తీరు చూస్తే, వారు 2027 ప్రపంచ కప్ వరకు సులభంగా ఆడగలరని నమ్మకంగా చెప్పవచ్చు. మీరు ఈ ఇద్దరు స్టార్స్‌ను రక్షించుకోవాలి. భారతదేశం ఒక బలహీనమైన జట్టుతో ఆడుతున్నప్పుడు, కొత్త ఆటగాళ్లను ప్రయత్నించి, విరాట్, రోహిత్‌లకు విశ్రాంతి ఇవ్వవచ్చు." అని అఫ్రిది వ్యాఖ్యానించారు.గత కొన్నేళ్లుగా అఫ్రిది, గౌతమ్ గంభీర్‌ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ ఆల్‌రౌండర్ భారత హెడ్ కోచ్‌ను విమర్శించడానికి వెనుకాడలేదు. గంభీర్ సారథ్యంలో టీమిండియా మిశ్రమ ఫలితాలను చవిచూసింది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్‌ను గెలిచినప్పటికీ, టెస్టుల్లో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మరియు దక్షిణాఫ్రికా చేతుల్లో ఓటమిని ఎదుర్కొంది. "గౌతమ్ తన పదవీకాలాన్ని ప్రారంభించిన తీరు చూస్తే, తాను అనుకున్నది, తాను చెప్పింది మాత్రమే సరైనదని అతను భావించినట్లు అనిపించింది. కానీ కొంతకాలం తర్వాత, మీరు ఎల్లప్పుడూ సరైనవారు కారని నిరూపించబడింది." అని అఫ్రిది విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా అఫ్రిది వన్డేల్లో అత్యధిక సిక్సర్ల రికార్డును బద్దలు కొట్టినందుకు రోహిత్ శర్మను అభినందించారు. ఐపీఎల్ 2009లో డెక్కన్ ఛార్జర్స్ తరపున రోహిత్‌తో కలిసి ఆడిన అఫ్రిది, అప్పుడే రోహిత్ అంతర్జాతీయ క్రికెట్‌లో పెద్ద స్టార్ అవుతాడని తనకు తెలుసునని చెప్పారు. "రికార్డులు బద్దలు కొట్టడానికే ఉంటాయి, ఈ రికార్డు కూడా ఇప్పుడు మెరుగుపడింది. నేను ఎప్పుడూ ఇష్టపడే ఆటగాడు ఈ రికార్డును బద్దలు కొట్టినందుకు నేను సంతోషిస్తున్నాను." అని షాహిద్ అఫ్రిది పేర్కొన్నారు.

# ఆర్‌సీబీ షార్ట్‌లిస్ట్ సిద్ధం



డిఫెండింగ్ ఛాంపియన్‌లైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్, జోష్ హాజిల్‌వుడ్, కెప్టెన్ రజత్ పాటిదార్ వంటి స్టార్లతో కూడిన 17 మంది ఆటగాళ్ల స్థిరమైన కోర్‌తో ఇండియన్ ప్రీమియర్ లీగ్ మినీ-వేలంలోకి ప్రవేశిస్తోంది. ఛాంపియన్‌షిప్ హోదాను కాపాడుకోవడానికి చిన్నపాటి, నిర్దిష్టమైన ఖాళీలను భర్తీ చేయడమే వ్యూహంగా వేలంలోకి దిగనుంది. విదేశీ ఆల్ రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్, పేసర్ లుంగి ఎన్‌గిడిల విడుదలతో ఏర్పడిన ఎనిమిది ఖాళీలను (రెండు విదేశీ స్థానాలతో సహా) భర్తీ చేయడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం రూ. 16.40 కోట్లను ఖర్చు చేయనుంది. జోష్ హాజిల్‌వుడ్, నువాన్ తుషారాలతో పేస్ ఎటాక్‌లో డెప్త్ ఉన్నప్పటికీ, హాజిల్‌వుడ్ పనిభారం నిర్వహణ, తుషారాకు తగినంత అనుభవం లేకపోవడం వల్ల, వారితో భాగస్వామిగా ఉండటానికి లేదా రొటేట్ చేయడానికి అధిక ప్రభావం చూపే, ప్రపంచ స్థాయి పేస్ బౌలర్ అవసరం. ఇది అత్యంత కీలకమైన విదేశీ ప్లేయర్ అవసరాన్ని సూచిస్తుంది. ఢిల్లీ క్యాపిటల్స్ విడుదల చేసిన అన్రిచ్ నోర్జే ఇందుకు సరిగ్గా సరిపోతాడు. అతను పవర్ ప్లే, మిడిల్ ఓవర్లలో 145ం కిమీ/గం వేగంతోపాటు దూకుడును అందిస్తాడు. ఇది బెంగళూరులోని ఫ్లాట్ పిచ్‌లపై విలువైన ఆస్తిగా మారనుంది. దక్షిణాఫ్రికాకు చెందిన మరో ఆప్షన్ గెరాల్డ్ కోయెట్జీ (గుజరాత్ విడుదల చేసింది). అతను హాజిల్‌వుడ్‌కు దీర్ఘకాలిక బ్యాకప్‌గా పనిచేయడానికి విలువైన ఎంపిక. డెత్ ఓవర్లలో స్పెషలిస్ట్‌గా నిరూపించుకున్న ముస్తాఫిజుర్ రెహమాన్ ను తిరిగి తీసుకురావాలని కూడా భావించవచ్చు. టాప్-ఆర్డర్ పటిష్టంగా ఉంది. కానీ ఫ్రాంచైజీకి స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొని, మిడిల్ ఆర్డర్‌లో గేమ్‌లను ముగించగల నాణ్యమైన భారతీయ బ్యాటర్ అవసరం. పరిమిత విదేశీ స్లాట్‌లతో సౌలభ్యాన్ని అనుమతించడానికి ఇది కీలక దృష్టిగా మిగిలిపోయింది. వెంకటేష్ అయ్యర్ వారి ప్రధాన లక్ష్యం. అతను ఎడమచేతి వాటం పవర్, 3 లేదా 4వ స్థానంలో బ్యాటింగ్ చేసే సామర్థ్యం, ఉపయోగకరమైన పేస్ బౌలింగ్‌ను అందిస్తాడు. మరింత వాస్తవిక, బడ్జెట్‌కు అనుకూలమైన లక్ష్యం మహిపాల్ లోమ్రోర్. అతను మిడిల్ ఆర్డర్‌తోపాటు లెగ్-స్పిన్‌ను సంధించగల ఎడమచేతి వాటం భారతీయ ఆల్ రౌండర్. ఫ్రాంచైజీ పృథ్వీ షా వైపు కూడా చూడవచ్చు. కృనాల్ పాండ్యా, సుయాష్ శర్మల స్పిన్ ద్వయాన్ని అట్టిపెట్టుకున్నప్పటికీ, 2025లో నిజమైన, అధిక ప్రభావం చూపే వికెట్లు తీసే స్పిన్నర్ లేరు. దీనిని పరిష్కరించడానికి, వారు ఎలైట్ (అత్యుత్తమ) ఆప్షన్ కోసం ప్రయత్నిస్తారని భావిస్తున్నారు. రవి బిష్ణోయ్కి డిల్ ఓవర్లలో వికెట్లు తీసే ముప్పును ఎక్కువగా కలిగి ఉంటాడు. ఇది జట్టుకు భారీ అప్‌గ్రేడ్ అవుతుంది. వనిందు హసరంగా తో పునఃకలయిక కూడా సాధ్యమే. లియామ్ లివింగ్‌స్టోన్ విడుదలతో ఒక బహుముఖ విదేశీ బ్యాటింగ్ ఆల్ రౌండర్ కోసం చిన్న ఖాళీని మిగిల్చింది. మైఖేల్ బ్రేస్‌వెల్ ఈ అవసరానికి సరిగ్గా సరిపోతాడు. అతను మిడిల్ ఆర్డర్‌లో ఎడమచేతి వాటం బ్యాటింగ్, పొదుపుగా ఉండే ఆఫ్-స్పిన్‌ను అందిస్తాడు. దీని వలన అతను కృనాల్ పాండ్యాకు అనుబంధంగా ఉండటానికి అనువైన రొటేషనల్ ప్లేయర్‌గా మారుతాడు.

# వారణాసిలో యుగయుగాల చరిత్ర

## ఐదు అవతారాల్లో మహేశ్

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి కలయికలో రూపొందుతున్న పాన్ వరల్డ్ చిత్రం 'వారణాసి' మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇండియన్ సినిమా చరిత్రలోనే రికార్డు స్థాయి బ్డడెట్‌తో నిర్మాణం జరుపుకుంటున్న ఈ ప్రాజెక్ట్‌ను గ్లోబల్ ఆడియెన్స్‌కు చేరవేయాలనే లక్ష్యంతో రాజమౌళి ప్రతి ప్రమోషన్‌ను అత్యున్నత స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఇక ఇదిలా ఉంటే వారణాసికి సంబంధించిన మరో వార్త కూడా నెట్టింట వైరల్‌గా మారింది.చిత్రంలో మహేష్ ఏకంగా ఐదు అవతారాల్లో కనిపించబోతున్నాడని అంటున్నారు. సినిమాలో చాలా యుగాలు చూపించబోతున్న నేపథ్యంలో యుగానికి ఓ అవతారంలో మహేష్ కనిపిస్తాడా అని ముచ్చటించుకుంటున్నారు. గెటప్స్ ఏంటో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే . రాజమౌళి అయితే వీటిని ఇప్పట్లో రివీల్ చేసే అవకాశం అసలు లేదు. వారణాసిలో మహేష్ రెండు లుక్స్ లో కనిపించబోతున్నారనే క్లారిటీ ఇప్పటికే ఉంది. రుద్ర అనే పాత్రతో పాటు రాముడిగా కనిపించి మహేష్ అలరించనున్నాడు.ఇదే క్రమంలో తాజాగా సోషల్ మీడియాలో వెలుగుచూసిన కొన్ని ఫోటోలు భారీ హంగామా సృష్టించాయి. లాస్ వెగాస్‌లోని ప్రపంచ ప్రసిద్ధ స్పియర్ బాల్‌పై 'వారణాసి' గ్లింప్స్ ప్రదర్శించారన్న న్యూస్ విపరీతంగా వైరల్ అయింది. స్పియర్ బాల్‌పై మహేష్ బాబు విజువల్స్ తిరుగుతున్నట్లు కనిపించే ఆ ఫోటోలు నెట్టింట్లో వేగంగా స్ప్రెడ్ కావడంతో అందరు నిజమేనని నమ్మారు. కాని వాస్తవానికి అవి అసలు నిజం కావని తర్వాత తేలింది. ఆ ఫుటేజ్, ఫోటోలు అన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించినవి మాత్రమే అని పరిశీలనలో బయటపడింది. దీంతో చాలామంది అభిమానులు, నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే స్పియర్ బాల్‌పై ప్రమోషన్ చేయడం అసాధ్యమేమి కాదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ బ్రాండ్లు, సినిమాలు అక్కడ తమ కంటెంట్‌ను ప్రదర్శిస్తున్న దృష్ట్యా, సరైన మొత్తాన్ని చెల్లిస్తే 'వారణాసి' టీమ్ కూడా భవిష్యత్తులో అలాంటి గ్లోబల్ ప్రమోషన్ చేయవచ్చని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.



# అఖండ-2 విడుదలతో పలు సినిమాలు వాయిదా




టాలీవుడ్ మాస్ యాక్షన్ జానర్‌లో భారీ అంచనాలు సెట్ చేసిన నందమూరి బాలకృష్ణ తాజా చిత్రం 'అఖండ 2: తాండవం' 12 నుంచే ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా మాస్ ఎంటర్‌టైనర్ వాయిదా పడిన తర్వాత మరింత హైప్‌ను సొంతం చేసుకుంది. చివరకు డిసెంబర్ 11 రాత్రి ప్రీమియర్ షోలు, 12 నుంచి ఫుల్ ప్లెడ్జ్ రిలీజ్ అని అధికారికంగా ప్రకటించడంతో, ఇప్పటికే ఆ తేదీకి షెడ్యూల్ చేసుకున్న పలు చిత్రాల విడుదల తేదీలలో మార్పులు చేసుకోక తప్పలేదు. అఖండ 2 రిలీజ్ డేట్‌ను ప్రకటించే వరకు ఇతర సినిమాలన్నీ సస్పెన్స్‌లో పడిపోయాయి. అఖండ 2..డిసెంబర్ 12కా లేదంటే , క్రిస్మస్ సీజన్‌లో విడుదలవుతుందో తెలియక ఆ సమయంలో రిలీజ్‌కి సిద్ధమైన పలు సినిమాలు తమ విడుదల తేదీలను మార్చుకోవాలా లేదా అనే సందిగ్ధతలో ఉన్నాయి. ఆ సమయంలో, బాలయ్య సినిమాపై క్లారిటీ వచ్చిన వెంటనే కొన్ని నిర్మాణ సంస్థలు తమ ప్లాన్‌లను మార్చేశాయి. డిసెంబర్ 12న రావాల్సిన రోషన్ కనకాల-సందీప్ రాజ్ కాంబినేషన్ చిత్రం 'మోగ్లీ' ఒక రోజు వెనక్కి తగ్గి డిసెంబర్ 13కి మారింది. నందు నటించిన 'సైక్ సిద్ధార్థ్' అయితే ఏకంగా నూతన సంవత్సర కానుకగా జనవరి 1 న రిలీజ్‌కి సిద్ధమైంది.ఇక ఈ జాబితాలో సూపర్ స్టార్ రజినీకాంత్ చిత్రం కూడా చేరింది. రజినీకాంత్ పుట్టినరోజు సందర్భంగా తెలుగు స్టేట్స్‌లో శంకర్ దర్శకత్వంలో రూపొందిన సూపర్ హిట్ చిత్రం 'శివాజీ' ని రీరిలీజ్ చేయాలని అనుకున్నారు. కాని అఖండ 2 ప్రభావంతో ఆ చిత్రం కూడా వాయిదా పడింది. ఈ పరిణామాలు చూస్తుంటే మార్కెట్‌లో అఖండ 2 హవా ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. బాలయ్య-బోయపాటి కాంబో ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన నేపథ్యంతో ఈ సినిమా పై అపారమైన అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు ప్రశ్న ఒక్కటే వారం ఆలస్యంగా వస్తున్న అఖండ 2 ఈ భారీ హైప్‌ను నిలబెట్టుకుంటుందా? బాక్సాఫీస్ వద్ద అదే స్థాయి తాండవం చేస్తుందా? అన్నది మరో 24గంటల్లోనే తేలనుంది.




# త్రివిక్రమ్-వెంటకటేశ్ కాంబో

## ఆదర్శ కుటుంబం టైటిల్ ఖరారు

త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ కథానాయకుడిగా రూపొందుతున్న మూవీని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు 'ఆదర్శ కుటుంబం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'హౌస్ నం47 ' అనేది ఉప శీర్షిక. ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన తర్వాత దీనికి సంబంధించిన ఎన్నో పేర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. వాటికి చెక్ పెడుతూ ఈ టైటిల్‌ను అధికారికంగా ప్రకటించారు. అలాగే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ బుధవారం నుంచి ప్రారంభమైనట్లు తెలుపుతూ వెంకటేశ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా పంచుకున్నారు. వచ్చే ఏడాది వేసవిలో దీన్ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. తాజాగా పంచుకున్న ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో వెంకటేశ్ సింపుల్‌లుక్‌లో మధ్యతరగతి వ్యక్తిగా ఆకట్టుకుంటున్నారు. సంచలన విజయం సాధించిన 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత వెంకటేశ్ సోలోగా నటిస్తున్న సినిమా ఇదే. వెంకటేశ్ కథానాయకుడిగా ఇదివరకు వచ్చిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్‌ని అందించారు. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. త్రివిక్రమ్ గత చిత్రాల్లాగే ఇందులోనూ ఇద్దరు నాయికలకు అవకాశమున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఆ పాత్రల కోసం త్రిష, నిధి అగర్వాల్‌తో పాటు రుక్మిణీ వసంత్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం బలంగా వినిపిస్తోంది. దీనితో పాటు వెంకటేశ్ వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. చిరంజీవి-అనిల్ రావిపూడి కాంబోలో రానున్న 'మన శంకర వరప్రసాద్'లో అతిథి పాత్రలో కనిపించనున్నారు. అలాగే 'దృశ్యం -3'తో మరోసారి థ్రిల్ పంచనున్నారు.

# సినిమా నిర్మాణం ఎవరి ఇష్టం వారిదే

## అన్నగారు ప్రచార కార్యక్రమంలో కార్తీ



సినిమాను తెరకెక్కించడంలో ఎలాంటి రూల్స్ లేవని నటుడు కార్తి అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అన్నగారు వస్తారు' నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించగా, డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా కార్తి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.సినిమాను ఇలానే తీయాలి అని రూల్స్ ఉండవు. మనకు నచ్చినట్లు ప్రేక్షకులకు నచ్చేవిధంగా తెరకెక్కించవచ్చు. ఈ విషయంలో ఎవరి వ్యక్తిగత నిర్ణయం వారిది. ఎవరికి నచ్చినట్లు వాళ్లు రూపొందిస్తారు. ఈ విషయంలో ఎవరూ ఎవరికీ నేర్పించలేరు. మనం చిన్నప్పటి నుంచి చూసిన సినిమాల ప్రభావం మనపై ఎక్కువగా ఉంటుంది. మంచి చిత్రాలు రూపొందిస్తే ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరణ చూపిస్తారు. 'అన్నగారు వస్తారు'లో మంచి ఫైటింగ్ సీన్స్ ఉన్నాయి. అవి సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని చెప్పారు. ఇక తాను ఇండస్ట్రీకి రావడానికి ముందు అమెరికాలో వర్క్ చేసినట్లు కార్తి తెలిపారు. 'నేను అమెరికాలో మూడు సంవత్సరాలు చదువుకున్నాను. అక్కడ పార్ట్‌టైమ్ ఉద్యోగం చేసి ఇక్కడకు వచ్చాను. నేను చదువు మానేసి సినిమాల్లోకి వెళ్తాను అని చెప్పగానే అక్కడి వాళ్లందరూ షాక్ అయ్యారు. నువ్వు ఇంత మంచి స్టూడెంట్‌వి సినిమాల్లోకి ఎందుకు వెళ్లడం అన్నారు. ఆ రంగానికి వెళ్లకు కెరీర్ మొత్తం పాడైపోతుంది అన్నారు. నేను ఇండస్ట్రీకి రావడానికి మా కుటుంబం చాలా సపోర్ట్ చేసింది' అని వెల్లడించారు.



# 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' రెండో సీజన్ రెడీ

భారత స్వాతంత్య్ర పోరాటం, దేశ విభజన నాటి చారిత్రక ఘట్టాలను కళ్లకు కట్టినట్లు చూపించిన ప్రముఖ వెబ్ సిరీస్ 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' తన రెండో సీజన్‌తో రాబోతుంది. నిఖిల్ అద్వానీ దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్ ప్రముఖ రచయితలు డొమినిక్ లాపియర్, లారీ కాలిన్స్ రాసిన ప్రసిద్ధ పుస్తకం 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' ఆధారంగా రాబోతుంది. తాజాగా ఈ దీనికి సంబంధించిన ట్రైలర్‌తో పాటు స్ట్రీమింగ్ తేదీని చిత్రబృందం విడుదల చేసింది. రెండో సీజన్‌ని జనవరి 9 నుంచి ప్రముఖ ఓటీటీ సోనిలివ్ వేదికగా స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. రెండో సీజన్ ట్రైలర్ చూస్తుంటే.. స్వాతంత్య్రం వచ్చిన వెంటనే దేశంలో చోటు చేసుకున్న కీలక పరిణామాలను ఈ సిరీస్ ప్రస్తావించనుంది. స్వాతంత్ర్యానంతరం భారత్ ఎదుర్కొన్న పెను సవాళ్లు, దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకురావడానికి జరిగిన భారీ పోరాటంపై దృష్టి సారించింది. ముఖ్యంగా, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి మహానాయకులు అప్పటికింకా భారతదేశంలో భాగంగా లేని రాచరిక సంస్థానాలను ఏ విధంగా విలీనం చేశారు. అలాగే కీలకమైన కలకత్తాను పాకిస్థాన్‌లో కలపకుండా ఎలా అడ్డుకున్నారు. చారిత్రక నగరం అయిన లాహోర్‌ని ఎలా వదులుకున్నారు అనేది ఇందులో ఆసక్తికరంగా సాగింది. మొదటి సీజన్ భారీ విజయం అందుకున్న నేపథ్యంలో దేశ నిర్మాణంలో మన నాయకులు పడిన శ్రమను తెలుసుకోవాలనుకునే చరిత్ర అభిమానుల్లో సీజన్ 2 పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
11 డిసెంబర్ 2025


# కల్తీ మద్యం కేసులో టీడీపీ నేత జయ చంద్రా రెడ్డి పీఏ అరెస్ట్

- **రెండు నెలలుగా పోలీసులకు చిక్కకుండా ముప్ప తెప్పలు పెట్టిన అక్రమ నకిలీ మద్యం తయారీ ముద్దాయి అరెస్ట్..!**



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 10:** అన్నమయ్య జిల్లా :–: ములకలచెరువు లో ఇటీవల నకిలీ మద్యం తయారీ డంపు బయటపడటం విషయం తెలిసిందే. ఈ ఘటన ఉమ్మడి రాష్ట్రాల్లో (ఆంధ్ర, తెలంగాణ) లలో పెను సంచలనం సృష్టించింది. ఈ నకిలీ మద్యం తయారీ డంపు బయటపడగానే సూత్ర, పాత్ర దారులు తంబళ్లపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జు దాసరపల్లి జయ చంద్రారెడ్డి, ఆయన బావమర్ది మంత్రి గిరిధర్ రెడ్డి దేశాన్ని విడిచి విదేశాలకు పారిపోయారు. ఈ నకిలీ మద్యం తయారీ కేసు లో ప్రధానమైన నిందితులుగా ఈ ఇద్దరినీ ఎక్సైజ్ శాఖ పరిగణించింది. కానీ వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వీళ్లేమో విదేశాల్లో మస్త్ ఎంజాయ్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వీరిని పట్టుకునే ప్రయత్నం చేయకపోవడంతో ప్రజలు మండిపడుతున్నారు. వీళ్లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదో. ఒకవేళ వీరిని అరెస్ట్ ఎక్కడ మరింత మంది టీడీపీ నేతల పేర్లు బయటొచ్చి కూటమి ప్రభుత్వం పరువు పోతుందేమోనని అందుకే వీరిని అరెస్ట్ చేయటం లేదనే వాదన గట్టిగా వినిపిస్తోంది. ఒక వేళ వీళ్ళు దొరికితే టీడీపీ వాళ్ల గుట్టు ఎక్కడ రట్టవుతుందోనని భావిస్తునందుకే విరిపై చర్యలు తీసుకోవడం లేదనే వాదన వినిపిస్తోంది. వీళ్లే కాకుండా వీరి వద్ద పనిచేసే వారిని కూడా చిక్కకుండా మూడు నెలలుగా సంబంధిత పోలీస్ శాఖ అధికారులకు మరియు సివిల్ శాఖ అధికారులకు ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాపించారు. కానీ ఎట్టకేలకు పాపం పండి మంగళవారం దాసరపల్లి జయచంద్రారెడ్డి పి ఏ గా వ్యవహరిస్తున్న రాజేష్ వ్యక్తిగత లాయర్ తో హైకోర్టు లో ముందస్తు బెయిల్ కొరకు విజయవాడకు వెళ్తుండగా మార్గమధ్యంలో పోలీసులు వాహనాలను ఆపి విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. పోలీసులను చూసి దాక్కునే ప్రయత్నం చేశాడు. అనుమానించిన పోలీసులు అతని పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి విచారించారు. దీంతో గుట్టురట్టయింది. ఈ సందర్భంగా పోలీసులు మీడియాకు వెల్లడిస్తూ ములకలచెరువు కల్తీ మద్యం తయారీ కేసులో తంబళ్లపల్లి టీడీపీ మాజీ ఇంచార్జు, పార్టీ బహిష్కృత నేత దాసరపల్లి జయచంద్రారెడ్డి పి.ఎ A.5 ముద్దాయిగా ఉన్న రాజేష్ అనే యువకుడిని పోలీసులు నిర్వహిస్తున్న సోదాల్లో భాగంగా పట్టుకున్నామని ఆ యువకుడిని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి విచారించడంతో బయటపెట్టాడని దీంతో చెరువు పోలీసులకు సమాచారమిచ్చి వారి సంరక్షణలో తంబళ్లపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి ఎదుట హాజరు పరచడం జరిగింది. న్యాయాధికారి రాజేష్ కు 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. అనంతరం నిందితుడిని ఎక్సైజ్ శాఖ అధికారులు మదనపల్లి సబ్ జైలుకు తరలించారు. ఈ యువకుడిని విచారిస్తే తంబళ్లపల్లి టీడీపీ బహిష్కృత నేత దాసరపల్లి జయచంద్రా రెడ్డి, ప్రధాన నిందితుడు A1 ముద్దాయి జనార్ధన్ రావు మైత్రి బంధం జరిపిన లావాదేవీలు బయటొచ్చే అవకాశముంది..

# "నేటి సాక్షి పత్రిక" కథనానికి స్పందించిన వర్సిటీ అధికార యంత్రాంగం

- **పాపం పండింది..**
- **ఇద్దరూ ప్రొఫెసర్లు అరెస్ట్..**





**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 10:** అన్నమయ్య జిల్లా :–: "నేటి సాక్షి పత్రికలో " వచ్చిన కథనానికి స్పందించిన వర్సిటీ అధికార యంత్రాంగం ఇద్దరి ప్రొఫెసర్ల పై చర్యలు తీసుకుంది. తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో విద్యార్థినిపై లైంగిక దాడి కేసులో ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లను అరెస్టు చేశారు. లైంగిక దాడికి పాల్పడ్డ డాక్టర్ లక్ష్మణ్ కుమార్‌తో పాటు అతనికి సహకరించిన ఎ.శేఖర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకెళ్తే తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఒడిశా రాష్ట్రానికి చెందిన ఓ యువతి (27) ఇదే కాలేజీ లో బీఈడీ ఫస్టియర్ చదువుతోంది. ఆమెపై వర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ్ కుమార్ కన్నేశాడు. విద్యార్థినీని ప్రలోభపెట్టి తన కార్యాలయంలోనే లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ సమయంలో మరో ప్రొఫెసర్ డాక్టర్ ఏ.శేఖర్ రెడ్డి ఫొటోలు, వీడియోలు తీశాడు. వాటిని సోషల్ మీడియాలో పెడతానని విద్యార్థినిని బెదిరించి లైంగికంగా వేధించాడు. ఈ ఇద్దరి ప్రొఫెసర్ల నిర్వాకంతో ఆ యువతీ గర్భం దాల్చింది. ఆపై కూడా ఈ ఇద్దరు ప్రొఫెసర్ల వేధింపులు తట్టుకోలేని విద్యార్థినీ వర్సిటీ అధికారులకు ఫిర్యాదు చేసి తన స్వగ్రామానికి వెళ్లి పోయింది. పలు పత్రికల్లో వచ్చిన కథనానికి స్పందించిన వర్సిటీ అధికారులు ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్నారు. అనంతరం వర్సిటీ అధికారులు అంతర్గత విచారణ కమిటీని నియమించి నిజానిజాలు రాబట్టి నిగ్గు తేల్చి ప్రొపొసర్ డాక్టర్ లక్ష్మణ్‌కుమార్‌ను సస్పెండ్ చేశారు. అనంతరం దీనిపై వర్సిటీ ఇంచార్జు రిజిస్ట్రార్ రజినీకాంత్ శుక్లా తిరుపతి పడమర పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు జరిపారు. సీఐ మురళీ మోహన్ ఆధ్వర్యంలోని ఓ బృందం బాధితురాలి స్వగ్రామానికి వెళ్లి ఆమె వాంగ్మూలాన్ని రికార్డు చేసింది. బాధితురాలి నుంచి ఫిర్యాదును తీసుకుని ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లను అరెస్టు చేశారు..

# వాహనదారులకు అదుతే అవకాశం..!

- **అదనపు చర్యలు లేకుండా పెండింగ్ ఈ - చలాన్లు చెల్లించండి.. ధీరజ్ కునుబిల్లి**



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 10 :** అన్నమయ్య జిల్లా :–: జిల్లా వాహన దారులకు ఒక ముఖ్య గమనిక అందిస్తున్నామని గౌరవ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల డిసెంబర్ 13వ తారీకున శనివారం నాడు జరగబోయే జాతీయ మెగా లోక్ అదాలత్ లో పెండింగ్‌లో ఉన్న ఈ - చలాన్లను చెల్లించడానికి ప్రభుత్వం ఒక సువరా వకాశాన్ని కల్పిస్తున్నామని ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా, వాహనదారులు తమ వాహనాలపై ఉన్న పెండింగ్ ఈ - చలాన్ల విషయంలో ఎటువంటి అదనపు చర్యలు లేకుండా, కేవలం అసలు మొత్తాన్ని మాత్రమే చెల్లించి, క్లియర్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని ఈ అవకాశాన్ని చలాన్ దారులు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని గతంలో లేని విధంగా వస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్క వాహనదారుడు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "పెండింగ్ చలాన్లు కలిగిన వాహనదారులు ఈ లోక్ అదాలత్ ద్వారా తమ భారాలను తగ్గించుకోవచ్చని పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించి, ప్రజలకు ఉపశమనం కల్పించాలనే ఉన్నత లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని కావున అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, చలాన్లను తక్షణమే చెల్లించాలని జిల్లా ఎస్పీ కోరారు. మీ వాహనాలపై ఉన్న పెండింగ్ ఈ - చలాన్ల వివరాలు తెలుసుకోవడానికి కేంద్ర ప్రభుత్వ వెబ్ సైట్ https://echallan.parivahan.gov.in ను సందర్శించాలని సమయం మించక ముందే ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని చట్టాన్ని గౌరవించే పౌరులుగా సహకరించాలని అన్నమయ్య జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు..

# ప్రశాంతంగా ముగిసిన ఎస్టీయూ సమావేశం





- **ఎస్టీయూ అధ్యక్షుడిగా ఖాదర్ వలీ, మండల ప్రధాన కార్యదర్శి గా జయరాం రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక..**

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 10:** అన్నమయ్య జిల్లా :–: స్థానిక నియోజకవర్గ పరిధిలోని ములకలచెరువు మండల కేంద్రమైన స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో బుధవారం ఎస్టీయూ సభ్యుల సమక్షంలో సమావేశం సజావుగా జరిగింది. ఈ సందర్భంగా సభ్యుల మద్దతుతో ములకలచెరువు మండల ఎస్టీయూ అధ్యక్షుడిగా ఖాదర్ వలీ, మండల ప్రధాన కార్యదర్శిగా జయరాం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వీరి ఎన్నిక పట్ల ఎస్టీయూ అధ్యక్షులు అమరనాథ్ రెడ్డి, శ్రీరాములు, ఖాదర్ వలి, నౌషాద్, ప్రభాకర్ రెడ్డి, గంగాద్రి, రాజారెడ్డి, శ్రీనివాసులు, ఉమ్మడి రమణ, రహంతుల్లా, కృష్ణారెడ్డి, మల్లికార్జున, భాస్కర్ రెడ్డి, రామకృష్ణ, మంజులమ్మ, శ్రీనివాసులు, కొట్టాల రాజ రెడ్డి లు హర్షం వ్యక్తం చేశారు. మరి కొంత మంది వివిధ కేటగిరీలో ఎన్నికైన వారికి కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేడు నెలలు గడిచినా ఇప్పటి వరకు ఒకే ఒక డి.ఏ మంజూరు చేసిన నేపథ్యంలో, పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలు పన్నెండో వేతన సంఘం చైర్మన్ నియామకం, ముప్పై శాతం మధ్యంతర భృతి, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన సుమారు ముప్పై వేల కోట్ల ఆర్థిక బకాయిల విడుదల, ఉమ్మడి సేవా నియమావళి అమలు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు గ్రాట్యుటీ మంజూరు, పి.ఎఫ్ మరియు ఏ.పీ.జి.ఎల్.ఐ రుణాల మంజూరు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి, సంక్రాంతి పండుగకు ముందుగా సమస్యలు పరిష్కరించుకోలేని పరిస్థితిలో భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకున్నట్లు అమరనాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు అమరనాథ రెడ్డి, రాజారెడ్డి, శ్రీరాములు, కృష్ణా రెడ్డి, నౌషాద్, మల్లికార్జున, భాస్కర్ రెడ్డి, రామాంజులు, ఈశ్వరయ్య, శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు..

# నారా సుహాసిని అనారోగ్యంతో మృతి

**నారా సుహాసిని పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చంద్రగిరి :** చంద్రగిరి మండలం నారావారిపల్లి గ్రామానికి చెందిన నారా ప్రశాంత్ తల్లి నారా సుహాసిని మృతి చెందిన విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని గారు వారితో కలిసి ఆమె పార్థివదేహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పూర్తి ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్-అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జెడ్పీ సీఈవో గౌతంరెడ్డి, కోరుట్ల-మెట్పల్లి ఆర్డీవోలు జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి**



**నేటి సాక్షి - జగిత్యాల (పూరెళ్ల బాపు) :** బుధవారం రోజున మేడిపల్లి, కథలాపూర్, మల్లాపూర్ మరియు ఇబ్రహీంపట్నం మండలాల్లో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, సిబ్బంది బాధ్యతల పంపిణీ, లాజిస్టిక్స్ ఎన్నికల మెటీరియల్ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ పరిశీలనలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జెడ్పీ సీఈవో గౌతంరెడ్డి, కోరుట్ల–మెట్పల్లి ఆర్డీవోలు జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కె రాజయ్య ఎన్నిక



**నేటి సాక్షి (జిన్నారం) :** డిసెంబర్ 7, 8, 9 తేదీలలో మెదక్ పట్టణంలో జరిగిన సిఐటియు రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కె రాజయ్య ను ఎన్నుకోవడం జరిగింది. వరుసగా ఐదు మహాసభలోను రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎనిక కావడం జరిగింది. ఈ సందర్భంగా కే రాజయ్య మాట్లాడుతూ రాబోయే కాలంలో కార్మికుల సమస్యలపై పోరాటాలు ఉదృతం చేస్తామని ఆయన అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతాంనని ఆయన తెలిపారు. పాలకులు తెచ్చే కార్మిక వ్యతిరేక విధానాలపై, కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారికి అండగా ఉంటామని తెలియజేశాం

# టీటీడీలో బయటపడ్డ మరో భారీ కుంభకోణం..!




- **ఏకంగా శ్రీవారికే పంగనామాలు..**
- **నకిలీ పట్టు వస్త్రాల పేరుతో రూ.55 కోట్ల మోసం..**

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 10 :** అన్నమయ్య జిల్లా :-: కోట్లాది మంది భక్తులకు కొంగు బంగారంగా కొలువబడుతూ శ్రీ మహా విష్ణువు ప్రతిరూపంగా భావించే కలియుగ వైకుంఠ నాథుడు శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువుతీరిన తిరుమల శ్రీవారి ఆలయంలో వరుసగా బయటపడుతున్న అక్రమాలు మరియు స్కామ్‌లు భక్తులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. ఇప్పటికే లడ్డు తయారీలో జరిగిన అక్రమాలపై చర్చ జరుగుతుండగా తాజాగా మరో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారిని మోసం చేస్తూ, ప్రముఖులకు వేద ఆశీర్వచనం అందించే సమయంలో ఇచ్చే పట్టువస్త్రాల సారిగ దుపట్టా (అంగ వస్త్రాలు) కొనుగోలులో భారీ మోసం జరిగినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) విజిలెన్స్ విభాగం గుర్తించింది. ఈ అక్రమాల తీరుతెన్నులు శ్రీవారి ఖజానాకు జరిగిన నష్టాన్ని స్పష్టం చేస్తున్నాయి. గత పదేళ్లుగా స్వఛమైన పట్టుకు బదులుగా నకిలీ వస్త్రాలను సరఫరా చేసి టీటీడీ ఖజానాకు గండి కొట్టి ఏకంగా శ్రీవారికే పంగనామం పెట్టారు. టీటీడీ విజిలెన్స్ నివేదిక ప్రకారం నగరికి చెందిన వీఆర్ఎస్ ఎక్స్‌పోర్ట్స్ అనే సంస్థ, నాసిరకం వస్త్రాలను పట్టువస్త్రాలుగా అంటగట్టింది. వాస్తవానికి రూ. 100 కూడా విలువ చేయని పాలిస్టర్ క్లాత్‌ను పట్టు అని చెప్పి, ఏకంగా రూ. 1400కు టీటీడీకి సరఫరా చేసినట్లు విజిలెన్స్ బృందం నిగ్గు తేల్చింది. ఈ మోసం 2015 నుంచి 2025 మధ్య దాదాపు పది సంవత్సరాల కాలంలో జరిగిందని, దీని ద్వారా శ్రీవారి ఖజానా నుంచి సుమారు రూ. 54 కోట్లు దోచుకున్నట్లు టీటీడీ బోర్డుకు నివేదించింది. ఈ తరహా నిస్సిగ్గు మోసం, పవిత్రమైన ఆలయ వ్యవస్థలో పారదర్శకత లేకపోవడాన్ని, మరియు కొనుగోలు ప్రక్రియలో ఉన్న లోపాలను తీవ్రంగా ఎత్తిచూపుతోంది. ప్రముఖులకు ఇచ్చే గౌరవ వస్త్రాల్లో కూడా కల్తీ చేయడమనేది భక్తుల మనోభావాలను దెబ్బతీసే అంశం. సారిగ దుపట్టా స్కాంతో పాటు, తిరుమలలో వినియోగించే కల్తీ నెయ్యి అంశం కూడా గతంలో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆలయ నిత్య కైంకర్యాలు, స్వామివారికి సమర్పించే నైవేద్యాలు, మరియు లడ్డూల తయారీలో అత్యుత్తమ నాణ్యత గల నెయ్యిని మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుంది. కానీ ఈ నెయ్యి కొనుగోలు మరియు సరఫరాలో కూడా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా కల్తీ నెయ్యిని వాడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ రెండు అంశాలు ఒకటి ప్రముఖులకు ఇచ్చే వస్త్రాల్లో మోసం, రెండోది స్వామివారి కైంకర్యాల్లో వాడే పదార్థంలో నాణ్యత లోపం తిరుమలలోని పరిపాలనా వ్యవస్థలో అత్యవసరంగా సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి. టీటీడీ బోర్డు ఈ స్కామ్‌లపై తక్షణమే కఠిన చర్యలు తీసుకొని, దోషులను శిక్షించి, పారదర్శకతను పునరుద్ధరించాలని శ్రీవారి భక్తులు కోరుకుంటున్నారు. వస్త్రంలో ఉపయోగించే వార్ప్, వెఫ్ట్ రెండూ 20/22 డెనియర్ ఫిలేచర్ సిల్క్‌ను కలిగి ఉండాలి. బంగారం, వెండి లేని 'టెస్టెడ్ జరీ'ని మాత్రమే వాడాలి. ప్రతి అంగుళానికి 100 ఎండ్స్, 80 పిక్స్ ఉండాలి. వస్త్రం వెడల్పు 1 మీటర్, పొడవు 2.3 మీటర్లు ఉండాలి. మధ్యలో "ఓం నమో వేంకటేశాయ" అని తెలుగు, సంస్కృతంలో ముద్రించి ఉండాలి. అలాగే శంఖు, చక్రం, నామం చిహ్నాలు ఉండాలి. మొత్తం బరువు 180 గ్రాములు ఉండగా, అందులో కనీసం 110 గ్రాములు శుద్ధి చేసిన పట్టు ఉండాలి. కానీ, సరఫరాదారులు ఈ నిబంధనలన్నింటినీ తుంగలో తొక్కినట్లు గుర్తించారు.

# మీ సదా సేవలో ఉంటాను సర్పంచ్ గా గెలిపించండి

**గ్రామ పలు అభివృద్ధి పనులు కొరకై పాటు పడుతా గాలి పెల్లి భారతి మహేష్**



**నేటి సాక్షి విలేకరి బుగ్గారం: డిసెంబరు 10 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూర్ గ్రామంలో సర్పంచ్ పోటీలో పాల్గొన్న అటువంటి అభ్యర్థి గాలి పెల్లి భారతి మహేష్ నన్ను అధిక మెజార్టీతో గెలిపిస్తే ప్రభుత్వం నుండి మన గ్రామ పలు అభివృద్ధి కొరకు పాటుపడతానంటూ తెలిపారు. గత ప్రభుత్వంలో ఎంపిటిసిగా ఉన్నటువంట మా భర్త మహేష్ ఉన్న సమయములో 25 లక్షలు ఫండ్స్ తో ఐదు చోట్ల సిసి రోడ్లు 10 లక్షల ఫండ్స్ తో రెండు చోట్ల డ్రైనేజీలు నిరుపేద కుటుంబాలకు పెళ్లిళ్ల ఆర్థిక సహాయాలు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ పథకాలు 23 లక్షలతో సంఘ భవనాలు పద్మశాలి మరియు కాపు సంఘ భవనం అంగన్వాడి భవనం, ఒక కోటి రూపాయలతో స్కూల్ నిర్మాణ స్థలం కొనుగోలు పేదవారికి ఆర్థిక సహాయాలు ఇలాంటి చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు మన మద్దునూర్ గ్రామం ప్రజలకు చేయడం జరిగింది. కాబట్టి మమ్మల్ని గుర్తించి నన్ను సర్పంచుగా గెలిపిస్తేఇలాంటి మరెన్నో పథకాల్లో ముందుకెళ్లి చేపిస్తానని హామీ ఇస్తున్నానని తెలిపారు.

# ఏపీ ఎలక్ట్రిసిటీ యూనియన్ 327 డిస్కం ప్రధాన కార్యదర్శిగా మురళీధర్

**డిస్కం సర్వసభ్యసమావేశం లో ఏకగ్రీవం**




**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 10 :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ యూనియన్ 327 డిస్కం ప్రధాన కార్యదర్శిగా ఆర్ మురళీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని దిగువపల్లి పంచాయతీ భవాని నగర్ లో జరిగిన డిస్కం సర్వసభ్య సమావేశం లో ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి రాష్ట్ర సెక్రటరీ జనరల్ రాఘవరెడ్డి డిస్కం అధ్యక్షుడు రాఘవేంద్ర ప్రసాద్ ల ఆధ్వర్యంలో ఎన్నికల పరిశీలకులు వెంకటేశ్వరరావు ల సమక్షంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించారు ఇందులో భాగంగా డిస్కం పరిధిలో గల కర్నూలు జిల్లా కు చెందిన లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షుడిగా, కోశాధికారిగా నెల్లూరు జిల్లా కు చెందిన గోపీనాథ్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా అనంతపురం కు చెందిన ప్రహ్లాదాచారి, ఉపాధ్యక్షులు గా కడప జిల్లా కు వెంకటా చలపతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి ప్రసంగిస్తూ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు అహర్నిశలు చేస్తున్నట్లు వివరించారు, నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు సైతం వారికి అందుబాటులో ఉండి మరిన్ని కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు సంఘం కట్టుబాట్లకు కట్టుబడి ఉండి కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ఇటు సంస్థ అటు ప్రభుత్వం లో ఎవరికైనా ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించాలన్నారు.అనంతరం సంఘం విధివిధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కరరావు డిస్కం రీజనల్ డివిజనల్ లకు సంబంధించిన నాయకులు పాల్గొన్నారు,కాగా పలువురు ట్రాన్స్కో కార్మికులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రికల్ యూనియన్ లో చేరారు, వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.


# పిసిసి జనరల్ సెక్రెటరీ గోవిందరావు ప్రత్యేక పూజలు

**శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో**



**నేటి సాక్షి శంకర్‌పల్లి: డిసెంబర్ 10:** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో బుధవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గోవిందరావు కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు స్వామి, చైర్మన్ గోపాల్ రెడ్డి, అన్నదాన కమిటీ చైర్మెన్ దర్శన్ గౌడ్, అర్చకులు సాయిశివ వారిని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.

# రెడ్ బుక్ రాజ్యాంగం రాజ్యమేలుతోంది




- **రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడవడం లేదు**
- **వైయస్ ఆర్ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు చైతన్యది అక్రమ అరెస్టు**
- **ఫీజు బకాయిలు చెల్లించే వరకు మా పోరాటం ఆగదు**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** రాష్ట్రంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం అమలవడం లేదని... లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం రాజ్యమేలుతోందని వైయస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉప్పా అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి మండిపడ్డారు. తుమ్మలగుంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... వైయస్సార్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు చైతన్యది అక్రమ అరెస్టు అని, ఇలాంటి అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని తేల్చిచెప్పారు. ఫీజులు చెల్లించాలని అడిగితే పోలీసులతో పిడిగుద్దులు, అక్రమ అరెస్టులు చేయిస్తూ... ఫాసిస్ట్ పాలన సాగిస్తున్న చంద్రబాబుకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

**-విద్యార్థులపై పోలీసుల కర్కశత్వం..-**

పెండింగ్ లో ఉన్న రూ.7,800 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్పులు తక్షణమే విడుదల చేయాలని ఓబుల్ రెడ్డి డిమాండ్ చేశారు చంద్రగిరి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెంగల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో నడుస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగం-వైయస్సార్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు, ఇతర విద్యార్థులను అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గం. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడవడం లేదు. రెడ్ బుక్ రాజ్యాంగం రాజ్యమేలుతుంది. మా విద్యార్థి విభాగం నాయకులు ఏం తప్పు చేశారు? అధికారం చేపట్టి 18 నెలలు కావస్తున్నా.. ప్రభుత్వం తాను బకాయిపడ్డ ఫీజులు చెల్లించాలనడం తప్పా? రూ. 2.50 లక్షల కోట్లు అప్పు-అయినా చెల్లించని ఫీజు బకాయిలు దాదాపు రూ. 2.50 లక్షల కోట్లు అప్పు చేసిన కూటమి ప్రభుత్వం.. విద్యార్థుల ఫీజు బకాయిలు.. రూ. 7800 కోట్లు చెల్లించలేరా?

**అరెస్టులతో విద్యార్థి ఉద్యమం ఆగదు..**

మా నేతలను అరెస్టు చేసినా ఈ ఉద్యమం ఆగదు. మీరెంత అణిచివేయాలని చూసినా... రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తాం. మీ ప్రభుత్వ పతనం తప్పదు. ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకుండా, ఫీజులివ్వాలని కోరిన విద్యార్థి సంఘాల నేతలను జైలుకు పంపించిన నీచమైన సంస్కృతి కూటమి ప్రభుత్వానిదే. స్టేషన్ బెయిలిచ్చే కేసుల్లోనూ అరెస్టు చేశారు. వైయస్.జగన్ రూ.4,200 కోట్లు ఫీజు బకాయిలు పెట్టారని నారా లోకేష్ దుష్ప్రచారం చేశారు. ఇది ముమ్మాటికీ తప్పు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించే వరకు మా పోరాటం ఆగదు. అరెస్టు ద్వారా ఉద్యమాన్ని ఆపలేరు అని చెంగల్ రెడ్డి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్వీ యూనివర్సిటీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ వివిధ మండల అధ్యక్షులు వినోద్ కుమార్,యశ్వంత్ రెడ్డి,శేష రెడ్డి.విద్యార్థి నాయకుడు ముని తదితరులు పాల్గొన్నారు

# చదువుల ఒత్తిడి భరించలేకనే..ఆత్మహత్యాయత్నం..!

- **చదువుల ఒత్తిడి భరించలేకనే..మహీధర్‌రెడ్డి ఆత్మహత్యాయత్నం..!**
- **నాలుగవ అంతస్తు నుంచి ఎలా దిగుతారు ? ఎలా ఎక్కుతారు ?**
- **అర్ధరాత్రి అన్నం కోసం బయటకు వెళ్లారంటే అర్థం ఏమిటి ?**
- **మీరు అన్నం పెట్టడం లేదనా..? ఆ అన్నం బాగలేదనా ?**
- **ఈ ప్రశ్నలకు నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం సమాధానం చెప్పాలి**
- **వైయస్ ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి..**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చదువుల ఒత్తిడిని భరించలేకనే మహీధర్‌రెడ్డి అనే యువకుడు ఆత్మహత్యాయత్నంకు పాల్పడితే ఆ విషయం పక్కదారి పట్టించి అర్ధరాత్రి ఆ పిల్లాడు అన్నం కోసం దొంగ దారిలో బయటకు వెళ్లే ప్రయత్నం చేసి కింద పడినట్టు కళాశాల సిబ్బంది చెబుతున్నారు.. అంటే అర్ధరాత్రి వరకు అన్నం పెట్టలేదా ? ఒక వేళ మీరు అన్నం పెట్టినా అది బాగోలేక బయట తినడానికి వెళ్లారా ? అది కూడా నాలుగవ అంతస్తు నుంచి కిందకు ఎలా దిగుతారు ? మళ్లీ ఎలా ఎక్కుతారు ? రెండు చేతులు కూడా సక్రమంగా పట్టని కిటికీ నుంచి కొందకు దూకారని చెబితే ఎవ్వరు నమ్ముతారన్న ఆలోచన కూడా కాలేజీ సిబ్బంది కళ్లబొల్లి మాటలు చెబుతున్నారంటే వీరిని ఏమనాలి..? నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. చంద్రగిరి మండలం అగరాల వద్దనున్న నారాయణ విద్యాసంస్థలో అన్నమయ్యజిల్లా కలికిరికి చెందిన మహీధర్‌రెడ్డి అనే యువకుడు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతు వున్నాడు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఆ యువకుడు రక్తపు గాయాలతో పడుండగా కాలేజీ సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. ఏం జరిగిందని ఆరా తీయగా అతను కిటికీలో నుంచి బయటకు వచ్చి పైపుల ద్వారా కిందకు దిగే ప్రయత్నంలో కిందపడి దెబ్బలు తగిలినట్టు బుకాయిస్తున్నారన్నారు. నిజంగా పైపుల ద్వారా కిందకు దిగాలని అనుకుంటే చేయి జారితే చచ్చిపోతామని ఆ పిల్లాడికి తెలియదా..? ప్రాణాలకు తెగించి అన్నం కోసం బయటకు వెళతరా ? కాలేజీ సిబ్బంది చెబుతున్న మాటలు చూస్తుంటే అనుమానంగా వుందని, ఆ పిల్లాడిపై చదువుల ఒత్తిడి తేవడం వల్లనే తట్టుకోలేక ఆత్మహత్యప్రయత్నం చేసినట్టుగా తెలుస్తోందన్నారు. నిజాలు బయటకు రావాలంటే పోలీసులు నిశ్పక్షపాతంగా విచారణ జరపాలని, నారాయణ విద్యాసంస్థల యజమాని రాష్ట్ర మంత్రి కావడం వల్ల పోలీసులు ఆ కేసును అణగదొక్కుతారు తప్ప లోతుగా విచారణ చేపట్టరని ఆరోపించారు. లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేసే నారాయణ విద్యాసంస్థల యజమాన్యం పిల్లల రక్షణలో అశ్రద్ధ చూపడం పట్ల విద్యార్థుల సంఘం నుంచి పోరాడుతామని, అవసరమైతే న్యాయ స్థానాల్లో కేసులు వేస్తామని హెచ్చరించారు. అంతకుముందు రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో నారాయణ విద్యాసంస్థ ముందు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండలం విద్యార్థి విభాగం అధ్యక్షులు వినోద్, ఎస్వీయూ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ఆర్సీపురం అధ్యక్షులు యశ్వంత్‌రెడ్డి, వైవీపాలెం అధ్యక్షులు శేషారెడ్డి, ఎన్ఎల్ఎస్ఏ విద్యార్థి నేత సుందర్, బీఎన్ఎస్ విద్యార్థి సంఘం నేత విక్రమ్ యాదవ్, బీసీ స్టూడెంట్ యూనియన్ నాయకులు తిరుమలేశులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
11 డిసెంబర్ 2025


# దైవత్వంతోనే ప్రశాంతత లభిస్తుంది

- **యోగం ఉంటే ఎవరు ఆపలేరు**
- **ప్రవచకులు డాక్టర్ సంతోష్ కుమార్ శాస్త్రి**

**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జాతకంలో యోగం ఉంటే ఎవరు ఆపలేరని అవకాశం తన్నుకుంటూ వస్తుందని శ ృంగేరి శారదపీఠం ఆస్థాన పండితులు, ప్రవచకులు, డాక్టర్. బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి అన్నారు. జగిత్యాల రెడ్డి ఫంక్షన్ హాల్ లో గత 5 రోజులుగా మహాభారత నవాహ్నిక ప్రవచన జ్ఞాన యజ్ఞం జరుగుతుండగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. కళ్యాణమండపం భక్తులతో కిక్కిరిసిపోయింది. అలాగే బుధవారం పురానిపేట శివాంజనేయ స్వామి గుడి నుండి చెట్ల జానకి, బట్టు సుజాత,కొయ్యడ రమాదేవి,చిటికేశ్వర శ్రీదేవి, ఎర్ర రమాదేవి లు శివ సహస్ర నామ స్తోత్రం మహాభారత ప్రవచన కార్యక్రమంలో భాగంగా మహిళలు పటించారు.



**ఈ సందర్బంగా సంతోష్ కుమార్ శాస్త్రి అభిభాషణ చేస్తూ**

దైవత్వంతోనే ప్రశాంతత లభిస్తుందని, కలుషితమైన ఆలోచనలు ఏ మనిషిలోనూ ఉండకూడదన్నారు.కష్టపడి ప్రయత్నం చేస్తే పలితం లభిస్తుందని పేర్కొన్నారు.

సమాజంలో మంత్ర, తాంత్రిక విద్యలు నేటికీ ఉన్నాయని వాటితో పాటు వశికరణ ప్రయోగాలు చేస్తున్నారని చెబుతూ ఎదుటి వ్యక్తులను కష్టపెట్టే క్షుద్ర పూజలు దైవత్వం ముందుపని చేయవని చెప్పారు. డబ్బుతోనే ప్రపంచం నడుస్తుందని ధర్మం, భక్తి మార్గన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని సూచించారు. యోగం ఉండి ప్రయత్నం చేస్తేనే పదవులు వస్తాయని, కేవలం యోగాలతోనే ప్రజాప్రతినిధులు కారని దానికి తగ్గ కృషిచేయాలన్నారు.అన్నం కోసం మనం ఎదురు చూడాలే తప్ప అన్నం మనకోసం ఎదురు చూడవద్దని ఇది ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. మంచిని ఆచరించి చెడును విడిచిపెట్టాలన్నారు. యోనిజం, అయోనిజం అనే పుట్టుకలుంటాయని యోనిజం లో పుట్టినవారు మనుషులని,అయోనిజులు సీత, ధ్రవుపధి లని వివరించారు.ధర్మం పక్షాన గెలుపు ఉంటుందని మహాభారత కథ కూడా ఇదే చెప్తుందని, అన్నారు.వ్యసనం జీవితాలను నాశనం చేస్తుందని, మహాభారతంలో పాత్రలు రుజువు చేస్తున్నాయని అన్నారు. శ్రోతలకు కళ్ళకు కట్టినట్టు మహాభారతం గురించి వివరి ంచారు. ప్రవచనాలకు శ్రోతలు మంత్రముగ్ధులయ్యారు. సత్య సాయి సేవ సమితి జగిత్యాల సభ్యులు సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు చెట్ల చంద్రశేఖర్, పొలాస లలితమాత ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప,జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, టీవీ సూర్యం, శీల శ్రీనివాస్, మార కైలాసం, కోటగిరి శ్రవణ్ కుమార్,పాంపట్టి రవీందర్, బోనగిరి రామనారాయణ, మార రాజేశం, నూనె కుమార్, ఎర్ర అశోక్, జిల్లా ప్రభాకర్,క్యాస శేఖర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, చెట్ల జానకి,వనజ, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ దుర్మార్గమైన చర్య

- **రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమైన చర్య..**
- **సంతకాల సేకరణకు కేవలం వైసీపీ వాళ్లే కాకుండా ఇతర పార్టీ వాళ్లు స్వఛరేదంగా రావడం హర్షనీయం.. సోమిరెడ్డి, శివ శంకర్ రెడ్డి**

**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 10 :** అన్నమయ్య జిల్లా :-: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మట్లివారిపల్లి గ్రామ సర్పంచ్ సోమిరెడ్డి, ఆర్ బి కే మాజీ చైర్మన్ శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, సుబ్బారెడ్డి మాధవరెడ్డి పర్యవేక్షణలో బుధవారం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గ్రామంలోని ప్రతి గడపగడపకు వెళ్లి



సంతకాల సేకరణ చేపడుతూ అలాగే పొలాల్లో పనిచేస్తున్న కూలీలను మమేకమవుతూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందరరేగా వైసీపీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమైన చర్య అని ఆనాటి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ముందు చూపుతో పేద ప్రజల కోసం చేసిన ఒక గొప్ప కార్యక్రమాన్ని, పేద ప్రజలకు వైద్యాన్ని అందించాలని ఉదాత్త లక్ష్యాన్ని చేపడితే అలాంటి దాన్ని చంద్రబాబు నాయుడు దెబ్బతీయడం సరైంది కాదని పేర్కొన్నారు. సంతకాల సేకరణలో కేవలం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులే కాకుండా సాధారణ పౌరులు, ఇతర పార్టీల సానుభూతిపరులు పార్టీలకతీతంగా ముందుకొచ్చి స్వఛరేదంగా పాల్గొని ఈ ఉద్యమానికి మద్దతు పలకడం హర్షనీయమని వైసీపీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వేలాది మంది స్వఛరేదంగా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేశారు. ఇప్పటికైనా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాన్ని చూసి చంద్రబాబు కళ్ళు తెరవాలని ప్రభుత్వ వైద్య రంగాన్ని దెబ్బతీసే నిరయాన్ని మార్చుకోవాలని వైసీపీ శ్రేణులు డిమాండ్ చేశారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ట బందోబస్త్



- **ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికలు నిర్వహించాలి.**
- **ఎన్నికల విధులు నిర్వర్తించే పోలీసులు అప్రమత్తంగా ఉండాలి.**
- **నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**నేటి సాక్షి,నారాయణపేట, డిసెంబర్ 10 :** మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందరరేగా కోస్గి, గుండుమల్, మద్దూర్, కొత్తపల్లి మండలాల్లోలి ఎన్నికల నిర్వహణను శాంతియుతంగా, పారదర్శకంగా, చట్టబద్ధంగా జరిపేందుకు నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. మద్దూరు, కొత్త పల్లి మండలలకు గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులు సిబ్బందికి మద్దూర్ మండలంలోని షా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మరియు కోస్గీ, గుండు మాల్ లో బందోబస్తు కు వచ్చిన పోలీసులకు పంచాక్షరి ఫంక్షన్ హాల్ లో ఎస్పీ భద్రత పరమైన సూచనలు చేశారు.

**పోలీసు ఫోర్స్:**

ఈ నాలుగు మండలాలకు మొత్తం 650 మంది పోలీసు ఫోర్స్ , 02 టి ఎస్ ఎస్ పి బెటాలియన్స్, సిఐడి నుండి వచ్చిన ఫోర్స్ తో బారి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ప్రతి గ్రామంలో భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ఈ నాలుగు మండలాల్లో మొత్తం 67 గ్రామ పంచాయతీలు ఉండగా, 12 ఏకగ్రీవం అయ్యావి అని, మిగతా 55 గ్రామపంచాయతీలకు పోలింగ్ నిర్వహణ జరుగుతోందని తెలిపారు. అందులో 13 సమస్యత్మక గ్రామ పంచాయతీలు ఉన్నాయి అని, అందులో 27 సమస్యత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించబడినట్లు ఎస్పీ పేర్కొన్నారు. సమస్యాత్మక గ్రామపంచాయతీలు పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కువ ఫోర్స్ తో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఈ సందరరేగా ఎస్పీ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికలు ఇన్సిడెంట్ ఫ్రీగా నిర్వహించాలని, ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధి నిర్వహణలో బాధ్యత రాహితంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మద్దూరు, కొత్త పల్లి లో మండలాలకు మొత్తం 18 రూట్లు గా, కోస్గి , గుండు మాల్ మండలలో 15 రుట్లూ గా విభజించి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రూట్ మొబైల్ ఆఫీసర్లు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తూ ఉండాలని, గ్రామాలలో గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని, ఓటర్లను ప్రలోభ పెట్టడానికి మద్యం, డబ్బులు పంపిణీ మరియు రాజకీయ పార్టీలు ప్రచారం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పోలింగ్ బూత్ దగ్గర విధులు నిర్వర్తించే పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉంటూ పోలింగ్ బూత్ వద్ద క్యూలైన్స్ మైంటైన్ చేయాలని, ఎలాంటి గొడవలు జరుగకుండా శాంతియుతంగా పోలింగ్ జరిగే విధంగా చూడాలని ఆయన తెలిపారు. పోలింగ్ బూత్ నుండి 200 మీటర్ల వరకు ప్రజలు దూరంగా ఉండాలనీ అత్యవసరమైతే వెంటనే సంబంధిత లోకల్ పోలీసులకు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ కి సమాచారం ఇవ్వాలని అన్నారు. అందరూ శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించే విధంగా కష్టపడి బాగా పనిచేయాలని సూచించారు. ఎన్నిక సమయంలో ప్రతి పోలీసు అధికారి తన డ్యూటీని పూర్తిగా నిబద్ధతతో నిర్వర్తించి, న్యాయబద్ధంగా నిష్పక్షికంగా పనిచేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ముందస్తు చర్యలు తీసుకుని శాంతి భద్రతలను కాపాడడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా, ప్రతి సమస్యాత్మక గ్రామం-పోలింగ్ కేంద్రంలో అదనపు ఫోర్స్‌ను మోహరించి మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందరరేగా ఎవరైనా భంగం కలిగించే ప్రయత్నం చేస్తే ఎవ్వరినీ విడిచిపెట్టమని. అల్లర్లు, భయభ్రాంతులు స ృష్టించాలని చూస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను ఎవరైనా దెబ్బతీయాలనే ఉద్దేశంతో చుట్టూ తిరిగే వ్యక్తులు, గుంపులు ఎవరైనా ఉన్నా వెంటనే అరెస్టులు చేసి, కఠినంగా వ్యవహరిస్తాం" అని స్పష్టం చేశారు. ప్రజలు ధైర్యంగా, భయభ్రాంతులు లేకుండా స్వేఛగా తమ ఓటు హక్కును వినియోగించాలని, అనుమానాస్పదంగా కనిపించే కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. ఈ శావ-ంవేశంలో డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్ లు, సీఐ సైదులు, ఎస్సై లు విజయ్ కుమార్, బాలరాజు, పోలీసు అధికారులు, సిబంది తదితరులు పాల్గొన్నారు.

# నామ్ రహదారి విస్తరణ పనుల్లో కీలక ముందడుగు

**మంత్రి గొట్టిపాటి చొరవతో భూసేకరణ నిధుల చెల్లింపుకు ప్రభుత్వ ఉత్తర్వులు**



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (అద్దంకి) :** నార్కెట్‌పల్లి - అద్దంకి - మేదరమెట్ల (నామ్) రహదారి విస్తరణ పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర□యం తీసుకున్నట్లు రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. గత పదేళ్లుగా భూసేకరణకు అవసరమైన నిధుల మంజూరులో జాప్యం కారణంగా అద్దంకి మండలంలోని చక్రాయపాలెం, గోపాలపురం గ్రామాలు, అలాగే సంతమాగులూరు మండలం పరిధిలోని ఏల్చూరు గ్రామాల వద్ద రహదారి విస్తరణ పనులు నిలిచిపోయాయని మంత్రి వివరించారు. ఈ అంశాన్ని పలు మార్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద ృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే అత్యంత కీలకమైన ఈ రహదారిలో ప్రమాదకర మలుపుల కారణంగా తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించామని, ప్రజల భద్రతను ద ృష్టిలో ఉంచుకుని సీఎం చంద్రబాబు నాయుడు నామ్ రోడ్డు విస్తరణకు సంబంధించి భూసేకరణకు నిధులు కేటాయించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అయితే ఈ మేరకు బుధవారం నాడు నామ్ రోడ్డు విస్తరణకు సంబంధించి భూసేకరణకు రూ. 3.44 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. రహదారి విస్తరణ కోసం మంజూరైన నిధులను త్వరలోనే చక్రాయపాలెం, కలవకూరు, గోపాలపురం, ఏల్చూరు గ్రామాల పరిధిలో భూసేకరణ నిమిత్తం నిధులను రైతులకు చెల్లించి, రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయనున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ రహదారి విస్తరణ పూర్తైతే ప్రయాణికులకు మరింత సురక్షితమైన ప్రయాణం, ఈ ప్రాంతాభివ ృద్ధికి ఊతం లభిస్తుందని మంత్రి గొట్టిపాటి వివరించారు.

# గాజులరామారం చౌరస్తాలో పండుగ సాయన్న వర్ధంతి వేడుకలు



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10:** బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం నిజాం నిరంకుశ పాలనపై జమిందారీ వ్యవస్థపై పోరాడిన బహుజన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ వర్ధంతి వేడుకలను గాజులరామారం చౌరస్తాలోని బీసీ ముదిరాజ్ సంఘ నాయకులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. పండుగ సాయన్న ముదిరాజ్ 1860 నుండి 1900 కాలంలో నాటి నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనను వ్యతిరేకించారని బడుగు బలహీన వర్గాల హక్కులను కాలరాస్తున్న జమిందారి, దేశముఖ్ కు వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు ముదిరాజ్, సీనియర్ నాయకులు సుంకరి సాయి ప్రతాప్ ముదిరాజ్, సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు ముదిరాజ్, జర్నలిస్ట్ పాండు ముదిరాజ్ , జర్నలిస్ట్ జెల్ల శివ ముదిరాజ్, అధ్యక్షుడు దుర్గయ్య ముదిరాజ్ , శ్రీధర్ ముదిరాజ్, పండగ వెంకటేష్, దొంతుల రమేష్ ముదిరాజ్, జితయ్య ముదిరాజ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, డి వెంకటేష్, బంటరపు లక్ష్మణ్ , జెల్ల శివ ముదిరాజ్ , నీరుడి శివ ముదిరాజ్, మెకానిక్ గోపాల్ ముదిరాజ్ , కురాపాటి రాజు ముదిరాజ్ వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాల్ డిప్యూటీ కమిషనర్ ని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజుల రామారాం మహాదేవపురం, రోడా మేస్త్రి నగర్, కు సంబంధించిన సరిహద్దుల కోసం కుతుబుల్లాపూర్ మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వివరణ అడగడం జరిగింది, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి తో గాజులరామారం సంబంధించి నా సరిహద్దులు తెలియ చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, పుప్పల భాస్కర్, వారాల వినోద్, రుద్ర అశోక్, అడ్వకేట్ కమలాకర్, శివ నాయక్, జునైత్, రంజాన్ తదితర నాయకులు పాల్గొన్నారు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

12 గురువారం 11 డిసెంబర్ 2025


# డ్రగ్స్‌తో యువత భవిష్యత్తుపై యుద్ధం

**అపోలో అవగాహన సదస్సులో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** చిత్తూరు, డిసెంబర్ 10: యువతను నిశ్శబ్దంగా కబళిస్తున్న మాదకద్రవ్యాల ముప్పుపై అవగాహన కల్పించే ప్రయత్నాల్లో భాగంగా అపోలో నాలెడ్జ్ సిటీలో బుధవారం నిర్వహించిన "సబ్‌స్టెన్స్ అబ్యూస్ – ది సైలెంట్ క్రైసిస్" సదస్సుకు విద్యార్థులు, అధ్యాపకులు భారీగా హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నాయుడు, భారతీయ యువతను బలహీనపర్చేందుకు డ్రగ్స్ మాఫియాలు కొత్త తరహా యుద్ధానికి తెరలేపాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇండియా ప్రపంచ ఐటీ రంగంలో అగ్రగామిగా ఎదుగుతుండటంపై అసూయతో కొన్ని శత్రుదేశాలు డ్రగ్స్‌ను ఆయుధంగా మార్చుకుని యువతపై యుద్ధం మొదలుపెట్టాయని వ్యాఖ్యానించారు. సరిహద్దుల్లోనే ఆగాల్సిన డ్రగ్స్ ఈరోజు చిన్న పట్టణాల్లోని స్కూళ్ల వరకూ చొరబడటం ఆందోళన కలిగించే విషయం అని చెప్పారు. విదేశాల్లో భారతీయులు ఉద్యోగులు, సీఈవోలు, పారిశ్రామికవేత్తలుగా ప్రాధాన్యత పొందుతున్న నేపథ్యంలో, మన మేధస్సును బలహీనపరచడానికే డ్రగ్స్ మాఫియాలు కుట్రలు పన్నుతున్నాయని తెలిపారు. డ్రగ్స్ ఒక్కరి చెడు అలవాటు కాదని, ఇది దేశ భవిష్యత్తును లక్ష్యంగా చేసుకున్న "డ్రగ్స్ యుద్ధం" అని, ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా డ్రగ్స్ సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల్లో డ్రగ్స్ వ్యసన ప్రమాదాల గురించి అవగాహన పెంచేందుకు త్వరలోనే ఒక సినిమా తీస్తానని ప్రకటించారు. అలాగే, విద్యార్థులు తల్లిదండ్రుల అంచనాలకు అనుగుణంగా మంచి ప్రవర్తనతో, నైతికతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు మాట్లాడుతూ, అపోలో నాలెడ్జ్ సిటీ ఇప్పటికే ర్యాగింగ్ ఫ్రీ, పొల్యూషన్ ఫ్రీ క్యాంపస్‌గా నిలిచిందని, ఎమ్మెల్యే సూచించిన మేరకు దీనిని పూర్తిగా డ్రగ్ ఫ్రీ క్యాంపస్‌గా మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. సమాజంలో డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టేందుకు పోలీస్ శాఖ, ప్రజా ప్రతినిధులు చేపడుతున్న కఠిన చర్యలకు అపోలో తరఫున పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. పోలీసు శాఖ నుంచి సిఐలు మహేశ్వర్, విత్తిబాబు, నెట్టి కంటయ్య మాట్లాడుతూ డ్రగ్స్ యువతపై, సమాజంపై చూపే దుష్ప్రభావాలను ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగర మేయర్ అముద, ఎఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ అల్రాడే జే. అగస్టీన్, యూనిట్ హెడ్ ఎస్. బాలరాజ్, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కమ్మెట సర్పంచి అభ్యర్థిగా దూసుకుపోతున్న...

**యువ నాయకుడు బుద్ద సతీష్ గౌడ్**



**నేటి సాక్షి ప్రతినిధి చేవెళ్ల న్యూస్:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని కమ్మెట గ్రామ సర్పంచిగా నామినేషన్ వేసినానుండి నేటి వరకు ప్రజలలో దూసుకుపోతున్న యువ నాయకుడు బుద్ద సతీష్ గౌడు కు గ్రామంలోని ఏ మూలకు వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు ప్రజలతో మమేకమై అందరిని కలుపుకొని అందరి మనసులో నుంచి వచ్చిన వ్యక్తి సతీష్ గౌడ్ విలేజిలో నీరు కొరత ఉండగా సొంత బోరు నుండి పంటలు ఎండిన సరే ప్రజలకు నీళ్లు అందించాలని తన సొంతం లో పంట వేయకుండా గ్రామ ప్రజలకు ట్యాంకర్ల ద్వారా గ్రామానికి సరఫరా చేయించారు నేను చిన్న పని సతీష్ గౌడ్ తండ్రి బుద్దా అంతయ్య తన సొంత పనులను వదులుకొని అందరి దగ్గరికి వచ్చేవాడని అందరూ కలసి తమ కుమారుని సర్పంచ్ అభ్యర్థిగా ప్రజల ఇష్టాను ప్రకారం అంగీకరించారు నామినేషన్ వేసినా నుంచి ఇప్పటివరకు ప్రజల్లో దూసుకుపోతున్న యువ నాయకుడు గుడ్డ సతీష్ తనతో వచ్చి ప్రచారం చేసే ప్రజలకు అందరికీ రుణపడి ఉంటానని ఏ సమయంలో ఆపద వచ్చిన నేనుంటానని ప్రజలకు హామీ ఇస్తున్నారు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కావాలని ప్రజలు కోరుకుంటున్నారు అందుకని సతీష్ గౌడ్ కు గ్రామ నాలుమూలల నుండి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు సతీష్ గౌడు కు సపోర్టుగా ముగ్గురు మాజీ సర్పంచులు సపోర్టు చేస్తున్నారు పెంటయ్య రామచంద్రయ్య ఉత్తమ సేవా నాయకుడు పట్లోళ్ల హనుమంత్ రెడ్డి సపోర్టుగా నిలుస్తున్నారు బ్రహ్మాండమైన మెజారిటీతో గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు దీనికి ప్రజల మద్దతు చాలా బాగుంది అనే మాజీ సర్పంచులు చెప్తున్నారు

# కోటి సంతకాలు విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

**నియోజకవర్గ వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ కోలారు వెంకట్ ప్రకాష్**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** కోటి సంతకాల ప్రతులను జీడీ నెల్లూరు నియోజకవర్గం నుంచి 60 వేల సంతకాలు సేకరించి బుధవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి కి అందించిన మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు ,నియోజకవర్గం ఇంచార్జి కృపాలక్ష్మి నాయకులు, జగనన్న పిలుపు మేరకు నియోజకవర్గం ఇంచార్జి కృపాలక్ష్మి ఆధ్వర్యంలో మహత్తరంగా కోటిసంతకాల సేకరణ జరిగడానికి కారణం అయిన ప్రతి ఒక్క నాయకులకి కార్యకర్తలకి, ,జగనన్న వీరాభిమానులకు, అక్క చెల్లెమ్మలకి కృతజ్ఞతభివందనలు తెలియచేసుకుంటున్నానని నియోజకవర్గ వర్గ వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ కోలారు వెంకట్ ప్రకాష్ తెలిపారు ఉద్యమాన్ని ఇంతటితో ఆపకుండా జగనన్న ఆశయాసాధనకోసం కలిసి కట్టుగా పేద ప్రజల బంగారు భవిష్యత్తుకోసం ఉద్యమిద్దామని తెలియచేసుకుందామన్నారు

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**ఎమ్మెస్ ఎం ఈ డైరెక్టర్ చినబాబు**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** వాహన చోదకులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని ఎంఎస్ఎన్ఈ డైరెక్టర్ చిన్న బాబు అన్నారు బుధవారం రామచంద్రపురం డాక్టర్ అంబేద్కర్ కూడలిలో ఎస్పి సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ఎస్సై భక్తవత్సలంగీతాంజలి స్కూల్ విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రత నియమాలపై భారీ ర్యాలీ నిర్వహించారు రోడ్డు భద్రత నియమాలను విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక వాడాలన్నారు కారులో ప్రయాణించే ప్రయాణికులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉంచుకోవాలని కోరారు యువత స్పోర్ట్స్ బైకులు విపరీతమైన వేగంతో నడిపి వారి ప్రాణాల యొక్క ఎదుటివారి ప్రాణాలు కలిగిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్, రాజేష్ , మహేష్, సుధాకర్,గీతాంజలి స్కూల్ యాజమాన్యం సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్





- **పోలింగ్ ప్రక్రియను నిరీత సమయంలో ప్రారంభించాలి.**
- **మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టాలి.**

**నేటి సాక్షి,,నారాయణపేట, డిసెంబర్ 10:** నారాయణపేట జిల్లాలో గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ బుధవారం సందర్శించారు. ముందుగా మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 11 జిల్లాలోని మద్దూరు, కొత్తపల్లి, గుండుమాల్, కోస్గి మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ అవసరమైన సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో తీసుకున్న సిబ్బంది ఒకటికి రెండుసార్లు సామాగ్రిని సరి చూసుకోవాలని సూచించారు. బ్యాలెట్ పత్రాలు, బాక్సులు చెక్ చేసి ప్యాక్ చేసుకోవాలని, పోటీ చేసే అభ్యర్థుల కు సమానంగా గుర్తులు ఉన్నాయా లేదా నిశితంగా పరిశీలించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల సిబ్బందికి అల్పాహారం, మధ్యాహ్న భోజనం వసతి కల్పించాలని అధికారులకు సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటల సరఫరా ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, ఎంట్రీ, ఎగ్జిట్ , తాగునీరు, మరుగు దొడ్ల సౌకర్యం ఉండాలన్నారు. జిల్లాలో మూడు విడతలలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మొదటి విడత లో జరిగే ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరిగితే మిగతా రెండు విడతలు కూడా అదే విధంగా జరుగుతాయని ఆమె తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఉంటుందన్నారు. అనంతరం కలెక్టర్ కోస్గి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ పోలింగ్ సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని ఆర్ఓలకు సూచించారు. పోలింగ్ సామాగ్రిని సర్దుకుని కేంద్రంలో భోజనం చేస్తున్న పీవోలు, ఓపివోల వద్దకు వెళ్ళిన కలెక్టర్ భోజనం చేశాక మరోసారి పోలింగ్ సామాగ్రినీ సరిచూసుకోవాలని తెలిపారు. భోజనం బాగుందా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ అధికారులు, సిబ్బందికి ఆమె బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. జిల్లా అదనపు కలెక్టర్లు వెంట అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, శ్రీను కొత్తపల్లి, గుండుమల్ మండల కేంద్రాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరు తెన్నులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, డిఆర్డిఓ మొగులప్ప, ఆయా మండల ల తహాసిల్దారులు, ఎంపీడీవోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణలో చంద్రగిరి ఫస్ట్ ..!



- **116 గ్రామ పంచాయతీలు 1,16,000 సంతకాలు**
- **తిరుపతి జిల్లా పార్టీ కార్యాలయంకు చేరిన ప్రతులు**
- **తుమ్మలగుంట నుంచి ప్రత్యేక వాహనంలో తరలింపు**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రవైటేకీరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో చంద్రగిరి నియోజకవర్గం ఫస్ట్ ప్లేస్ దక్కించుకుంది. మూడు రోజులకు ముందుగానే (ఈనెల 8వ తేదీ ఆదివారం) కోటి సంతకాల సేకరణకు సంబంధించిన ప్రతులను మండలాల నుంచి తీసుకువచ్చి నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు అప్పగించారు. అనంతరం నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కష్టపడి సంతకాలు సేకరించిన వారందరికీ ఆత్మీయ విందును ఏర్పాటు చేసి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. అనంతరం మండలాల వారీగా సేకరించిన సంతకాల ప్రతులను ప్రత్యేకంగా తయారు చేయించిన అట్టపెట్టెల్లో పెట్టి సీల్ వేయించారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు బుధవారం తిరుపతి జిల్లా పార్టీ కార్యాలయంకు ప్రత్యేక వాహనంలో తరలించారు. తిరుపతి పద్మావతీపురంలోని జిల్లా పార్టీ కార్యాలయంకు తీసుకువెళ్లిన చంద్రగిరి నియోజకవర్గ కోటి సంతకాల ప్రతులను జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డికి అప్పగించారు. అయితే ఈ అప్పగింత కార్యక్రమంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు అందుబాటులో లేనందున హాజరుకాకపోవడంతో స్థానిక పార్టీ నేతలు తీసుకువెళ్లి జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డికి అప్పగించారు.

**116 పంచాయతీలు 1,16,000 సంతకాలు**

చంద్రగిరి నియోజకవర్గంలోని 116 గ్రామ పంచాయతీలు, 108 గ్రామ సచివాలయల పరిధిలోని పల్లెల్లో కోటి సంతకాల ప్రజా ఉధ్యమాన్ని స్థానిక పార్టీ నేతలు ప్రతి ఇంటికీ తీసుకు వెళ్లారు. చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేయడం వల్ల కలిగే ఇబ్బంది, జరిగే నష్టాలను వివరించి వారి నుంచి సంతకాలు సేకరించారు. రాజ్యాంగ బద్ధంగా గవర్నర్‌ను కలసి ప్రభుత్వం తీసుకున్న ఆ నిర□యాన్ని ఉపసంహరించుకునేలా ఒత్తిడి తీసుకువచ్చేందుకు వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఇచ్చిన ఒకేఒక్క పిలుపుతో ప్రతి ఒక్కరు స్వఛ్ఛందంగా సంతకాలు పెట్టి తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల పరిధిలో ఏ నియోజకవర్గం చేయనంతగా చంద్రగిరి నుంచి అత్యధిక సంతకాలు సేకరించి అందించడంతో భూమన కరుణాకర్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ పార్టీ నేతలు, కార్యకర్తలను అభినందించారు.

# ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

టీవీవీయూ....



**నేటి సాక్షి,నారాయణ పేట, డిసెంబర్ 10 :** ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు చెందిన, చట్టపరమైన అంశాల్లో, సాంస్కృతిక వ్యవహారాల్లో వేర్వేరు నేపథ్యాలున్న ప్రతినిధులు కలసి రెండు సంవత్సరాలు ఈ మానవ హక్కులు ప్రతి వ్యక్తికి కావాలని రూపొందించారని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ నారాయణపేట జిల్లా కోఆర్డినేటర్ కె.రాములు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మరికల్ మండల కేంద్రంలో పాత గ్రామపంచాయతీ దగ్గర మానవ హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని దేశాల ప్రజలందరికీ ఆదర్శనీయమైన ఒక ఉమ్మడి ప్రమాణంగా 1948 డిసెంబరు 10న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ తీర్మానాన్ని ఆమోదించిందని దీనిని అన్ని దేశాలు పరిరక్షించుకోవాల్సిన ప్రాథమిక మానవ హక్కులను తొలిసారిగా ఈ పత్రం నిర్దేశించారని తెలిపారు. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం కోసం కోర్టు లేదా మానవ హక్కుల కమిషన్లు ఏర్పాటు చేయబడ్డాయని అన్నారు. భారతదేశం 1993లో రూపొందించిన మానవ హక్కుల పరిరక్షణ చట్టం 1994 జనవరి 8 నుండి అమల్లోకి వచ్చిందని తెలిపారు. భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే చాలా గొప్పదని ఈ రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని అన్నారు. ఈ రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించిందని కొన్ని దుష్ట శక్తులు దశాబ్దాలుగా ఇలాంటి గొప్ప రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి మహిళలను దళిత మరియు ఆదివాసీలను మరియు అత్యంత వెనుకబడిన కులాలను బానిసలుగా తయారుచేసి పశువుల కంటే హీనంగా చూసిన మనస్మృతిని మరల పైకి తీసుకురావాలని కుట్రలు పన్నుతున్నారు అన్నారు. ఈ క్రమంలో మరికల్ మండలం తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ మండల కోఆర్డినేటర్ జె.మానస, మరియు యూత్ కోఆర్డినేటర్ కవిత, ఉపాధి కార్మికులు లక్ష్మి, మౌనిక, వ్యవసాయ కూలీలు చంద్రకళ, శృతి, టైలరింగ్ నేర్చుకుంటున్న మహిళలు మహేశ్వరి, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలను ప్రైవేట్ చేతుల్లోకి అప్పగించడం దుర్మారం



- ఇది విద్యా హక్కు కోసం, భవిష్యత్తు కోసం జరిపే "మహోన్నత ఉద్యమం".
- మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి అప్పగించడం ఎంతటి దుర్మార్గపు ఆలోచన..
- టీడీపీ కి చెందిన వాళ్లే వైయస్ జగన్ బేష్ అంటూ కితాబు..
- కోట్లాది మంది ప్రజల మాట వినకుండా, వారి భావాలను అర్థం చేసుకోకుండా పాలన చేయాలని భావించడం అవివేకం.. పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి

**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 10 :** అన్నమయ్య జిల్లా :–: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "ప్రజా ఉద్యమం – కోటి సంతాకల" సేకరణ కార్యక్రమాన్ని తంబళ్లపల్లి నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులను, ప్రజలందరినీ చైతన్యపరిచి వారి నుండి పెద్ద ఎత్తున సంతకాలను సేకరించి అందరి వద్ద సేకరించిన ప్రతులను వాహనంలో ఉంచి జిల్లా కేంద్రమైన రాయచోటి కి పంపే ఏర్పాట్లను తంబళ్లపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం మదనపల్లిలోని వైసీపీ కార్యాలయం నుండి ఆ వాహనాన్ని జెండా ఊపి సాగనంపారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రంలో విద్య, వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి. కానీ కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు చాలా బాధాకరం. అధికారంలో వే–ుమే ఉన్నాం. ఏమి చేసినా సాగుతుందని కూటమి నేతలు భావిస్తున్నారు. వీటినంతా ప్రజలు గమనిస్తున్నారు. దగ్గర్లో ప్రజల నుంచి చివాట్లు తినే రోజులు రాబోతాయి. చంద్రబాబు నాయుడు తీసుకున్న ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయం మంచిది కాదు. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ప్రయత్నం. ప్రజల డబ్బుతో, ప్రజల అవసరాల కోసం నిర్మించిన మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి అప్పగించడం ఎంతటి దుర్మార్గపు ఆలోచన. ప్రజలే బాధపడుతున్నారు. ఇలాంటి వాళ్లకా ఓట్లు వేసి గెలిపించిందని ప్రజలే మదన పడుతున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ఈ తప్పుడు నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థులు, యువత కోటి సంతకాల ఉద్యమంలో పాల్గొనడం ఎంతో ఆశాజనకమైన విషయం. పార్టీలకతీతంగా అన్ని పార్టీల వాళ్ళు స్వచ్ఛందంగా సంతకాలు పెట్టడం హర్షించదగ్గ విషయం. ప్రజల్లో మార్పు కనిపిస్తోంది. టీడీపీ కి చెందిన వాళ్లే వైయస్ జగన్ బేష్ అంటూ కితాభిస్తున్నారు. కోట్లాది మంది ప్రజల మాట వినకుండా, వారి భావాలను అర్థం చేసుకోకుండా పాలన చేయాలని ప్రయత్నించడం సిగ్గుమాలిన చర్య. ఈ సంతకాల శక్తితో అయినా చంద్రబాబు ఆలోచన మారాలి. ఈ పోరాటం రాజకీయ పోరాటం కాదు. ఇది విద్యా హక్కు కోసం, భవిష్యత్తు కోసం జరిపే "మహోన్నత ఉద్యమం". కూటమి ప్రభుత్వం తీసుకోబోతున్న నిర్ణయాలను పునఃపరిశీలించాలి. ప్రజల ఆలోచనలకు గౌరవం ఇవ్వాలి. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయకుండా ప్రజల కోసం నిలబెట్టాలని పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి ఆముదాల మధుసూదన్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి, సురేంద్రనాథ్, కోటిరెడ్డి, జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సాంబశివ, బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి, సర్పంచులు బాబు రెడ్డి, శ్రీనివాసులు, తంబళ్లపల్లి పార్టీ మండల కన్వీనర్ రేపన చౌడేశ్వర, వైసీపీ శ్రేణులు జగన్నాథరెడ్డి, సిద్ధమల్లు, రామ్మూర్తి, నరేందర్ రెడ్డి, కిషోర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన

- పప్పు బెల్లాలను అమ్మినంత సులువుగా
- ప్రవేట్ కాలేజీలను అమ్మేస్తారా..
- దశలవారీగా ఈ ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిక..
- ప్రజా శ్రేయస్సు కొరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 10 :** అన్నమయ్య జిల్లా :–: పప్పు బెల్లాలను అమ్మినంత సులువుగా మెడికల్ కాలేజీ లను అమ్మేస్తారా అంటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్, పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుధవారం పుంగనూరు నియోజకవర్గంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయడాన్ని నిరసిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమం కోటి సంతకాలు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పుంగనూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి నియోజకవర్గం ప్రజలు నుంచి సేకరించిన సంతకాలు ప్రతులు ఊరేగింపుగా తిరుపతి, చిత్తూరు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలకు తరలించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో తీసుకొచ్చిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందన్నారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్య అందించేందుకు జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చిన 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలని చంద్రబాబు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. విశాఖపట్నంలో 90 పైసలకే 50 నుంచి 100 కోట్ల విలువైన భూములను అప్పగించిన విధంగానే కోట్ల రూపాయల ఈ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆస్తుల్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. డబ్బు దాహంతో సీఎం చంద్రబాబు నాయుడు ఆయన కుమారుడు మంత్రి లోకేష్ పప్పు బెల్లాలకు కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు చూస్తున్నారని విమర్శించారు. వాళ్ళ చేస్తున్న అరాచకానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని దశలవారీగా ఈ ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈనెల 15వ తేదీన జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి రాష్ట్ర కార్యాలయానికి ప్రతి నియోజకవర్గ నుంచి వచ్చిన ఈ కోటి సంతకాల బండిల్స్ తరలిస్తామని రాష్ట్ర గవర్నర్ ను కలిసి కోటి సంతకాల సేకరణ ప్రతులు అప్పగిస్తామని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెంట మాజీ ఎంపీ రెడ్డప్ప, వజ్ర భాస్కర్ రెడ్డి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కార్యదర్శి నూతన కాల్వ అనిషారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండవీటి నాగభూషణం, ఎండి రహంతుల్లా, వెంకటరెడ్డి యాదవ్, ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ లు లలిత, కొండవీటి నాగేంద్ర, జడ్పీటీసీ లు, సర్పంచులు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, వైసీపీ శ్రేణులు, యువత, పార్టీలకతీతంగా తరలివచ్చిన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు..

# కొండగట్టులో అగ్ని ప్రమాద బాధితులకు...

జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘం సభ్యుల చేయుత



**నేటి సాక్షి - జగిత్యాల (పూరెళ్ల బాపు) :** బ్రతుకు దెరువు కోసం కొండగట్టుకు వచ్చి చిన్న దుకాణాల్లో బొమ్మలు, గాజులు, పిల్లలకు ఆట వస్తువులు అమ్మి జీవనోపాది పోందుతున్న కుటుంబాలు కొద్ది రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రులైన వారికి మెము సైతం ఉన్నామంటు జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘం సభ్యులు, మరియు అనుబంధ హోల్ సేల్ వ్యాపారస్తులు చేయూత అందజేశారు, లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ సంఘం అద్యక్షులు దీటి అజయ్య పటేల్ ఆద్వర్యంలో 8 కుటుంబాలకు మరియు మిగతా 15 కుటుంబాలకు లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ జగిత్యాల తరపున వారికి నిత్యవసర వస్తువులు అందజేశారు.దాదాపు 8 కుటుంబాలకు దుప్పట్లు, రగ్గులు, బెడ్ షీట్స్, కీ"శే"చెవుల రాజలింగయ్య పటేల్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సబ్యులు అందించారు.జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘం ద్వారా భారత్ క్లాత్ సారి సెంటర్ కటుకం అమర్నాథ్ గారు ఆ కుటుంబాలకు 23 చీరేలు అందజేసారు.ఈ కార్యక్రమంలో లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ సంఘం అద్యక్షులు దీటి అజయ్య పటేల్, గౌరవ అద్యక్షులు కొత్తపెల్లి నాగభూషణం, గాజుల మల్లికార్జున్, కోట శ్రీనివాస్, మరియు ఊటూరి శ్రీదర్, నీలి వేణుమాధవ్, కైలాష్ పతి అజీజ్ నూరి, కొక్కుల రమేష్, శ్రీనివాస్ బి శ్రీనివాస్, మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు మహిళా విభాగంలో నూతన నియామకాలు

బండి పద్మక్కకు ధన్యవాదాలు తెలిపిన నాయకురాళ్లు



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10 :**మున్నూరుకాపు కుల బంధువులు అందరికీ నమస్కారం విషయం ఏమిటంటే సాయంత్రం మున్నూరుకాపు మహిళా అధ్యక్షురాలు బండి పద్మక్క మా మీద నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు ఇచ్చారు.కమటం శ్రీలత రాష్ట్ర ఉపాధ్యకురాలు భూమశివరంజని మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు కొట్టే అరుణ మేడ్చల్ జిల్లా సెక్రటరీ గాజుపాటి ఆందలు జిల్లా కార్యవర్గసభ్యురాలు శీలం మమత శేరిలింగంపల్లి కన్వీనర్ తేలు సునీత డివిజన్ అధ్యక్షురాలు మా అందరికీ ఈ పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర మున్నూరుకాపు మహిళా అధ్యక్షురాలు బండి పద్మక్క ధన్యవాదములు

# గవర్నర్‌తో వైఎస్ జగన్ సమావేశం షెడ్యూల్ మార్పు..

17 కు బదులు 18 వ తారీకున గవర్నర్ తో జగన్ భేటీ..



**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 10 :** అన్నమయ్య జిల్లా :–: ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి సర్కార్ పీపీపీ మోడ్‌లో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేయగా.. పీపీపీ మోడ్ అంటే మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేయమే అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఉద్యమాన్ని చేపట్టింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, ఆందోళనలు, ర్యాలీలు చేసి కోటి సంతకాల సేకరణ చేపట్టింది. ఇక మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 18న గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలవనున్నారు. ముందుగా సంతకాల ప్రతులను గవర్నర్‌కు డిసెంబర్ 17న అందజేయాలని వైసీపీ నిర్ణయించినా షెడ్యూల్‌లో స్వల్ప మార్పుల నేపథ్యంలో ఈ నెల 18కి భేటీకి అనువైంది. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాల నుండి సేకరించిన సంతకాల పత్రాలు జిల్లా కేంద్రాలకు, అక్కడి నుండి విశాఖ నగర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరాయి. ప్రతి నియోజకవర్గ ఇంఛార్జ్‌లు సంతకాల పత్రాలను ఊరేగింపుతో పార్టీ కార్యాలయానికి తీసుకొచ్చారు. విశాఖ నగర వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు కేకే రాజు మాట్లాడుతూ అంచనాలకు మించిన స్థాయిలో ప్రజలు సంతకాల సేకరణకు స్పందించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకునే వరకు మా పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# సమస్యలను పరిష్కరిస్తా.. అభివృద్ధి చేసే వారిని గెలిపించండి

**కొండకల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉండాడి లక్ష్మణ్**




**నేటి సాక్షి:శంకర్‌పల్లి: డిసెంబర్ 10:** గ్రామ సమస్యలను పరిష్కరిస్తా అభివృద్ధి చేసే వారిని గెలిపించండి అని కొండకల్ గ్రామపంచాయతీ అభ్యర్థి ఉండాడి లక్ష్మణ్ అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సీనియర్ నాయకుడు కాశీనాథ్ గౌడ్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సర్పంచ్ గా చేసిన అనుభవం ఉన్న వ్యక్తిగా ప్రజలు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా అండగా ఉంటూ అభివృద్ధి చేస్తానన్నారు. సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుపుతానని అన్నారు ఉంగరం గుర్తుకు ఓటు గ్రామ ప్రగతికి చోటు అంటూ ఆయన మద్దతుదారులతో ప్రచారం నిర్వహించారు పదవులు ఉన్న లేకపోయినా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశానన్నారు అందరూ ఆదరించి గెలిపించాలని కోరారు. ప్రజాసేవ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని ఆయన కోరారు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు ప్రజలు గర్వపడేలా ఉత్తమ పంచాయతీగా గుర్తింపు తీసుకొస్తారని తెలిపారు ఆదరించి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చి దిద్దుతానన్నారు.

# ఎప్పటి లాగే చంద్రబాబు పిచ్చి కూతలు, కాకి లెక్కలు

**ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్లే ఆర్థిక వ్యవస్థ విధ్వంసం..**

**వీళ్ళు చెప్పే మాటలను ప్రజల వినే పరిస్థితి లేదు.. బుగ్గన రాజేందర్**




**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 10:** అన్నమయ్య జిల్లా :-: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి, అప్పులపై మరో సారి కూటమి ప్రభుత్వం నేతల మధ్య గత వైసీపీ ప్రభుత్వ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. సీఎం నారా చంద్రబాబు నాయుడుపై మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇటీవల చంద్రబాబు విడుదల చేసిన స్థూల ఉత్పత్తి లెక్కలు పూర్తిగా తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. చంద్రబాబు ఎప్పటిలాగే పిచ్చి లెక్కలు, కాకి లెక్కలు చెబుతున్నారు. ప్రజలు ఇవి నమ్మరని విమర్శించారు. ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల ఆర్థిక వ్యవస్థ విధ్వంసమయిందని చంద్రబాబు వ్యాఖ్యానించడం వ్యూహాత్మక ప్రచారం తప్ప మరేమీ కాదన్నారు. ఏడాదిన్నర గడిచినా కూడా చంద్రబాబు ఇంకా గత ప్రభుత్వంపైనే విమర్శలు చేస్తుండటం బాధాకరమని బుగ్గన మండిపడ్డారు. మీ పాలనలో మీరు 4.5 శాతం కేంద్రానికి ఇచ్చారు. కోవిడ్ ఉన్నా కూడా మా ప్రభుత్వం 4.8 శాతం ఇచ్చింది. మరి ఎవరు బాగా ఇచ్చారో అర్థం అవుతుందని వివరించారు. తలసరి ఆదాయం తగ్గిందనే చంద్రబాబు వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ జాతీయ స్థాయిలో ఆదాయం తగ్గినా వైసీపీ పాలనలో పెరిగిందని చెప్పారు. ఆర్బీఐ, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ లెక్కలు తప్పంటూ కేవలం తాను చెప్పినవే నిజమన్నట్టు చంద్రబాబు మాట్లాడటం విచిత్రమని బుగ్గన ఎద్దేవా చేశారు. ఇంతకు ముందు వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ శ్రీలంకలా అవుతుందని చంద్రబాబు ప్రచారం చేశారని గుర్తుచేస్తూ అయితే ఇప్పుడు బాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ కొలంబో అవుతుందా అని బుగ్గన రాజేందర్ ప్రశ్నిస్తూ దీనిపై బాబు సమాధానం చెప్పాలని వ్యాఖ్యానించారు. రైతుల పరిస్థితి దారుణంగా ఉందని పంటలను కోసే సమయంలో కూడా వ్యవసాయ కార్మికులు లేకపోవడం చంద్రబాబు పాలన వైఫల్యానికి నిదర్శనమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు.

# పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి డిసెంబర్ 10:** రేపు జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ నితిక పంత్, ఐపీఎస్ సిర్పూర్ యు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు, భద్రతా చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. ఎస్పీ నితిక పంత్ అక్కడ విధుల్లో ఉన్న ఆర్ ఐ విద్యాసాగర్, ఎస్ఐ రామకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది తో మాట్లాడి ఎన్నికల సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలు, ప్రజా శాంతిభద్రతల పరిరక్షణపై సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అనుచిత కార్యకలాపాలు, గుంపులుగా తిరగడం, ప్రలోభాలు లేదా బెదిరింపులకు తావు లేకుండా కట్టుదిట్టమైన పహారా నిర్వహించాలి.పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో 163 BNSS అమలులో ఉన్నందున, నలుగురికి మించి వ్యక్తులు ఉ ఒడకుండా కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. ఏదైనా గొడవల కారణమైతే పోలీసు వారిని నేరుగా శ్రప్పదించాలని ఫోన్ చేయాలని వారు సూచించారు

# చికెన్ డంపింగ్ కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి



- **వైకుంఠధామంలో చికెన్ డంపింగ్ కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి : నిజాంపేట్ కమిషనర్ సాబేర్ అలీని ఆదేశించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ....**

**నేటిసాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10:** ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లోని వైకుంఠధామంలో మౌలిక వసతుల కల్పనపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఫర్ ఏ బెటర్ సొసైటీ సభ్యులు వైకుంఠధామంలో కనీస వసతులు కల్పించకుండా కొందరు వ్యక్తులు వైకుంఠధామం అభివృద్ధి కమిటీ పేరిట వైకుంఠధామాన్ని ఎటువంటి అభివృద్ధి చేయకపోగా, అక్రమ చికెన్ వేస్టేజ్ డంపింగ్ యార్డ్ గా వైకుంఠధామాన్ని మారుస్తున్నారని ఎమ్మెల్యే విన్నవించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ... వైకుంఠ దామం అనేది ప్రతి వ్యక్తి జీవితంలో గౌరవప్రదమైన చివరి మజిలీ అని అలాంటి వైకుంఠధామంలో మౌలిక వసతులకు తక్షణమే నిధులు కేటాయించి స్నానపు గదులు, నీటి సరఫరాతో పాటు బోర్ మోటార్ ను బిగించి పరిశుభ్రంగా ఉంచాలని, అదే విధంగా వైకుంఠధామం ప్రవేశ ద్వారం వద్ద శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.వైకుంఠధామం లో చికెన్ వేస్టేజ్ డంపింగ్ కు పాల్పడుతున్న వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వెంటనే వారిపై క్రిమినల్ కేసుల నమోదు చేయాలని కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్, డివిజన్ అధ్యక్షులు ఉప్పు జశ్వంత్, శ్రీకర్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అర్పితా ప్రకాష్, నాయకులు విజయ్ కుమార్, వై. ఎస్, రిషి, సాయికుమార్, నారాయణ గుప్తా, లలితా రెడ్డి, ఉప్పు శిల్ప, కాలనీవాసులు మోహన్ రెడ్డి, భరద్వాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల భవిష్యత్తు కోసమే కోటి సంతకాల సేకరణ



- **వైద్య.. పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసమే.. కోటి సంతకాల సేకరణ : ఇన్చార్జ్ కృపా లక్ష్మి**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) గంగాధర నెల్లూరు :** జీడి నెల్లూరు మండల కేంద్రంలో వైసీపీ కోటి సంతకాల సేకరణను ఇంచార్జ్ కృపా లక్ష్మి ఆధ్వర్యంలో వైసీపీ దిగ్విజయంగా పూర్తి చేస్తున్నారు.వైసీపీ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం డా. అంబేద్కర్, డా. వైయస్సార్ విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళి అర్పించి విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీడి నెల్లూరు ఇంచార్జ్ కృపా లక్ష్మి మాట్లాడుతూ పేద వైద్య విద్యార్థుల బంగారు భవిష్యత్తును గుర్తించి కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణను ఆపడానికే.. మా జగనన్న ఈ యజ్ఞాన్ని చేపట్టారన్నారు. వైద్యాన్ని ఎలాగూ ఇవ్వరు కాబట్టి విద్యనన్నా.. పేద వైద్య విద్యార్థులకు ప్రైవేటీకరణను మానుకొని కూటమి ప్రభుత్వం ఉచితంగా అందించాలన్నదే.. మా జగనన్న ఏకైక లక్ష్యం అన్నారు. వైద్యులు దేవుడితో సమానం కాబట్టి వైద్య విద్యార్థులకు ఈ ప్రయత్నంలో మా మాజీ సీఎం, మా అధినేత జగన్ అన్న దైవం స్థానంలో ఉన్నారని కొనియాడారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయకుండా.. చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మహా యజ్ఞానికి సహకరించిన ప్రతి ఒక్క వైసీపీ కుటుంబ సభ్యులకు చేతులు జోడించి ఆమె కృతజ్ఞతలు తెలిపారు మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ. కుల, మత, పార్టీలకతీతంగా రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు చేసి మా అధినేత జగన్ అన్నకు అండగా నిలిచారన్నారు. మా జగనన్న చేస్తున్న ప్రయత్నానికి మీడియా వారు సైతం అతీతంగా సహకరించాలని కోరారు. గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలికి పార్టీకి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. లేకుంటే పార్టీకి మరో మారు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని సూచించారు.

**రాష్ట్ర కార్యదర్శి మహాసముద్రం దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..**

మానవాళికి విద్య, వైద్యం ప్రాథమిక అవసరాలని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం పప్పు, బెల్లానికే వైద్య కళాశాలలను తాకట్టు పెట్టారని, ఈ మా కోటి సంతకాల ప్రయత్నం ఢిల్లీని తలదన్నేలా సహకరించిన ప్రతి ఒక్క వైసీపీ కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటామన్నారు.

**జీడి నెల్లూరు పరిశీలకులు పృథ్వీరాజ్ మాట్లాడుతూ..**

జీడి నెల్లూరు ఇన్చార్జ్ కృపా లక్ష్మిపై మా అధినేత జగనన్న పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కోటి సంతకాల సేకరణకు పూర్తిగా సహకరించి 1.5% శాతం ఇంకా అధికంగా పూర్తి చేయడానికి కృషి చేస్తారని ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జీడీ నెల్లూరు నియోజకవర్గంలోని 6 మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాను చేత పట్టుకుని.. జై జగన్, జగనన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ.. తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించండి

- **ప్రవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించండి - తనకంటి వేణుగోపాల్ రెడ్డి**
- **పార్టీ తరపున పదవి వచ్చిందనే ఆనందంలో పాఠశాలకు ఒక రోజు సెలవు..**
- **పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు భారీ డిన్నర్..**
- **విద్యాశాఖ నిబంధనలను తుంగలో తొక్కిన ఓ పాఠశాల కరస్పాండెంట్..**



**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 10 :** అన్నమయ్య జిల్లా :-: స్థానిక నియోజకవర్గ పరిధిలోని ములకలచెరువు మండల కేంద్రమైన స్థానిక విద్యాశాఖ అధికారి కార్యాలయంలో బుధవారం మండల విద్యాశాఖ అధికారి వెంకటరమణ అధ్యక్షతన మండలంలోని ప్రయి-వేట్ విద్యాసంస్థలకు చెందిన కరస్పాండెంట్ ల సమన్వయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అఫ్ ఇండియా, ఏపీ & తెలంగాణా విజిలెన్స్ చైర్మన్ తనకంటి వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని చూసించారు. జి.ఓ.1 కచ్చితంగా పాటించాలని తెలియ జేశారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులనే నియ మించాలని తెలిపారు. ఆటస్థలం, వాష్ రూమ్ పరిశుభ్రంగా ఉ ంచాలని, తరగతి గదులు తగినంత గాలి వెలుతురు ఉ ండేలాగా చూడాలని తెలియజేశారు. ములకలచెరువు మండలంలోని పలు విద్యా సంస్థలకు చెందిన వాటిలో చాలా అసౌకర్యాలు కొట్టుమిడుతున్నాయి. ఇరుకు గదులలో పాఠాలు బోధిస్తున్నారు. పాఠశాలలకు వెళ్లేందుకు సరైన మార్గం కూడా లేదు. సరస్వతి మీడియం స్కూలుకు చెందిన కరస్పాండెంట్ రాందాస్ కు ఓ రాజకీయ పార్టీలో పదవొచ్చిన ఆనందంలో ఒక రోజు పాఠశాలకు సెలవిచ్చాడు. విద్యా శాఖ నిబంధనలను తుంగలో తొక్కాడు. అంతటితో ఆగకుండా విద్యార్థులతో బల ప్రదర్శన చేశాడు. ఇలా ర్యాలీ నిర్వహించకూడదని ముందస్తు సమాచారం ఇవ్వకుండా ర్యాలీ ఎలా నిర్వహిస్తారని పోలీసులు ఆయనను వెనక్కి పంపారు. అంతటితో ఆగకుండా స్కూల్ లోనే ఏకంగా డిన్నర్ ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రులను డిన్నర్ కు పిలిపించి ఏదో ఘనకార్యం చేసినట్టు తెగ బిల్డప్ ఇచ్చాడు. ఈ మధ్యకాలంలో ములకలచెరువు లోని పలు విద్యాసంస్థలు వ్యవహరిస్తున్న తీరుపై పత్రికలలో కథనాలు ప్రచూరించిన వీళ్ళ బుద్ధి మాత్రం మారలేదు. ఏం చేస్తారులే అనుకున్నారో ఏమో. ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. దీనిని అరికట్టాల్సిన పై అధికారుల నుండి ఎంఈఓ స్థాయి అధికారి వరకు వాళ్లకు అందాల్సింది అందుతుంది అందుతుంది. అందుకే వాళ్లపై ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని గుసగుసలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఇకనైనా బుద్ధి మార్చుకొని రాజకీయాలకు స్వస్తి పలికి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాలని తల్లితంత్రులు కోరుతున్నారు. రాజకీయాలు రాణించాలనుంటే పాఠశాలను పూర్తిగా మూసివేసి రాజకీయాల్లో మెలగాలని తల్లిదండ్రులు హితువు పలికారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటరమణ, సీఆర్ పీ హరినాథ్, విద్యాసంస్థల కరస్పాండెంట్ లు పాల్గొన్నారు..